తెలుగుకు వెలుగునిచ్చిన జిల్లా




జ్యోతిని ప్రకాశింపజేసి గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సభను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

తెలుగుకు వెలుగునిచ్చింది కృష్ణా జిల్లా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొనియాడారు. తెలుగుభాష వెలుగుకు కృషి చేసిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సభ మంగళవారం విజయవాడ తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

- వివరాలు 12 లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
అమరావతి కృష్ణా
బుధవారం 30 ఆగస్టు 2017



20


త్వరలో బందరు పండుగ

- 250 ఏళ్ల వేడుకలు
- జిల్లా అభివృద్ధే ధ్యేయం
- పోర్టు నిర్మాణం తథ్యం
- సమస్యల పరిష్కారం కోసమే పల్లెనిద్ర
- ఆంధ్రజ్యోతితో కలెక్టర్ లక్ష్మీకాంతం

"ప్రాచీన నగరమైన బందరు చరిత్ర ఎంతో ఘనమైనది. ఈ తరహా పట్టణాలు అరుదుగా ఉంటాయి. బందరు సంస్కృతి సాంప్రదాయాలను లోకానికి తెలియచెప్పాల్సి వుంది. అందుకోసం పెద్ద పండుగ నిర్వహించబోతున్నాం. 250 ఏళ్ల చరిత్రను గౌరవించేలా వేడుకలు వుంటాయి. జిల్లా రూపురేఖలు మార్చేలా అభివృద్ధి పనులు చేపడతాం. పోర్టుపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వుంది. నిర్మాణం జరగడం తథ్యం. సమస్యల పరిష్కారం కోసమే పల్లెనిద్ర. గ్రామంలో ఒక్క సమస్య పరిష్కారం అయినా ఫలితం దక్కినట్టే ...."

కలెక్టర్ లక్ష్మీకాంతం మంగళవారం ఆంధ్రజ్యోతితో పలు విషయాలు పంచుకున్నారు.

12 లో



మరొక మహిళ మృతి

మూడుకు చేరిన జ్వరం మృతుల సంఖ్య



జ్వరంతో మృతిచెందిన తూమాటి సోవమ్మ (పాత చిత్రం)

పాములలంకను వదలని జ్వరాలు

- వివరాలు 3 లో

హా..ర్టీసీ

- క్షణాల్లో అగ్నికి ఆహుతి
- ఇలా జరగడం రెండో సారి
- డ్రైవర్, కండక్టర్ అప్రమత్త తతో తప్పిన పెను ముప్పు
- 40 మంది ప్రయాణికులు సురక్షితం



9 లో

విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్ వద్ద రోడ్డుపై తగులబడుతున్న ఆర్టీసీ బస్సు

విలువైన ఘనత

ఢిల్లీ వేదికగా రాష్ట్రపతి నుంచి అర్జున అవార్డు అందుకున్న జ్యోతి సురేఖ

6 లో



కనుమరుగవుతున్న నూజివీడు మామిడి

- వేరుకుళ్లు తెగుళ్లు సోకి ఎండిపోతున్న చెట్లు
- రైతులకు కోలుకోని దెబ్బ



బోర్వంచలో నరికివేస్తున్న మామిడి తోటలు

19

మినుము రైతు విలవిల!

- మద్దతు ధరలేక గదుల్లోనే నిల్వలు



నిల్వ ఉంచిన మినుము బస్తాలు

19

ట్రాఫికర్‌కు... త్రిముఖం

- ఆర్అండ్‌బీ వ్యూహ రచన
- నగరం చుట్టూ ట్రయాంగిల్ బైపాస్‌లు
- ప్రత్యామ్నాయ రోడ్లకు ప్రతిపాదనలు
- నెం.1 : గొల్లపూడి - కొత్తూరు తాడేపల్లి.. వయా షాబాద
- నెం.2 : నున్న పవర్ గ్రిడ్ - గుణదల ఇన్నర్ రింగ్ వరకు
- నెం.3 : రామవరప్పాడు - ఆటోనగర్.. వయా బల్లెం వారి వీధి (ఎన్‌హెచ్ 16 - 65)
- రూ. 23 కోట్ల నిధులు కేటాయించిన ప్రభుత్వం
- నగరంలో ట్రాఫిక్ డైవర్షన్స్ కోసం.. సరికొత్త వ్యూహం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : నగరంలో మెగా నిర్మాణాలు జరుగుతున్నాయి. బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్, దుర్గా ఫ్లై ఓవర్ పనులు జరుగుతున్నాయి. త్వరలో లైట్ రైల్ పనులు కూడా జరుగుతాయి. ఇప్పటికే విజయవాడ ట్రాఫిక్‌తో అట్టుడికిపోతోంది. మూడేళ్ళుగా బెజవాడ వాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలు తీర్చలేకుండా ఉన్నాయి. నగరంలో పూర్తిగా ట్రాఫిక్‌ను తగ్గించగలదనుకున్న విజయవాడ బైపాస్ (కాజ - పెద అవుటపల్లి) అసలు సాకారం అవుతుందో, లేదో అన్న అనుమానాలు నెలకొంటున్నాయి. విజయవాడ - గుండుగొలను రోడ్డు ప్రాజెక్టులో అంతర్భాగంగా చేపట్టాల్సిన విజయవాడ బైపాస్ వచ్చే రెండేళ్ళలో అయినా సాకారం అవుతుందా అంటే ప్రశ్నార్థకంగానే ఉంది. విజయవాడ ట్రాఫిక్ కష్టాలను తీర్చగలిగే అతి ముఖ్యమైన ప్రాజెక్టు కంటే కూడా కనకదుర్గ ఫ్లైఓవర్, బెంజ్‌సర్కిల్ ఫ్లై ఓవర్లపైనే ఎక్కువగా దృష్టి సారించాల్సి వచ్చింది. బైపాస్ పనులు మొదలు కాకపోవడం... ఫ్లై ఓవర్ల నిర్మాణ పనులు సాగుతుండటంతో మరింత ట్రాఫిక్ సమస్యలు నెలకొన్నాయి. వీటికి తోడు లైట్ రైల్ ప్రాజెక్టు ఉండనే ఉంది.

దుర్గా ఫ్లై ఓవర్ ఇప్పట్లో పూర్తయ్యే పరిస్థితులు కనపడటం లేదు. రానున్న రోజుల్లో లైట్ రైల్ పనులు కూడా మొదలు పెడితే ట్రాఫిక్ సమస్యలు మరింత పెరుగుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో విజయవాడ నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించటానికి ఆర్అండ్‌బీ అధికారులు ట్రయాంగిల్ బైపాస్‌లకు శ్రీకారం చుట్టారు. నగరం మూడు వైపులా వెలుపల నుంచి లోపలికి, లోపలి నుంచి వెలుపలికి ట్రాఫిక్‌ను తేలిగ్గా డైవర్షన్ చేయటానికి వీలుగా ఈ బైపాస్‌లకు ప్రతిపాదించారు. వాస్తవంగా ఆర్అండ్‌బీ ఈ రోడ్లకు ప్రతిపాదన చేసి చాలా కాలం అయింది. విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టు పనులకు టెండర్లను ఖరారు చేయనున్న నేపథ్యంలో ఈ ప్రత్యామ్నాయ బైపాస్‌లకు ప్రతిపాదించటం జరిగింది. మెట్రో ప్రాజెక్టు టెండర్లు రద్దు అయి లైట్ రైల్ డీపీఆర్ టెండర్ల దిశగా వెళుతున్న సందర్భంలో ఆ ప్రతిపాదనలకు మోక్షం లభించటం విశేషం. మెట్రో ప్రాజెక్టు లేకపోయనా.. లైట్ రైల్ ప్రాజెక్టు సాకారం కావటానికి ఇంకా సమయం ఉన్నా.. ఆర్అండ్‌బీ శాఖ ప్రతిపాదించిన ట్రయాంగిల్ బైపాస్‌లు మాత్రం విజయవాడ ట్రాఫిక్ కష్టాలను తీర్చటానికి అత్యంత అవసరం. ట్రయాంగిల్ బైపాస్‌లు ఏమిటో చూద్దాం...

రామవరప్పాడు - ఆటోనగర్... వయా బల్లెం వారి వీధి..



నగర ఈశాన్య దిశగా తూర్పు, దక్షిణ దిక్కుగా జాతీయ రహదారి - 16ను, జాతీయరహదారి - 65 తో అనుసంధానం చేయటానికి మూడవ బైపాస్‌గా రామవరప్పాడు - ఆటోనగర్.. వయా బల్లెం వారి వీధి బైపాస్ రోడ్డును నాలుగు వరసలుగా విస్తరించాలని ప్రతిపాదించారు. ఎగువ నుంచి వచ్చే ట్రాఫిక్‌ను రామవరప్పాడు జంక్షన్‌కు రాకుండానే.. బల్లెం వారి వీధి మీదుగా ఆటోనగర్‌కు అనుసంధానం చేయటానికి ఈ రోడ్డును ప్రతిపాదించారు. నాలుగు కిలోమీటర్ల మేర ఈ రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయటానికి రూ. 12 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. రామవరప్పాడు నుంచి 900 మీటర్ల వరకు 10 మీటర్ల వెడల్పు మాత్రమే రోడ్డు ఉంది. అక్కడి నుంచి 4.05 కిలోమీటర్ వరకు 7 మీటర్ల వెడల్పుగానే ఈ రోడ్డు ఉంది. ఇప్పుడీ రోడ్డును నాలుగు వరసలుగా అభివృద్ధి చేయాలంటే.. సెంట్రల్ డివైడర్‌తో కలిపి 15.50 మీటర్ల మేర విస్తరించాల్సి ఉంది. ఈ క్రమంలో భూ సేకరణ కూడా జరపాల్సి వస్తోంది. భూ సేకరణ కోసం ప్రభుత్వం రూ. 4 కోట్లను కూడా కేటాయించడం జరిగింది.

> విజయవాడ నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టడానికి, రోడ్లు భవనాల శాఖ (ఆర్అండ్‌బీ) త్రిముఖ వ్యూహం పన్నింది. నగరంలోకి ట్రాఫిక్‌ను కొంత మేర తగ్గించటానికి వెలుపల నుంచి లోపలకు వచ్చే ట్రాఫిక్‌ను మళ్లించేందుకు ఈ ట్రయాంగిల్ బైపాస్‌ల అభివృద్ధికి శ్రీకారం చుడుతోంది. ఎన్‌హెచ్ - 65ను ఎన్‌హెచ్ - 16తో అనుసంధానం చేస్తారు. విజయవాడ నుంచి ఈ రెండు జాతీయ రహదారుల మీదుగా ట్రాఫిక్ డైవర్షన్ చేయటానికి ఈ బైపాస్‌లను ప్రతిపాదించారు. నగర దక్షిణం వైపు కృష్ణానదిని మినహాయిస్తే.. మూడు వైపులా ట్రయాంగిల్ బైపాస్‌లకు ఆర్అండ్‌బీ రూపొందించిన ప్రతిపాదనలకు ఎట్టకేలకు మోక్షం కలిగింది.

గొల్లపూడి - కొత్తూరు తాడేపల్లి.. వయా షాబాద



విజయవాడ పశ్చిమ, వాయువ్య దిశల నుంచి ఉత్తర దిశవైపుగా మొదటి బైపాస్‌ను ఆర్అండ్‌బీ శాఖ ప్రతిపాదించింది. విజయవాడ శివారున ఉన్న గొల్లపూడి వై జంక్షన్ నుంచి షాబాద మీదుగా కొత్తూరు తాడేపల్లి వరకు మొత్తం 6 కిలోమీటర్ల దూరాన ఉన్న డొంక రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా విస్తరించాలని ఆర్ అండ్‌బీ నిర్ణయించింది.

ఈ రోడ్డును అభివృద్ధి చేయటానికి ప్రభుత్వం రూ. 9.75 కోట్ల నిధులను కేటాయించింది. కృష్ణా పుష్కరాల ముందు ఈ రోడ్డు మరీ కుచించుకుని ఉండేది. అప్పట్లో పంచాయితీరాజ్ ఈ రోడ్డును 3.66 మీటర్ల మేర వెడల్పు చేసింది. ప్రస్తుతం ఈ రోడ్డును డబుల్ లేన్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. కొత్తూరు తాడేపల్లి వరకు ప్రతిపాదించటానికి రెండు కారణాలు ఉన్నాయి. ఆ ప్రాంతంలో విజయవాడ - గుండుగొలను ప్రాజెక్టులో భాగంగా విజయవాడ బైపాస్ రోడ్డు కలుస్తుంది. ఈ రోడ్డును బైపాస్‌కు అనుసంధానించటానికి అవకాశం ఉంది. దీంతో పాటు వెలగలేరు నుంచి, గణపవరం, రెడ్డిగూడెంల మీదుగా విస్సన్నపేట రోడ్డుకు అనుసంధానించటానికి కూడా మార్గం ఏర్పడుతుంది. ఎన్‌హెచ్-65 నుంచి ఎన్‌హెచ్-16కు అనుసంధానం చేయటానికి వీలుగా ఈ బైపాస్‌ను ఆర్అండ్‌బీ ప్రతిపాదించింది. ఈ రోడ్డు విస్తరణకు ఇప్పటికే రూ.3 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో కొంత మేర పనులు మొదలు పెట్టారు. తాజాగా చేసిన నిధుల కేటాయింపుతో బ్యాలెన్స్ పనులు ప్రారంభించనున్నారు. ఈ బైపాస్‌లో అంతర్భాగంగా బుడమేరు దగ్గర నూతన వంతెనను, పలు చోట్ల శ్లాబ్ కల్వర్టులు, కిలోమీటర్ మేర కాలువ వెంబడి రిటెయినింగ్ వాల్ పనులు చేపడతారు.

నున్న పవర్ గ్రిడ్ - ఇన్నర్ రింగ్..



నగర ఉత్తర దిశన ఇన్నర్ రింగ్ రోడ్డు కేంద్రంగా.. నగరం లోపల నుంచి అటు ఎన్‌హెచ్ - 16, ఇటు ఎన్‌హెచ్ 65లకు ట్రాఫిక్ డైవర్షన్ చేయటానికి వీలుగా ప్రతిపాదించిన బైపాస్ ఇది. నున్న పవర్ గ్రిడ్ నుంచి గుణదల వరకు రెండు వరసల బైపాస్‌ను ప్రతిపాదించారు. ఇప్పటికే పవర్ గ్రిడ్ నుంచి గుణదల వరకు బైపాస్‌ను అభివృద్ధి చేశారు. తాజాగా గుణదల నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డుకు అనుసంధానం చేయటానికి రెండు కిలోమీటర్ల స్ట్రెచ్ మిగిలి ఉంది. ఈ స్ట్రెచ్‌ను పూర్తి చేయటానికి ప్రభుత్వం రూ. 2 కోట్లను కేటాయించింది. ప్రస్తుతం ఈ స్ట్రెచ్ 3.66 మీటర్ల వెడల్పు ఉంది. దీనిని ఏడు మీటర్ల వెడల్పుతో అంటే డబుల్ లేన్ రోడ్డును అభివృద్ధి చేస్తారు.

ట్రాఫిక్ సమస్యకు ప్రత్యామ్నాయం

ఈ మూడు బైపాస్‌లు కూడా నగర ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని గతంలో ప్రతిపాదించినవే. మెట్రో ప్రాజెక్టు పనుల నేపథ్యంలో, వీటిని ప్రతిపాదించటం జరిగింది. మెట్రోతో సంబంధం లేకుండా నగర వాస్తవ ఇబ్బందులకు ఈ ప్రత్యామ్నాయ బైపాస్‌లు దోహదపడతాయి. ఇప్పుడున్న నగర పరిస్థితుల రీత్యా ఈ మూడు రోడ్లు కూడా తేలిగ్గా నగరం లోపలి నుంచి వెలుపలికి, వెలుపలి నుంచి వచ్చే వాహనాలను లోపలికి రాకుండా బయట నుంచి డైవర్షన్ చేయటానికి అవకాశం ఏర్పడుతుంది.

- కే.శేషుకుమార్, ఎస్ఈ, ఆర్అండ్‌బీ

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : సెప్టెంబర్ 6 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 25 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 30, 31 తేదీలకు కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను బుధవారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

- రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

కమ్మనమోలులో పీతల హేచరీ

కలెక్టర్ బి. లక్ష్మీకాంతం


చెరువు వద్ద పచ్చపీతను పరిశీలిస్తున్న కలెక్టర్, అధికారులు

కమ్మనమోలు (నాగాయలంక): తీర ప్రాంతాలలో పీతల సాగును అభివృద్ధి చేసేందుకు కమ్మనమోలులో పీతల హేచరీని, నర్సరీని, పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. కమ్మనమోలులోని రక్షిత సామాజిక భవనంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో పీతల సాగు రైతులతో ఆయన మాట్లాడారు. వరి, ఉద్యాన పంటలు, పశుగణాభివృద్ధి కన్నా, రొయ్యలు, పీతలపై అధిక లాభాలు ఆర్జించవచ్చునన్నారు .35 మందికి శిక్షణ ఇచ్చి నిపుణులుగా తయారు చేస్తామన్నారు. జిల్లాలో ఉన్న 49 మండలాలలో ఏ పంటల ద్వారా ఆదాయం పెరుగుతుందో గుర్తించి ఆ పంటలను ప్రోత్సహిస్తూ వ్యక్తిగత తలసరి ఆదాయం పెంచేందుకు కృషి చేస్తామన్నారు.

కమ్మనమోలులో చంద్రన్న రైతు క్షేత్రంలో మోడే నాగేంద్రం సాగు చేస్తున్న పచ్చపీతల చెరువును కలెక్టర్ ఆసక్తిగా పరిశీలించారు. పట్టుబడికి వచ్చిన పీతలను, చిన్న రకం పీతలను జిల్లా కలెక్టర్ దంపతులు, మత్స్యశాఖాధికారులు పరిశీలించారు. పీతల రైతు నాగేంద్రంని వివరాలు అడిగారు. చెరువులోని సాగుకు లక్ష రూపాయలు, బాక్సులలో సాగుకైతే రూ.5 లక్షల వరకు, పీతల విత్తనానికి, మేతకు అధిక ఖర్చు అవుతుందరి రైతు తెలిపాడు. ఐదు నెలలపాటు పెరిగిన కేజీ బరువు గల పీతకు మార్కెట్‌లో రూ.1200లు, మధ్య రకంగా ఉన్న పీతలకు రూ.650లు డిమాండ్ ఉందని రైతు వివరించారు. ప్రభుత్వం రాయితీపై పీతల పిల్లలను, మేతను ఇచ్చినట్లైతే పెంపకందారునికి మరింత గిట్టుబాటు ఉంటుందన్నారు. కోడూరు, నాగాయలంక మండలాల్లో సుమారు 5 వేల ఎకరాలలో పీతల సాగును చేస్తున్నట్లు ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు కన్నా నాగరాజులు కలెక్టర్‌కు వివరించారు. స్పందించిన కలెక్టర్ మత్స్యశాఖ జేడీ యాకుబ్ బాషాను పిలిచి పీతల హేచరీలు ఎక్కడెక్కడ ఉన్నాయని అడుగగా, బాపట్లలోని సూర్యలంకలో ఉన్నాయన్నారు. కమ్మనమోలులో పీతల హేచరీలు, నర్సరీలు పెట్టేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పావుగంటసేపు ఆయన ఆసక్తిగా పరిశీలించారు. కలెక్టర్ సతీమణి, కుమారుడు కూడా ఆసక్తిగా పరిశీలించారు.

అనంతరం సంగమేశ్వరంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

సుబాబుల్ కొనుగోళ్లలో వేగం పెంచండి


పేపర్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్‌లు

నందిగామ: సుబాబుల్ కొనుగోళ్లలో వేగం పెంచాలని, అక్రమ వసూళ్లు నిలిపివేయాలని మార్కెట్ కమిటీల పాలకవర్గాలు పేపర్ కంపెనీలను ఆదేశించాయి. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డులో నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట ఏఎంసీ చైర్మన్‌లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, మల్లెల గాంధీలు ఐటీసీ, ఏపీపీఎం, బల్లార్ష కంపెనీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఏపీపీఎం కంపెనీలో నెల రోజులుగా మరమ్మతు పనులు జరుగుతున్నాయని, మరో పది రోజుల్లో పరిశ్రమ ప్రారంభిస్తామని, అప్పటి నుంచి కొనుగోళ్లు చేపడతామని ఆ కంపెనీ ప్రతినిధి తెలిపారు.

ఐటీసీ కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న ధర తగ్గిస్తే కొనుగోళ్లు వేగవంతం చేస్తామని తెలిపారు. దీనిపై ఏఎంసీ చైర్మన్‌లు మండిపడుతూ ఇతరత్రా సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని, ధర తగ్గించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. స్పందించిన కంపెనీ ప్రతినిధి కొండారెడ్డి సెప్టెంబర్ 1న కంపెనీ వైస్ చైర్మన్‌తో సమావేశం ఏర్పాటు చేస్తానని, ముగ్గురు చైర్మన్‌లు వచ్చి నేరుగా వారితో మాట్లాడాలని కోరారు. ఇందుకు అంగీకరించిన చైర్మన్‌లు సుబాబుల్‌కు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవన్నారు. బల్లార్షా ప్రతినిధి మాట్లాడుతూ ప్రస్తుతం నందిగామ యార్డుకు 56 లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉందని, బుధవారం చెల్లించి గురువారం నుంచి కొనుగోళ్లు చేపడతామన్నారు. చైర్మన్‌లు మాట్లాడుతూ సుబాబుల్ రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని కంపెనీలు దిగి వచ్చేవరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు.

పాములలంకను వదలని జ్వరాలు

- 10 రోజుల క్రితం మొదలైన జ్వరాలు
- ప్రతి కుటుంబంలో జ్వరపీడితులు
- మహిళ మృతితో గ్రామస్థుల్లో ఆందోళన


ప్రత్యేక వైద్య శిబిరంలో చికిత్స పొందుతున్న జ్వరం బాధితులు

పాములలంక(తోట్లవల్లూరు): మండలంలోని పాములలంక ప్రజలను విషజ్వరాలు వదలడం లేదు. ప్రత్యేక వైద్య శిబిరానికి మంగళవారం రోగులు భారీగా తరలి వచ్చారు. గ్రామంలో మూడు రోజులుగా జ్వరాలు నెమ్మదించి మళ్లీ పెరిగాయి. తూమాటి సోవమ్మ మృతి చెందటం గ్రామస్థుల్లో ఆందోళన కలిగించింది. డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సీతమ్మ, డాక్టర్ గోపాలనాయక్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నీరసించిన వారికి సెలైన్‌లు ఎక్కించారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు పడినప్పటికి జ్వరాలు వేదిస్తుండటం ఆందోళనకరంగా మారింది. ఈ నెల 10 నుంచి జ్వరాలు మొదలయ్యాయి. 480 కుటుంబాలు ఉండగా ప్రతి కుటుంబంలో జ్వర బాధితులు నమోదయ్యారు. ముగ్గురు ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది. ఇన్ని రోజుల పాటు జ్వరాలతో పోరాడటం ఆర్థికంగా కుంగదీస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైరల్ జ్వరాలే అని చెపుతున్నప్పటికి కచ్చితమైన కారణాలను వైద్యులు చెప్పలేకపోతున్నారని ప్రజలు అంటున్నారు.

మరొక మహిళ మృతి

మూడుకు చేరిన జ్వరం మృతుల సంఖ్య

పాములలంక(తోట్లవల్లూరు): మండలంలోని పాములలంకకు చెందిన తూమాటి సోవమ్మ(60) విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో మంగళవారం మృతిచెందింది. జ్వరం సోకిన సోవమ్మకు వాంతులు, విరేచనాలు కావటంతో మంగళవారం ఉదయం విజయవాడ ఆస్పత్రికి తీసుకెళ్ళగా అక్కడ మృతిచెందిందని కుటుంబసభ్యులు తెలిపారు. సోవమ్మ మృతితో పాములలంకలో జ్వరం మరణాలు మూడుకు చేరాయి. పాముల నాగరత్నం, శీలం రాజ్యం జ్వరంతో మృతిచెందిన విషయం విదితమే. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపాలనాయక్ మాట్లాడుతూ సోవమ్మ ఊపిరితిత్తుల సమస్యతో మృతిచెందినట్టు విజయవాడ ప్రభుత్వాస్పత్రి డాక్టర్లు తెలిపారని చెప్పారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్: అర్జున్‌రెడ్డి, కోమల: వివేకం, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ:** వెంకటేశ్వర: జయ జానకి నాయక, **రామకృష్ణ:** అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: సెప్టెంబర్ 2 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 30న

(ఆగస్టు 29వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)



ఇసుక బస్తాలతో పూడ్చివేసిన గండి

ఈస్ట్ చానల్‌కు గండి

● రైతుల సాయంతో పూడ్చివేత
● పంట పొలాలకు తప్పిన ముప్పు

కోడూరు : ఈస్ట్ చానల్ 14వ పంటకాలువకు మంగళవారం గండి పడింది. సాగునీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గట్టుకు గండిపడింది. ఇది గమనించిన లస్కర్ జయరాజు సిమెంట్ సంచుల్లో మట్టిని నింపి రైతుల సహాయంతో గండికి అడ్డుకట్ట వేశారు. గండిని పూడ్చకుంటే వరి పొలాలకు ముంపునకు గురయ్యేవి.

జీఎస్‌టీపై అవగాహన నేడు

చల్లపల్లి: జీఎస్‌టీపై అవగాహన సదస్సును బుధవారం సాయంత్రం మెయిన్ సెంటర్‌లోని మాధవి శిల్క్ షోరూమ్ వద్ద నిర్వహించనున్నట్లు సీపీఎం దివి డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 'ఒకే పన్ను ఒకే దేశం' అనే నినాదంతో ప్రవేశపెట్టిన జీఎస్‌టీ పన్ను విధానం చిరువ్యాపారులు, అసంఘటిత రంగ కార్మికుల నడ్డి విరుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంస్కరణల పేరుతో ప్రజల దగ్గర ఉన్న సొమ్మును మోసపూరితంగా లాక్కునే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. జీఎస్‌టీ విధానం ద్వారా ప్రజలపై భారాలకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామనీ, సదస్సును జయప్రదం చేయాలని నారాయణరావు పిలుపునిచ్చారు.

సమస్యలు పరిష్కరించండి

అధికారులకు కలెక్టర్ ఆదేశం

లక్ష్మీకాంతంకు కమ్మనమోలు, సంగమేశ్వరంలలో సాదర స్వాగతం



సంగమేశ్వరస్వామిని దర్శించుకుంటున్న కలెక్టర్ దంపతులు

కమ్మనమోలు (నాగాయలంక): కమ్మనమోలు, సంగమేశ్వరం గ్రామాలకు తొలిసారి విచ్చేసిన జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతంకు మంగళవారం గ్రామస్థులు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. కమ్మనమోలులో మంచినీటి చెరువుకు ఫెన్సింగ్ లేన విషయాన్ని ఆయన దృష్టికి తేగా, జడ్పీ నుంచి నిధులు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సంగమేశ్వరం నుంచి సముద్రం వరకు రహదారి నిర్మించాలని కోరగా, అది రిజర్వు ఫారెస్ట్ అని, మీరు ప్రతిపాదనలు ఇస్తే ప్రభుత్వానికి పంపుతానన్నారు. కమ్మనమోలు నుంచి సంగమేశ్వరం వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కనే ఉన్న కాలువను ఆక్రమించుకున్నారని... దానిని తవ్వి సంగమేశ్వరానికి సాగు, తాగునీరు అందించాలని కోరగా, నీరు - చెట్టు పథకం ద్వారా ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని ఇరిగేషన్ డీఈ వేణుగోపాల్‌ను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మాజీ ఎంపీపీ కోలా హరిశ్చంద్రుడు, సర్పంచ్ కొక్కిలిగడ్డ వెంకటాద్రి, విశ్వనాథపల్లి భిక్షం, కోలా పద్మావతి, బాబురావు, మహిళలు కలెక్టర్‌ను సత్కరించారు. బందరు ఆర్డీవో పి.సాయిబాబు, తహసీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీడీవో ఎ.ఎల్.ఆర్‌కె.ప్రసాద్, మత్స్యశాఖ ఏడీఏ పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

సంగమేశ్వరంలోని శివసంగమేశ్వరం గ్రామైక్య సంఘంలో బుక్‌కీపర్‌గా పనిచేస్తున్న కొక్కిలిగడ్డ గోవర్ధన రూ.10 లక్షల వరకు స్త్రీ నిధి, సభ్యుల సొమ్మును దుర్వినియోగం చేసిందని సంఘం అధ్యక్షురాలు విశ్వనాథపల్లి నాగలక్ష్మి కలెక్టర్ లక్ష్మీకాంతంకు ఫిర్యాదు చేసింది. స్త్రీ నిధి సొమ్ము రూ.6 లక్షలు, గ్రూపులో రూ.4 లక్షలు వెరశి రూ.10 లక్షలు తీసుకొని సంఘానికి తిరిగి చెల్లించకుండా మోసం చేసిందని నాగలక్ష్మి ఫిర్యాదులో పేర్కొంది. వెలుగు ఏపీఎం ఎ.బాలసుబ్రహ్మణ్యం, సీసీ బి.రత్నం కూడా పట్టించుకోవటం లేదని, మీరు జోక్యం చేసుకొని సంఘానికి న్యాయం చేయాలని ఆమె కోరారు.

నారా లోకేష్ సేవాసమితి ద్వారా సామాజిక సేవ



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న సేవాసమితి అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు దంపతులు, ప్రముఖులు

● దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ

చల్లపల్లి: నారా లోకేష్ సేవాసమితి ద్వారా తమవంతు సామాజిక సేవలందిస్తూ ముందుకు సాగుతున్నట్లు సేవాసమితి అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, కోశాధికారి నాదెళ్ల వెంకట నరసయ్యలు పేర్కొన్నారు. యార్లగడ్డ కుమార్తె శ్రీజ పుట్టిన రోజు సందర్భంగా చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల్లో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ మంగళవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో జరిగింది. 30మంది బాధితులకు ఒక్కొక్కరికి ట్రే కోడిగుడ్లు, వేరుశనగ గుళ్ల, బెల్లం, శనగలు కిలో చొప్పున కిట్‌గా అందజేశారు. కుమార్తె పుట్టినరోజు సందర్భంగా శ్రీనివాసరావు ప్రతిఏటా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అతిథులు, వ్యాధిగ్రస్థుల నడుమ కుమార్తె పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బాధిత ఓ చిన్నారిచేత నాదెళ్ల వెంకట నరసయ్య కేక్ కట్‌చేయించారు. అగ్నిప్రమాద బాధితులకు, పేదలకు ఉడతాభక్తిగా తమవంతు సాయం చేస్తున్నట్లు వారు తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఈవోఆర్డీ సీతారామరాజు, వీఆర్వో వెంకటేశ్వర రావు, బుల్లా కిషోర్, షేక్ నబీఘోరి, పఠాన్ కరీముల్లాఖాన్, పెద్దబ్బాయ్, ప్రసన్న పాల్గొన్నారు.

మిలియన్ మార్చ్ విజయవంతం చేయండి

అవనిగడ్డ రూరల్: పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న విజయవాడలో నిర్వహించే మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని అసోసియేషన్ దివియూనిట్ అధ్యక్షుడు ఎం.వి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఎం.వి.శ్రీమన్నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న పెన్షన్‌ను ఒక్క కలంపోటుతో ప్రభుత్వం రద్దు చేసి కొన్ని బడాసంస్థల ప్రయోజనం కోసం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) ప్రవేశపెట్టడం దారుణమన్నారు. ఉద్యోగులు దాచుకునే డబ్బుతో కొన్ని సంస్థలు వ్యాపారం చేస్తూ లాభాలు పొందుతూ వారికి మాత్రం నష్టాలు చూపిస్తున్నాయన్నారు. మిలియన్ మార్చ్‌కు పూర్తి మద్దతునిస్తున్నట్లు చెప్పారు.

ఎస్‌వీఎల్‌లో బ్లడ్‌గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నేడు

అవనిగడ్డ : స్థానిక ఎస్‌వీఎల్.క్రాంతి కళాశాలలో బుధవారం ఉచిత బ్లడ్ గ్రూప్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నట్లు అవనిగడ్డ గ్రూప్ సభ్యులు మంగళవారం తెలిపారు. కొల్లిపర్ర బదరీ వెంకటనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబసభ్యుల సహకారంతో క్యాంప్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

లింగనిర్ధారణ పరీక్షలు తగవు

అవనిగడ్డ రూరల్: లింగనిర్ధారణ పరీక్షలు తగవంటూ పూర్ణశక్తికేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం దక్షిణ చిరువోలులంకలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ జ్యోతిర్మయి మాట్లాడుతూ, లింగనిర్ధారణ పరీక్షలు కారణంగానే ఆడపిల్లల సంఖ్య తగ్గుముఖం పట్టిందన్నారు. అవనిగడ్డ మండలంలో ఆడపిల్లల సంఖ్య చాలా తక్కువగా ఉన్నట్టు తెలిసిందన్నారు. తొలుత ర్యాలీని సర్పంచ్ సనకా రాంబాబు ప్రారంభించారు. పూర్ణశక్తి కేంద్రం మండల కో-ఆర్డినేటర్ పి.వరలక్ష్మి, పలువురు మహిళలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పూర్ణశక్తి కేంద్రం సభ్యులు

ఆలయ భూముల కౌలు ఆదాయం రూ.26వేలు

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): పులిగడ్డ వేంకటేశ్వరస్వామి దేవాలయానికి చెందిన మెట్ట భూములకు మంగళవారం బహిరంగ కౌలు వేలం నిర్వహించారు. ఆలయ ఈవో కె.వి.గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేలంపాటలో 1.68 ఎకరాలకు కౌలు ద్వారా రూ.11,500 ఆదాయం లభించింది. 2.32 ఎకరాలకు గతంలో రూ.12 వేలు మాత్రమే లభించగా, ప్రస్తుతం రూ.15 వేల ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ తనిఖీ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'జియో ట్యాగింగ్' వేగవంతం చేయండి

మోపిదేవి: మండలంల్లో ఇందిరాక్రాంతి పథం ఆధ్వర్యంలో చేపట్టిన వ్యక్తిగత మరుగుదొడ్లు, ఎవెన్యూ ప్లాంటేషన్ జియో ట్యాగింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఏరియా కో-ఆర్డినేటర్ అశోక్‌కుమార్ సూచించారు. మంగళవారం స్థానిక మహిళా సమాఖ్య కార్యాలయంలో బుక్‌కీపర్లు, గ్రామైక్య సంఘ సభ్యులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌కుమార్ మాట్లాడుతూ, గ్రామైక్య సంఘాల నాయకత్వ మార్పిడి త్వరలో చేపట్టాల్సి ఉన్నందున ఆయా సంఘాలకు సంబంధించిన ఆడిట్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. వనం - మనంలో భాగంగా ఎవెన్యూ ప్లాంటేషన్‌లో మొక్కలు నాటడంలో మోపిదేవి మండలం ప్రథమస్థానంలో ఉన్నట్లు ఏసీ చెప్పారు. వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. స్వశక్తి సంఘాల లింకేజీ రుణాలు రికవరీ సక్రమంగానే ఉన్నప్పటికీ స్త్రీ నిధి, సీఏఎఫ్ రుణాలు చెల్లింపులు వేగవంతం చేయాలని చెప్పారు. ఏపీఎం బి.రమేష్, సీసీలు నాంచారమ్మ, శివపార్వతీ, వెంకటలక్ష్మిలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏరియా కో-ఆర్డినేటర్ అశోక్‌కుమార్

40 ఏళ్లుగా గణపతి ఉత్సవాల నిర్వహణ అభినందనీయం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బుద్ధప్రసాద్



జయపురంలో నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు

చల్లపల్లి: చల్లపల్లి సెంటర్‌లో 40 సంవత్సరాలుగా గణపతి ఉత్సవాలు నిర్వహించటం అభినందనీయమని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రధాన సెంటర్లో శ్రీలక్ష్మీ గణపతి దేవాలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమాన్ని ఎంపీఐ సీతాపతితో కలిసి బుద్ధప్రసాద్ ప్రారంభించారు. 5వేల మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఎం.రాంబాబు, ఉపసర్పంచ్ ఎం.నాని, ఎస్సై చంద్రశేఖర్, బెల్లంకొండ అర్జునరావు, నర్రా సురేంద్ర, రేవతి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం బుద్ధప్రసాద్, సీతాపతిలను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు.

ఆకట్టుకుంటున్న గణనాథుడు

తుంగలవారిపాలెం (అవనిగడ్డ రూరల్): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తుంగలవారిపాలెంలో మయూర వాహనంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహం పలువురిని విశేషంగా ఆకట్టుకుంటోంది. మహిళలు, చిన్నారులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అవనిగడ్డ రెండో వార్డులో తాడేపల్లి వెంకటేశ్వరరావు దంపతుల గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

నాగాయలంక: స్థానిక ప్రసన్న గణపతి స్వామి ఆలయంలోని ఉత్సవ పందిరిలో ఐదోరోజైన మంగళవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. స్థానిక రోజా సంస్థ ఆధ్వర్యంలో ఒకటి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న 100 మంది విద్యార్థులకు రూ.10 వేల విలువ గల రాత సామాగ్రి, నోటుపుస్తకాలు, ప్యాడ్లను సంస్థ నిర్వాహకురాలు సింహాద్రి రోజా అందజేశారు. వార్డుసభ్యురాలు జె.సుమతి, ఉత్సవ కమిటీ సభ్యులు వెంకట చిదంబరరావు, నారాయణరావు పర్యవేక్షించారు.

ముగిసిన ఉత్సవాలు

మోపిదేవి : స్థానిక రెండో వార్డులో నిర్వహిస్తున్న గణేష్ మహోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివార్ల ఆశీనులను గావించి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం మోపిదేవివార్పు వద్ద కృష్ణానదిలో స్వామిని నిమజ్జనం గావించారు.

నిమజ్జనాలు..

కోడూరు: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక విగ్రహాలను భక్తుల జయజయ ధ్వానాల నడుమ నిమజ్జనం చేశారు. కోడూరు వీవర్స్ కాలనీ, జయపురంల్లో డప్పువాయిద్యాలు, భక్తుల నృత్యాల నడుమ ఊరేగింపుగా విగ్రహాలను తీసుకెళ్లి ఉల్లిపాలెం వద్ద కృష్ణానదిలో నిమజ్జనం చేశారు.

ఎరువుల విక్రయాల్లో అవకతవకలు జరిగితే చర్యలు

కోడూరు: ఎరువుల విక్రయాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని తహసీల్దార్ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎరువుల దుకాణదారుల ఈ-పోస్ యంత్రాలు, రికార్డులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అధిక రేట్లకు ఎరువులు విక్రయించినా, నాణ్యమైన ఎరువులు అమ్మకపోయినా దుకాణాలను సీజ్ చేయటం జరుగుతుందన్నారు. డీలర్లు ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఏఈవో సురేష్ పాల్గొన్నారు.

అక్కరకు రాని ఆటస్థలాలు..క్రీడాకారుల అవస్థలు!

ఉపాధి హామీ, నీరు-చెట్టు వంటి పథకాల ద్వారా క్రీడాప్రాంగణాలు మెరక చేయాల్సి ఉన్నా అధికారులు దృష్టి సారించకపోవడంతో విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపలేకపోతున్నారు. ఆటస్థలాలు పల్లంగా ఉండడం.. వర్షాకాలంలో నీరు చేరడంతో ఆటలాడేందుకు అనాసక్తి చూపుతున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు శిక్షణకు దూరమౌతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆటస్థలాలను అభివృద్ధిపర్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

- పల్లంగా వెంకటాపురం పాఠశాల క్రీడాప్రాంగణం
- వర్షపు నీటిలోనే ఆడుకుంటున్న చిన్నారులు
- శిక్షణకు దూరమౌతున్న జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడాకారులు
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు
- అభివృద్ధిపర్చాలని వినతి


వెంకటాపురంలో వర్షపు నీటిలోనే ఆడుకుంటున్న విద్యార్థులు

(వెంకటాపురం -మోపిదేవి) మండలంలోని వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట స్థలం పల్లంగా ఉండటంతో వర్షపు నీటిలోనే విద్యార్థులు ఆడుకోవాల్సి వస్తోంది. పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి వరకు 115 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ ఆటల్లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవుతున్నప్పటికీ వర్షాకాలంలో శిక్షణ తీసుకునేందుకు ఆటస్థలం అనువుగా లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. 50 సెంట్లు విస్తీర్ణం కలిగిన క్రీడాప్రాంగణాన్ని మెరక చేయాలని గత పది సంవత్సరాలుగా అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా... ఏ ఒక్కరూ పట్టించుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో మెరక చేసుకునేందుకు ఉపాధి హామీ, నీరు - చెట్టు వంటి పథకాలు ఉన్నా.. ఆటస్థలం మెరక చేయటంలో ఏ ఒక్కరూ దృష్టిసారించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంతో ఆటస్థలమంతా వర్షపు నీటితో నిలిచిపోవడం.. రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోందని విద్యార్థులు, ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఆటస్థలం మెరక చేసి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

క్రీడా ప్రాంగణాలను తీర్చిదిద్దాలి
మోటుపల్లి లక్ష్మణరావు, ఎస్ఎంసీ ఛైర్మన్



నీరు - చెట్టు పథకంలో భాగంగా పాఠశాల ఆట స్థలం మెరక చేసుకునేందుకు అధికారులు అనుమతి ఇవ్వాలి. క్రీడలకు ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్న ప్రభుత్వం విద్యార్థులు ఆటలాడుకునేందుకు అనువుగా క్రీడాస్థలాలను తీర్చిదిద్దాలి.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లా
రజనీకుమారి, హెచ్ఎం

జడ్పీ ఉన్నత పాఠశాల ఆటస్థలం మెరక చేయాలని పాఠశాల మౌలిక వసతుల సర్వే నివేదిక ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లటం జరిగింది. అనుమతులు మంజూరు కాగానే క్రీడాప్రాంగణం మెరక చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

తెలుగు మృధువైన భాష
● ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవం

అవనిగడ్డ : తెలుగు మాధుర్యమైన, మృదువైన భాష అని, అది ఇతర భాషలను తనలో కలుపుకుంటూ నానాటికీ శక్తివంతమవుతుందేగాని ఎన్నటికీ నశించదని తెలుగు అధ్యాపకులు పి.సుబ్బారావు అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగుభాష విభాగం ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం మన టీవీ భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు ఉపన్యాసం తెలుగు మాధుర్యంలో తేలియాడింది. తెలుగుభాష విభాగాధిపతి కె.వి.శాంతకుమారి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.సుబ్రహ్మణ్యేశ్వరరావు, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు నిత్యజీవితంలో భాగం కావాలి

చల్లపల్లి: చిన్నప్పటి నుంచి క్రీడలు నిత్యజీవితంలో భాగం కావాలనీ, క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతోపాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని ఎస్సై దాడి చంద్రశేఖర్ పేర్కొన్నారు. జాతీయ క్రీడాదినోత్సవాన్ని పీఈటీయా ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఆర్‌వైఎస్‌పీ హైస్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. క్రీడలు..నిత్య జీవితంలో ప్రాముఖ్యత అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పీఈటీయా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరపల్లి సురేష్ బాబు, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దేవమణి, పీఈటీ జి.శ్రీనివాసరావు, నేతలు చింతల శ్రీను, మట్టా రాజు, ఎం.వేణుగోపాల్, ఎన్‌సిసి అధికారి కానూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


బహుమతులు అందుకున్న విద్యార్థులతో ఎస్సై చంద్రశేఖర్ తదితరులు

జాబ్‌మేళా 4న

ఘంటసాల: అవనిగడ్డ డిగ్రీ కళాశాలలో సెప్టెంబర్ 4వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో వి.టి.రామ్ కుమార్ తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకు చదివిన అభ్యర్థులు జాబ్ మేళాకు హాజరువచ్చునన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

మెగా రక్తదాన శిబిరం 1న

చల్లపల్లి: స్థానిక పెదకళ్లేపల్లి రోడ్డులోని శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో సెప్టెంబరు 1న మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం, శ్రీసత్యసాయి ధ్యానమండలి ప్రతినిధులు తెలిపారు.

దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలి


విద్యార్థులకు యూనిఫాం అందజేస్తున్న చౌదరిబాబు, దాత బాబురావు

గోగినేనిపాలెం (ఘంటసాల): దాతల దాతృత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు పేర్కొన్నారు. గోగినేనిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఘట్టమనేని చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఘట్టమనేని బాబురావు సమకూర్చిన యూనిఫాంను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చౌదరిబాబు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వృద్ధులకు నూతన వస్త్రాలు బహూకరించటంతోపాటు ఈ ఏడాది 60 మంది విద్యార్థినీ, విద్యార్థులకు రూ.50 వేల విలువ గల రెండు జతల యూనిఫాం అందజేయడం ప్రశంసనీయమన్నారు.

ఘట్టమనేని బాబురావు మాట్లాడుతూ, జన్మభూమిని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. సర్పంచ్ గుంటుపల్లి సుజాత, జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, మాలెంపాటి వెంకయ్య, గోపాలకృష్ణ, కె.రామకోటేశ్వరరావు, వాసిరెడ్డి రాజేష్, గుత్తికొండ సుభాష్‌చంద్రబోస్, ఎస్ఎంసీ ఛైర్మన్ శ్రీనివాసరావు, చినకళ్లేపల్లి సర్పంచ్ రత్నకుమారి, హెచ్ఎం ప్రమీలరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన విధానాలతో అధిక దిగుబడులు

కె.కొత్తపాలెం (మోపిదేవి): వ్యవసాయ రంగంలో నూతన విధానాలపై దృష్టి సారించి ఆశించిన దిగుబడులు సాధించాలని అవనిగడ్డ వ్యవసాయ సహాయ సంచాలకులు జి.వెంకటమణి చెప్పారు. మంగళవారం కె.కొత్తపాలెంలో ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నీటి ఎద్దడిని తట్టుకునేందుకు రైతులు పంటకుంటల తవ్వకం, రెయిన్ గన్స్‌ను వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పంటకుంటల ద్వారా భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయన్న విషయాన్ని గ్రహించాలన్నారు. రెయిన్ గన్‌లను రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు. వెదజల్లిన పొలాల్లో 15 రోజుల వ్యవధిలో రెండు పర్యాయాలు కలుపు నివారణ మందు చల్లాలని సూచించారు. సర్పంచ్ చందన సుబ్బారావు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీలత, రేవతి, ఏవో శివనాగరాణి, ఏఈవోలు సీతారామయ్య, ఫ్రాన్సిస్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ వెంకటమణి

కంటి వైద్యశిబిరం 3న

అవనిగడ్డ: ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు, రిటైర్డ్ ఉద్యోగులు వారి కుటుంబసభ్యులు, ఆరోగ్యబీమా ఖాతాదారులకు ఏపీ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 3న స్థానిక గాంధీక్షేత్రంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రామ్ మేనేజర్ పి.వెంకటేష్ మంగళవారం తెలిపారు.

భూ సమస్యల పరిష్కారానికి 1392 దరఖాస్తులు

ఘంటసాల: 'మీ ఇంటికి మీభూమి' రెవెన్యూ సదస్సుల ద్వారా 1392 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ కె.శివరామకృష్ణారావు తెలిపారు. భూ సమస్యల పరిష్కార నిమిత్తం వచ్చిన దరఖాస్తులను మంగళవారం పరిశీలించారు. అడంగల్‌లో మార్పులకు 900, పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఆధార్ నెంబర్, ఫొటో సరిచేయుట, పేర్లు మార్పులు, చేర్పులకు 492 దరఖాస్తులువచ్చినట్లు తెలిపారు. 133 దరఖాస్తులను పరిష్కరించినట్లు వివరించారు. నెలాఖరు నాటికి దరఖాస్తులన్నీ పరిష్కరించి ఆన్‌లైన్ చేస్తామన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

కోడూరు : అర్జీలను పరిష్కరించటంలో వీఆర్వోలు కృషి చేయాలని తహసీల్దార్ నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, సిబ్బందికి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. డీటీ శ్రీధర్‌బాబు, ఆర్ఐ నాగవల్లి, వీఆర్వోలు నారాయణరావు, వెంకటేశ్వరరావు, వేణుగోపాలరావు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.


దరఖాస్తులను పరిశీలిస్తున్న రెవెన్యూ సిబ్బంది

- న్యూ ఢిల్లీలో రాష్ట్రపతిచే అర్జున అవార్డు అందుకున్న జ్యోతి సురేఖ
- ఆనందోత్సాహాల్లో కుటుంబ సభ్యులు, అభిమానులు
- నేడు విజయవాడలో ఘన స్వాగతం

విలువైన ఘనత



విజయవాడ /చెరుకుపల్లి: రాజధాని అమరావతి ఆర్చరీ జెండా ఢిల్లీలో రెపరెపలాడింది. అర్జున అవార్డును అందుకుని క్రీడా మణిరత్నంగా మెరిసింది. వెన్నం జ్యోతి సురేఖ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నుంచి అర్జున అవార్డును అందుకుంది. క్రీడా దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఎంపికయిన క్రీడాకారులకు పలు అవార్డులను అందజేశారు. అందులో భాగంగా ఆర్చరీ తరఫున ఎంపికయిన జ్యోతి సురేఖకు అవార్డును అందజేశారు. పిన్న వయసులోనే ఉన్నత స్థానానికి చేరిన జ్యోతి సురేఖ, ఆమె తల్లిదండ్రులు 'ఆంధ్రజ్యోతి'తో తన అనుభూతులను పంచుకున్నారు. తమ కుమార్తె ఈ స్థాయికి చేరుకునేందుకు సమయంతో పోటీపడుతూ కృషి చేసిందని, కష్టానికి తగ్గ ఫలితం దక్కిందని జ్యోతి సురేఖ తల్లిదండ్రులు వెన్నం సురేంద్రకుమార్, శ్రీదుర్గా ఆనందం వ్యక్తం చేశారు. తన క్రీడా తపన గురించి మొదట్నుంచి తమకు తెలుసునని రాబోయే రోజుల్లో తను వరల్డ్ చాంపియన్‌షిప్‌లో మెడల్ సాధించడంతోపాటు ర్యాంకింగ్‌లో కూడా అత్యుత్తమ స్థానాన్ని చేరాలని కోరుకుంటున్నామన్నారు. క్రీడలతో పాటు చదువులోనూ తను ఎంతో పట్టుదలగా ఉంటుందని చెప్పారు.

అంచెలంచలుగా ఎదిగి..

జ్యోతి సురేఖ ఆర్చరీలో గ్రామీణ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగారు. చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామానికి చెందిన వెన్నం సురేంద్రకుమార్, శ్రీదుర్గ దంపతులకు జూలై 3, 1996లో సురేఖ జన్మించారు. ఒకటి నుంచి ఇంటర్ వరకు విజయవాడ నలంద విద్యాసంస్థలో విద్య పూర్తి చేశారు. కేఎల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసి అదే యూనివర్సిటీలో ప్రస్తుతం ఎంబీఏ చదువుతున్నారు. సురేఖ నాలుగు సంవత్సరాల పది మాసాల వయస్సులో కృష్ణానదిని మూడుసార్లు ఈది లిమ్కా బుక్ ఆఫ్ రికార్డుల్లో ఎక్కారు. స్విమింగ్‌లో సుమారు 40కు పైగా పతకాలు సాధించారు. స్విమింగ్ కోచ్‌లు అందుబాటులో లేకపోవడం, ఆర్థికపరమైన ఇబ్బందులు కారణంగా ఆమె ఆర్చరీపై దృష్టిసారించి అంచెలంచెలుగా ఎదిగి 2011లో ఇరానీలో జరిగిన ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో బ్రాంజ్‌మెడల్ సాధించింది. 2013 చైనాలో జరిగిన ప్రపంచ యూత్ ఛాంపియన్ షిప్‌లో జ్యోతి సురేఖ బంగారు పతకాన్ని సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పింది. ప్రస్తుతం ఆర్చరీ ఉమెన్స్ కాంఫౌండ్ విభాగంలో జాతీయ స్థాయిలో ప్రథమ, అంతర్జాతీయ స్థాయిలో 12వ స్థానం కైవసం చేసుకుంది. జ్యోతి సురేఖ అర్జున్ అవార్డు అందుకోవడంతో నడింపల్లి గ్రామంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అవార్డు అందుకోవడం పట్ల ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎంపీపీ పార్వతి, జడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నడింపల్లి ఎంపీటీసీ ఉప్పల శ్వేత, తహసీల్దార్ శేషకుమార్, ఎంపీడీవో సుభాని హర్షం వ్యక్తం చేశారు.



తల్లితో అవార్డు తీసుకున్న సురేఖ

నేడు విజయవాడలో స్వాగత సత్కారం

తాడేపల్లి : అంతర్జాతీయ విలు విద్య క్రీడా కారిణి, కేఎల్ యూనివర్సిటీ విద్యార్థిని, అర్జున అవార్డు గ్రహీత వెన్నం జ్యోతిసురేఖకు బుధవారం విజయవాడలో స్వాగత సత్కారాలు అందించనున్నట్లు కేఎల్‌యూ క్రీడా విభాగం అసోసియేట్ డీన్ కాకర్ల హరికిషోర్ తెలిపారు. బుధవారం ఉదయం న్యూఢిల్లీ నుంచి 8.30 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటుందని, అక్కడి నుంచి భారీ ప్రదర్శనతో కేఎల్ యూనివర్సిటీకి విచ్చేస్తుందని వెల్లడించారు. కేఎల్‌యూ తరఫున విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ హబీబుల్లాఖాన్, క్రీడా విభాగం అధికారులు, విద్యార్థులు ఆహ్వానం పలికేందుకు గన్నవరం వెళుతున్నట్లు హరికిషోర్ చెప్పారు.

అవకాశాలను సృష్టించుకోవాలి

అవకాశాల కోసం ఎదురు చూడటం కాదు, జీవితాన్ని నలుగురికి స్ఫూర్తిగా మలుచుకునేలా అవకాశాలను సృష్టించుకోవాలి. రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు అందుకుంటానని ఏనాడు అనుకోలేదు. కానీ దేశం గర్వించేలా నిలబడాలని మాత్రం నిత్యం అనుకునేదాన్ని. భవిష్యత్తులో సీనియర్ చాంపియన్ షిప్‌లో ఎంపికయి, పతకం సాధించే దిశగా అడుగులు వేస్తున్నాను. ప్రస్తుతం నామీద కొంత ఒత్తిడి పెరిగింది. కానీ దాన్ని బాధ్యతగా భావిస్తూ లక్ష్యాన్ని చేరుకుంటాను.

- జ్యోతి సురేఖ, అర్జున అవార్డు గ్రహీత

నంద్యాలను అభివృద్ధి చేస్తా..

భూమా బ్రహ్మానందరెడ్డి

తాడేపల్లి: దాదాపు 13 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని నంద్యాలను సీఎం చంద్రబాబునాయుడు ప్రోత్సాహంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యేగా ఎన్నికైన భూమా బ్రహ్మానందరెడ్డి చెప్పారు. మంగళవారం రాత్రి ఉండవల్లి సీఎం నివాస గృహం వద్దకు వెళ్లి సీఎం చంద్రబాబును కలిసిన అనంతరం తిరిగి వెళుతూ ఉండవల్లి కరకట్ట వద్ద మంత్రులతో కలిసి కొద్దిసేపు ఆయన విలేకర్లతో మాట్లాడారు. భూమా మాట్లాడుతూ హామీ ప్రకారం నంద్యాలను ప్రగతిపథంలో నడిపిస్తానన్నారు. బాబాయ్ మీద ప్రేమతో ప్రజలు ఓటుతో చూపించిన అభిమానం జీవితంలో మర్చిపోలేనని ఆయన వ్యాఖ్యానించారు. మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏ నేత మాట్లాడని విధంగా జగన్ రాక్షసుడిలాగా మాట్లాడాడని, ఎన్నికల కమిషన్‌కు ఆవేదనలో మాట్లాడాను అని చెప్పిన తరువాత కూడా జగన్ సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్నారు. నంద్యాలను పులివెందుల లాగా జగన్ చేస్తానంటే సీఎం చంద్రబాబు పులివెందులను కూడా నంద్యాలలాగా మారుస్తామని చెప్పారన్నారు. నంద్యాల ప్రజలు జగన్ మాటలకు బుద్ధి చెబుతూ చంద్రబాబు మూడళ్ల పాలనకు నంద్యాల ప్రజలు కానుక అందించారన్నారు. మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక ద్వారా మా నాన్నను బతికించుకున్నానని అఖిలప్రియ చెప్పారు. పార్టీలో ఒక వ్యక్తి చనిపోతే అధిష్టానం ఎలా కష్టపడుతుందో టీడీపీలో నాయకులు, కార్యకర్తలు చూపించారన్నారు. సెప్టెంబర్ ఒకటి నుంచి మేమందరం ప్రజల వద్దకు వెళ్లబోతున్నామని భూమా చెప్పారు. నంద్యాల ప్రజలకు ఇచ్చిన అభివృద్ధి హామీలను నెరవేర్చాలని సీఎం ఆదేశించారని అఖిలప్రియ చెప్పారు. శిల్ప బ్రదర్స్ ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటామని సవాల్ చేశారని, నైతికంగా ఆ సవాల్‌ను శిల్ప బ్రదర్స్ నిలబెట్టుకోవాలని అఖిలప్రియ అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి, టీడీపీ మంగళగిరి ఇన్‌చార్జి గంజి చిరంజీవి, వేములపల్లి మంజుషా, హరిబాబు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న బ్రహ్మానందరెడ్డి, అఖిలప్రియ

విశ్రాంత పోలీస్ అధికారుల సమస్యల పరిష్కారానికి కృషి

డీజీపీ నండూరి సాంబశివరావు

గుంటూరు : రాష్ట్రంలో విశ్రాంత పోలీస్ అధికారుల సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటామని డీజీపీ నండూరి సాంబశివరావు హామీ ఇచ్చారు. ఈ మేరకు గుంటూరులో జరిగిన విశ్రాంత పోలీస్ అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం మంగళగిరిలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో డీజీపీ నండూరి సాంబశివరావును కలిసి విశ్రాంత పోలీస్ అధికారుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. అతి తక్కువ సమయంలో అధునాతన వసతులతో పోలీస్ హెడ్ క్వార్టర్స్ నిర్మించడంపై డీజీపీకి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ ఆయా సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.



డీజీపీకి పుష్పగుచ్ఛం ఇస్తున్న పోలీస్ అధికారుల సంఘం నాయకులు

తొలుత చుట్టుగుంట సెంటర్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ వైద్య సేవ భవన్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ఐపీఎస్ అధికారి డాక్టర్ సీఆర్ నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా స్థాయి పోలీస్ అధికారులతో సమన్వయంతో సమస్యల పరిష్కారానికి కాళహస్తి సత్యనారాయణ సమర్థంగా పనిచేస్తున్నారన్నారు. ఆయనకు సహకరిస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న కార్యవర్గ సభ్యులను అభినందించారు. రానున్న రోజుల్లో విశ్రాంత ఉద్యోగులు మరింత సంఘటితమై సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో రాష్ట్ర కమిటీ సభ్యులు కృషి చేయాలన్నారు. కాగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సీఈవో రవిశంకర్ అయ్యన్నార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విశ్రాంత ఉద్యోగులందరికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. విశ్రాంత ఉద్యోగులకు రాష్ట్రంలోనూ, హైదరాబాద్‌లోనూ, వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విశ్రాంత పోలీస్ అధికారుల రాష్ట్ర అధ్యక్షుడు, ఐపీఎస్ అధికారి డాక్టర్ పీఆర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి కాళహస్తి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఉపాధ్యక్షులు కె.లక్ష్మణ మోహన్, ఎం.రంగప్రసాదరావు, సంయుక్త కార్యదర్శులు డీవీఎస్‌వి స్మూర్తి, ఎస్.శేషగిరిరావు, కార్యనిర్వాహక కార్యదర్శి ఎం రవి, కోశాధికారి యు మాణిక్యాలరావు, అన్ని జిల్లాల నుంచి సంఘ నాయకులు, సభ్యులు హాజరయ్యారు.

పైసా.. వసూల్!

● లబ్ధిదారుల నుంచి ఉద్యాన శాఖ డీడీ జయచంద్రారెడ్డి లంచం డిమాండ్
● డబ్బు ఇవ్వాల్సిందేనంటూ ఫోన్‌లో హుకుం!
● వాయిస్ రికార్డు చేసి ఉన్నతాధికారులకు వినిపించిన రైతులు
● కమిషనర్‌తో పాటు విజిలెన్స్ దర్యాప్తు
● సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారుల ఉత్తర్వులు

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా ఉద్యాన శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) జయచంద్రారెడ్డిని సస్పెండ్ చేస్తూ మంగళవారం ఆ శాఖ రాష్ట్ర కమిషనర్ చిరంజీవి చౌదరి ఆదేశాలిచ్చారు. జిల్లాలో ఉద్యాన పంటలు, కూరగాయల సాగును పెంచడం కోసం ప్రభుత్వం గుంటూరు జిల్లాకు ఉద్యాన శాఖ డీడీ పోస్టును కేటాయించింది. ఈ పోస్టుకు మొదట పి.రవికుమార్ డీడీగా పని చేశారు. ఆయన బదిలీ అయిన తరువాత సుమారు మూడేళ్ల నుంచి జయచంద్రారెడ్డి డీడీగా కొనసాగుతున్నారు. ఉద్యాన శాఖ నుంచి ప్రభుత్వ సబ్సిడీ అందకపోవడంతో లబ్ధిదారులు అనేకసార్లు కార్యాలయాల చుట్టూ తిరిగారు. పట్టించుకోకపోవడంతో లబ్ధిదారులు నేరుగా చుట్టుగుంట సెంటర్‌లోని ఉద్యానవన శాఖ రాష్ట్ర కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో జయచంద్రారెడ్డి పనితీరుపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు రావడంతో కొన్ని నెలలుగా ఆ శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి అంతర్గత దర్యాప్తు నిర్వహించారు. మరో వైపు విజిలెన్స్ అధికారులు కూడా రంగంలోకి దిగారు.





సెల్‌ఫోన్‌లో వాయిస్ రికార్డు..

ఉద్యానవన శాఖ డీడీ జయచంద్రారెడ్డి లబ్ధిదారులను డబ్బు డిమాండ్ చేస్తూ మాట్లాడిన మాటలను సెల్‌ఫోన్‌లో రికార్డ్ చేశారు. సెల్ ఫోన్ వాయిస్ రికార్డులను కమిషనర్ చిరంజీవి చౌదరి, దర్యాప్తు అధికారులకు వినిపించారు. ఉద్యానవన శాఖ డీడీ జయచంద్రారెడ్డికి ఇచ్చిన సిమ్ కార్డు నెంబర్ ఫోన్‌లోనే ఈ వాయిస్‌లు రికార్డు అయినట్లు తేలింది. మాచర్ల, వినుకొండ, మంగళగిరి, తాడికొండ, నారాకోడూరు, తెనాలి, తదితర ప్రాంతాల నుంచి ఉద్యానవన శాఖ రైతులు సబ్సిడీ పథకాలు అందడం లేదని, లబ్ధిదారుల ఎంపిక, పథకాల పంపిణీలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు లిఖిత పూర్వకంగా తెలిపారు.

పైసలిస్తేనే సబ్సిడీ..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (ఆర్‌కెవివై), జాతీయ ఆహార భద్రతా పథకం (ఎన్ఎఫ్ఎస్ఎం) వంటి పథకాలలో కూరగాయలు, ఉద్యాన పంటల రైతులకు 40-50 శాతం సబ్సిడీపై వివిధ పథకాలను అమలు చేస్తున్నారు. తైవాన్ స్ప్రేయర్లు, షేడ్ నెట్, ఫామ్ హౌస్, టార్పాలియన్ పట్టలు, మినీ ట్రాక్టర్లు, పవర్ టిల్లర్లు, సుందరీకరణ పథకాలు, ఆధునిక యంత్ర పరికరాలకు సబ్సిడీలు ఇస్తున్నారు. ఈ పథకాల్లో లబ్ధిదారుల ఎంపిక, సబ్సిడీ కేటాయింపు ఇతర అంశాల్లో క్షేత్రస్థాయిలోని ఉద్యానవన శాఖ సిబ్బంది ద్వారా డీడీ జయచంద్రారెడ్డి డబ్బు వసూలు చేసినట్లు ఫిర్యాదులు అందాయి. లబ్ధిదారుల నుంచి ముడుపులు వసూలు చేయడానికి అంగీకరించని ఏడీలను పక్కకు పెట్టి నేరుగా డీడీ జయ చంద్రారెడ్డే అవినీతికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. తాడికొండ, మంగళగిరి, వినుకొండ, మాచర్ల, నారాకోడూరు, తెనాలి, తదితర ప్రాంతాల్లోని ఉద్యానవన రైతులు డీడీ జయ చంద్రారెడ్డిపై నేరుగా విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. బిందు, తుంపర సేద్యం, వ్యవసాయ, పశు సంవర్ధక, ఇతర అనుబంధ శాఖల సమన్వయంతో చేసే పథకాల్లో కూడా తన వాటా ఇవ్వాల్సిందేనంటూ కొన్ని కంపెనీల ప్రతినిధులతో డీడీ బేరసారాలు చేసినట్లు ఫిర్యాదులు అందాయి.

నర్సరీల యజమానులతో లాలూచీ..

జిల్లాలో మిరప, వివిధ కూరగాయల తోటల నర్సరీల యజమానులతో డీడీ జయచంద్రారెడ్డి లాలూచీ పడినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. మిరప, కూరగాయల విత్తనాల్లో నకిలీల వలన నష్టపోయిన రైతులు అనేకసార్లు కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదులు చేశారు. అనుమతులు లేకుండా కూరగాయలు, మిరప నారు అమ్ముఉన్న నర్సరీల యజమానులతో జయచంద్రారెడ్డి చేతులు కలిపినట్లు కమిషనర్ చిరంజీవిచౌదరి దర్యాప్తులో తేలింది.

సస్పెండైన మొదటి డీడీ

గుంటూరు ఉద్యానవన శాఖలో డీడీ పోస్టు మంజూరైన తరువాత సస్పెండైన మొదటి అధికారి జయచంద్రారెడ్డి. ఆయన గతంలో గుంటూరులో ఏడీగా పనిచేశారు. అప్పట్లో ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదైంది. ఏడీగా ఉన్న సమయంలోనే గుంటూరులో సస్పెండ్ అయ్యారు. డీడీ జయ చంద్రారెడ్డిని సస్పెండ్ చేయడంతో ఇన్‌చార్జి డీడీగా ఏపీఎంఐపీ పీడీ పద్మావతిని నియమిస్తూ ఆ శాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి మంగళవారం ఆదేశాలు ఇచ్చారు.

ముగిసిన ఎడ్ల బండలాగుడు పోటీలు

సీనియర్ విభాగంలో సత్తా చాటిన కృష్ణా జిల్లా ఎడ్లు

ప్రత్తిపాడు: ప్రత్తిపాడులోని కాకాని వెంకట్రామయ్య క్రీడా ప్రాంగణంలో ఎన్టీఆర్ మెమోరియల్ ఒంగోలు జాతి ఎడ్ల బండలాగుడు పోటీలు మంగళవారం ముగిశాయి. నాలుగు రోజులు జరిగిన ఈ పోటీలకు వివిధ జిల్లాల నుంచి ఎడ్ల జతలు పాల్గొన్నాయి. చివరి రోజున సీనియర్ విభాగంలో రసవత్తరంగా సాగిన ఈ పోటీలలో కృష్ణా జిల్లా ఎడ్లు ప్రథమ స్థానంలో నిలిచాయి. విజేతల వివరాలను కమిటీ సభ్యులు ప్రకటించారు. కృష్ణా జిల్లా పెనమలూరు మండలం యనమలకుదురు గ్రామానికి చెందిన అనంతనేని శ్రీకావ్య, శ్రీమధులకు చెందిన ఎడ్లు 2711.4 అడుగులు లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన మర్రి సుందరరామిరెడ్డి ఎడ్లు 2700 అడుగులు లాగి ద్వితీయ స్థానంలో, కృష్ణా జిల్లా పెనమలూరు మడలం, యనమదలకుదురు గ్రామానికి చెందిన అంతనేని శ్రీకావ్య, శ్రీమధు ల ఎడ్లు 2,416 అడుగులు లాగి తృతీయ స్థానాన్ని, కృష్ణా జిల్లా ఘంటసాలకు చెందిన గొర్రెపాటి నవనీత్ కృష్ణ చౌదరి గిత్తలు 2,403.7 అడుగులు లాగి నాల్గవ స్థానాన్ని, గుంటూరు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన శామనపూడి శివారెడ్డి ఎడ్లు 2,400 అడుగులు లాగి ఐదవ స్థానాన్ని, కృష్ణా జిల్లా మోపిదేవి మండలం బొబ్బర్లంక గ్రామానికి చెందిన కోనేరు నిరూప్‌బాబు ఎడ్ల జత 2,270 అడుగులు లాగి ఆరవ స్థానాన్ని కైవసం చేసుకున్నాయి. విజేతలకు ఎమ్మెల్యే రావెల కిషోర్ బాబు బహుమతులు అందజేశారు.

● ప్రతిభకు పురస్కారం





తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం గుంటూరుకు చెందిన రచయిత సింగారావు, వినుకొండకు చెందిన సహజకవి దుబ్బల దాసుకు పురస్కారం అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై పరిశోధన

● ప్రభుత్వాస్పత్రిలో నెదర్లాండ్స్ ఉన్నత స్థాయి బృందం పర్యటన

గుంటూరు (మెడికల్): యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్‌పై పరిశోధన చేపట్టేందుకు న్యూఢిల్లీకి చెందిన నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సీడీసీ) ప్రతినిధుతో కలసి నెదర్లాండ్స్ ఉన్నతాధికారుల బృందం మంగళవారం గుంటూరు ప్రభుత్వాస్పత్రిని సందర్శించింది.ప్రభుత్వాస్పత్రిలో యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్ ఏ స్థాయిలో ఉందో అంచనా వేసేందుకు నెదర్లాండ్స్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రతినిధి రోసా మరియా పెర్సన్‌సాల, ఆర్థిక శాఖ ప్రతినిధి జొహన్నెస్ క్రిస్పినాన్ వాండెన్, ఎరాస్పస్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కు చెందిన జులిటీ సెవిరన్‌లతో పాటు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ లతాకపూర్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అంకుర్ గార్గ్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ గీతా ప్రసాదిని, ఏపీ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ జాయింట్ డైరెక్టర్ వినయ్ కుమార్ తదితరులు జీజీహెచ్‌ను సందర్శించారు. ఈ బృందం బుధవారం విజయవాడ ప్రభుత్వాస్పత్రి, సిద్దార్థ వైద్య కళాశాలను సందర్శిస్తారు. గుంటూరుకు వచ్చిన డచ్, కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు రెండు బృందాలుగా విడివడ్డారు. ఒక బృందం జీజీహెచ్/జీఎంసీలో పర్యటించగా, మరో బృందం జిల్లాలోని పశు సంవర్ధక శాఖను సందర్శించింది. నెదర్లాండ్స్ ప్రతినిధులను సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు సాదరంగా ఆహ్వానించారు.



జీజీహెచ్‌లో పర్యటిస్తున్న డచ్, కేంద్ర బృందాల సభ్యులు

వైద్యులతో సమీక్ష

సూపరింటెండెంట్ ఛాంబర్‌లో వీరు సమావేశమయ్యారు. జీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ జీ సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం పర్నీకుమార్, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్లు మార్కాండేయులు, వరప్రసాద్, యశోధర తదితరులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నిర్ధేశిత సమయంలో ఆయా వార్డుల్లో స్వాబ్స్ నమూనాలను సేకరించి మైక్రోబయాలజీ విభాగంలో పరీక్షలకు పంపుతున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, పారిశుధ్య నిర్వహణ వివరాలను తెలుసుకున్నారు. యాంటీ బయోగ్రామ్ నిర్వహిస్తున్నారా? అని ప్రశ్నించారు. మైక్రోబయాలజీ అసోసియేట్ ప్రొఫెసర్, హాస్పిటల్ ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ కమిటీ ఇన్‌చార్జ్ డాక్టర్ ప్రశాంతి, పలు వివరాలను అందించారు. అనంతరం ఈ బృందం పలు వార్డుల్లో అక్కడ రోగులను పరిశీలించారు. ఐసీయూ వార్డులను కూడా సందర్శించారు. అనంతరం వైద్య కళాశాలకు వెళ్లి మైక్రోబయాలజీ విభాగం పరిశీలించారు. ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ వైద్యులతో కొద్దిసేపు సమావేశమయ్యారు. చివరగా తమ పర్యటనపై బృందం సభ్యులు మీడియాతో మాట్లాడారు. జీజీహెచ్‌లో పలు వార్డుల చికిత్సలు పొందే రోగుల ఉంచి నుంచి తమ బృందం రక్త నమూనాలుసేకరించి పరీక్షించి యాంటీ బయోటిక్ రెసిస్టెన్స్ ఏ స్థాయిలో ఉందో నిర్ధారిస్తామని తెలిపారు. యాంటీ బయోటిక్ మందుల వినియోగంపై కఠిన చర్యలు సారించకపోతే సమీప భవిష్యత్తులో ప్రస్తుతం ఉన్న మందులు కూడా పనిచేయని దుస్థితి నెలకొంటుందని వారు తెలిపారు.



ధ్యాన్‌చంద్ చిత్ర పటం ముందు జ్యోతి వెలిగిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమ



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న నగర కమిషనర్ జె.నివాస్



క్రీడాకారులు లేక వెలవెలబోతున్న క్రీడా దినోత్సవ కార్యక్రమం

తూతూ మంత్రం.. క్రీడా దినోత్సవం

● ఏర్పాట్లలో నిర్లక్ష్యం వహించిన అధికారులు ● పాల్గొనేందుకు ఆసక్తి చూపని అసోసియేషన్లు
● ర్యాలీలో పాల్గొన్న అరకొర అసోసియేషన్లు ● బహుమతుల ప్రదానం సాయంత్రానికి వాయిదా

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/లబ్బీపేట స్పోర్ట్స్)

అంతర్గత వివాదాలు, అధికారుల నిర్లక్ష్యంతో క్రీడా దినోత్సవం వెలవెలబోయింది. వేల మంది క్రీడాకారులతో ర్యాలీ, పోటీల్లో గెలిచిన వారికి బహుమతుల ప్రదానం, జిల్లాలోని పలువురు అవార్డు గ్రహీతలకు సన్మానం, అంటూ డాంబికాలు పలికిన జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ చివరకు జాతీయ క్రీడా దినోత్సవాన్ని తూతూ మంత్రంగా నిర్వహించింది. కార్యక్రమంలో పాల్గొనేందుకు అధిక శాతం అసోసియేషన్లు డుమ్మా కొట్టాయి. శాప్ అధికారుల్లో ఒక్క డీఎస్‌డీఓ శ్రీనివాస్ మినహా మరే ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్న దాఖలాలల్లేవు. ర్యాలీ అనంతరం జరగాల్సిన బహుమతుల ప్రదానోత్సవాన్ని సాయంత్రానికి వాయిదా వేసిన అధికారులు ఎవరికీ కనీస సమాచారం కూడా లేకుండానే కార్యక్రమాన్ని ముగించేశారు. దీనిపై పలు క్రీడా సంఘాలు, క్రీడాకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ర్యాలీని ముఖ్య అతిథిగా పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ జె.నివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత కోనేరు అశోక్, చెస్ ప్లేయర్ ఎం.ఆర్.లలిత్‌బాబు, టి.జ్యోతికతోపాటు అథ్లెటిక్స్, నేషనల్ ప్లేయర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్రీడాకారులు ఎంచుకున్న క్రీడల్లో ఉన్నతస్థానాలను అధిరోహించాలని, అందు కోసం ప్రతిరోజూ నియమ నిబంధనలతో కూడిన సాధన చేయాలని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న టోర్నమెంట్లు క్రీడాకారులకు శుభసూచకమన్నారు.

● డుమ్మా కొట్టిన అసోసియేషన్లు

నగర వ్యాప్తంగా సుమారు 50కి పైగా అసోసియేషన్లు కొనసాగుతుండగా, ర్యాలీలో పట్టుమని పది కూడా పాల్గొనలేదు. శాప్ నుంచి సమాచారం లేదని కొందరు అసోసియేషన్ పెద్దలు చెబుతున్నారు. జాతీయ దినోత్సవంగా క్రీడలకు పెద్దపీట వేస్తూ నిర్వహించిన కార్యక్రమానికి సమాచారం అందితేనే అన్న నిబంధనలను పాటించకుండా స్వచ్ఛందంగా పాల్గొనాల్సిన బాధ్యత ఆ అసోసియేషన్లపై ఉందనే చెప్పాలి. స్టేడియానికి కూత వేటు దూరంలో ఉన్న ఇండోర్ స్టేడియంలో సోమవారం నుంచి సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ పోటీలు జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నారు. ఆ పోటీల్లో సుమారు 7 రాష్ట్రాల నుంచి సుమారు 180 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. పక్కనే జాతీయ క్రీడా దినోత్సవం జరుగుతుండగా, కనీసం ఆ క్రీడాకారులు కూడా కార్యక్రమంలో పాల్గొనకపోవడం క్రీడాదినోత్సవానికి అవమానమే.

● బహుమతుల ప్రదానం

కబడ్డీ, వాలీబాల్, హాకీ క్రీడా పోటీ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు సోమవారం సాయంత్రం 4 గంటలకు స్టేడియంలో బహుమతులను అందించారు. మధ్య నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరవ్వగా జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు సన్మానం నిర్వహించారు. అనంతరం క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందించారు. కార్యక్రమంలో శాప్ డిప్యూటీ డైరెక్టర్స్, పలు క్రీడా సంఘాల కార్యదర్శులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లిస్తారా? ఫీజులు పీకేయమంటారా?

మేజర్ పంచాయతీలకు ఏపీఎస్‌పీడీసీఎల్ నోటీసులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

విజయవాడ అర్బన్ మెట్రో పరిధిలోని మేజర్ గ్రామ పంచాయతీలనుంచి రావలసిన ఐదున్నర కోట్ల విద్యుత్ బకాయిలను రాబట్టేందుకు రికవరీ చట్టాన్ని ప్రయోగించేందుకు ఏపీఎస్‌పీడీసీఎల్ సంసిద్ధమైంది. మొత్తం 33 మేజర్ పంచాయతీల నుంచి భారీ మొత్తం బకాయి రావాల్సి ఉండడంతో బకాయిలు చెల్లిస్తారా? ఫీజులు పీకేయమంటారా అంటూ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. రెవెన్యూ రికవరీ యాక్ట్ పరిధిలో బకాయిలు రాబట్టేందుకు బకాయి పడ్డ మేజర్‌గ్రామ పంచాయతీల వివరాలు, ఎంతెంత బకాయి రావాల్సి ఉందన్న సమాచారాన్ని ఏపీఎస్‌పీడీసీఎల్ అధికారులు రెవెన్యూ అధికారులకు పంపించారు.

● నోటీసులు పంపించిన పంచాయతీలు

యనమలకుదురు పరిధిలోని పెదపులిపాక, తాడిగడప, యనమలకుదురు మేజర్ పంచాయతీలకు, పెనమలూరు పరిధిలోని వణుకూరు, పోరంకి, గోశాల, గంగూరు, చోడవరం పెనమలూరు మేజర్ పంచాయతీలకు, కానూరు మేజర్ పంచాయతీకి, కంకిపాడు పరిధిలోని కంకిపాడు, సిహెచ్‌విపాలెం, దావులూరు, ఈడుపుగల్లు, గొడవర్రు, గొల్లగూడెం, జ.గన్నాధపురం, కోమటిగుంటలాకు, కెఎస్‌ఎన్‌పాలెం, కందలంపాడు, కోలవెన్ను, కొణతనపాడు, కుందేరు, మాదాసువారిపాలెం, మద్దూరు మంతెన, మారేడుమాక, నెప్పల్లి, ప్రొద్దుటూరు, పునాదిపాడు, తెన్నేరు, ఉప్పలూరు, వేల్పూరు పంచాయతీలకు నోటీసులు అందాయి.



సమావేశంలో ప్రసంగిస్తున్న అశోక్‌కుమార్. హాజరైన ఆడిటర్లు, బిల్డర్లు, అకౌంటెంట్లు

జీఎస్‌టీ సులభతరం, అపోహలొద్దు

అవగాహనా కార్యక్రమంలో అమరావతి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఐ.అశోక్‌కుమార్

విజయవాడ సెంట్రల్: జీఎస్‌టీపై ప్రజలకు, వ్యాపారులకు ఎటువంటి అపోహలు వద్దని ఇది ఎంతో సులభతర పద్ధతని, టాక్స్ కడితే ఎటువంటి ఇబ్బంది ఉండదని జీఎస్‌టి అమరావతి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఐ.అశోక్‌కుమార్ అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి సెంటర్ జనరల్ బాడీ సమావేశంలో భాగంగా మహాత్మాగాంధీ రోడ్డులోని ఓ హోటల్‌లో మంగళవారం బిల్డర్లు, కాంట్రాకర్లు, ఆడిటర్స్, అకౌంటెంట్స్‌కు జీఎస్‌టిపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న అశోక్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో నేటికి 36 లక్షలకు పైగా 3బి రిటన్స్ దాఖలు చేశారని ఇది ఎంతో శుభపరిణామమని అన్నారు. జీఎస్‌టి అంటే అందరూ భయపడుతున్నారని, మనం ఏదైనా కొత్తది సాధించాలంటే మొదట కొంత కష్టంగా ఉంటుందని, పోనుపోను ఇష్టంగా మారుతుందని, అలాంటిదే జీఎస్‌టి అన్నారు. చెల్లించే పన్నును ఇన్‌పుట్ ద్వారా పొందవచ్చని, అడ్డంకులన్నీ రెండు మూడు నెలల్లో సర్దుకుంటాయని అన్నారు. రిటర్న్‌లో ఇన్‌పుట్ ట్యాక్స్ పొందుపరిచేప్పుడు కొంత జాగ్రత్త వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వ్యాపారస్తుల్లో ఉన్న సందేహాలను తొలగించేందుకు జీఎస్‌టి సెల్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అమరావతి పరిధిలో 7 రేంజ్‌లు ఏర్పాటు చేస్తామని, పనిదినాలలో వారికి ఎటువంటి సందేహాలు ఉన్నా నేరుగా ఆఫీసుకు వచ్చి క్లియర్ చేసుకోవాలన్నారు. అనంతరం రేట్ ఆఫ్ ట్యాక్స్ డిఫరెన్స్, బిల్డర్స్ జీఎస్‌టికి ముందు ఉన్న బిల్లులు జీఎస్‌టి అమలులోకి వచ్చిన తరువాత ఎలా పొందుపరచాలి, వాటి ఇన్‌పుట్‌ను ఎలాపొందాలి, జీఎస్‌టిలో ఉన్న సదుపాయాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ చేశారు. అనంతరం వివిధ వర్గాలు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. కార్యక్రమంలో జీఎస్‌టి అమరావతి రేంజ్ సూపరింటెండెంట్ తుమ్మల విజయలక్ష్మీ, బీఏఐ అమరావతి సెంటర్ ఛైర్మన్ అత్తలూరి నాగమల్లేశ్వరరావు, అధ్యక్షులు ఎంబి ఫణికుమార్, కార్యదర్శి తుమ్మల వంశీకృష్ణ, కోశాధికారి రజా, బిల్డర్లు, కాంట్రాక్టర్లు, ఆడిటర్లు, అకౌంటెంట్లు పాల్గొన్నారు.

డీఈవోల బదిలీలు పారదర్శకంగా జరగాలి

● ప్రభుత్వానికి పీడీఎఫ్ ఎమ్మెల్సీల విజ్ఞప్తి

విజయవాడ సెంట్రల్: రాష్ట్రంలో అన్ని డీఈవో స్థాయి పోస్టులు ఒకేసారి భర్తీచేయాలని, ప్రమోషన్లు, బదిలీలలో పారదర్శకత పాటించాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల విధానాన్నే డీఈవోలకు పాటించాలని ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫోరం (పీడీఎఫ్) ఎమ్మెల్సీలు వి.బాలసుబ్రమణ్యం, బొడ్డు నాగేశ్వరరావు, వై.శ్రీనివాసులురెడ్డి, రాము సూర్యారావులు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో రెండు జిల్లాల్లో మినహా అన్ని జిల్లాలలోను జిల్లా విద్యాశాఖాధికారుల (డీఈవో) పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటి భర్తీ విషయంలో అనేక అక్రమాలు జరుగుతున్నట్లు వార్తలు రావడం దురదృష్టకరమన్నారు. డీఈవో పోస్టుల భర్తీ విషయంలో కార్పోరేట్ విద్యాసంస్థలు కూడా జోక్యం చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. రెగ్యులర్ డీఈవో పోస్టుల్ని ప్రస్తుతం నింపి సర్వశిక్షాభియాన్ పోస్టుల్ని తర్వాత భర్తీచేయాలనుకోవడం కూడా అనుమానాలకు తావిస్తోందని అన్నారు. అన్ని డీఈవో స్థాయి పోస్టులు ఒకేసారి భర్తీచేయాలని, ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల విధానాన్ని డీఈవోలకు పాటించాలని వారు డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి నీకులేదు

వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నానిపై జూపూడి ఫైర్



సమావేశంలో మాట్లాడుతున్న జూపూడి ప్రభాకర్‌రావు

విజయవాడ: అవకాశవాద రాజకీయాలు చేసే నీకు ముఖ్యమంత్రిని విమర్శించే స్థాయి లేదంటూ వైసీపీ ఎమ్మెల్యే కొడాలి నానిపై టీడీపీ అధికార ప్రతినిధి, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మెన్ జూపూడి ప్రభాకర్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జిల్లా పార్టీ కార్యాల యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నికలో పరాజయాన్ని జీర్ణించు కోలేక వైసీపీ నేతలు ప్రభుత్వంపై అర్ధరహిత విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలకు దిగితే ప్రచారంలో నోరు పారేసుకున్న రోజాకు పట్టిన గతే నీకు పడుతుందని నానీని హెచ్చరించారు. భవిష్యత్‌లో వైసీపీ రాష్ట్రంలో కనుమరుగవడం ఖాయమన్నారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్లు ఆకేపోగు ప్రభాకర్, గుడిసే దేవానంద్ పాల్గొన్నారు.



మహా మండపంలో కానుకలు లెక్కిస్తున్న ఆలయ ఉద్యోగులు

దుర్గగుడి హుండీ ఆదాయం రూ. 1.90 కోట్లు

వన్‌టౌన్ : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలో కనకదుర్గమ్మను దర్శించుకున్న భక్తులు ఆలయ ప్రాంగణంలో ఉన్న హుండీలలో సమర్పించిన కానుకలను ఆలయ ఈవో ఎ.సూర్యకుమారి ఆధ్వర్యంలో మహామండపంలో మంగళవారం లెక్కించారు. 21 రోజుల పాటు అమ్మవారిని దర్శించుకున్న భక్తులు హుండీలలో సమర్పించిన కానుకలను లెక్కించగా రూ. 1,90,16,127ల ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు. 685 గ్రాముల బంగారు ఆభరణాలు, ఆరు కేజీల 430 గ్రాముల వెండి ఆభరణాలను భక్తులు సమర్పించినట్లు ఈవో తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి, ఉద్యోగులు, రెవెన్యూ, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయ ప్రతినిధి తదితరులు పాల్గొన్నారు.

2, 3 తేదీల్లో హైదరాబాద్‌లో పౌరహక్కుల సదస్సు

గాంధీనగర్: ప్రజా ఉద్యమాలను ప్రభుత్వాలు అణిచివేయటాన్ని నిరసిస్తూ సెప్టెంబర్ 2, 3 తేదీలలో హైదరాబాద్‌లో అఖిల భారత సదస్సును నిర్వహించనున్నట్టు కృష్ణాజిల్లా పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు టి.ఆంజనేయులు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన మందిరంలో జరిగే ఈ సదస్సుకు ఛత్తీస్‌ఘడ్ పౌరహక్కుల ఉద్యమ నాయకురాలు సోలీసొరి, పౌరహక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతిచైతన్య, పౌరహక్కుల నాయకుడు హరగోపాల్, బేలా భాటియా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో పౌరహక్కుల నాయకులు శ్రీధర్, గంగాధర్ పాల్గొన్నారు.

హో..ర్టీసీ

హో.. ర్టీసీ ! సీఎన్‌జీ బస్సు క్షణాల్లో అగ్నికి ఆహుతైంది. నలభై మంది ప్రయాకులతో బయలుదేరిన ఈ బస్సు బెజవాడలో మంగళవారం 16వ నెంబర్ జాతీయ రహదారిపై దగ్ధమైంది. డైవర్ వెంకటేశ్వరరావు చాకచక్యంగా ప్రయాణికులను అప్రమత్తం చేయటంతో పెనుప్రమాదం తప్పింది. వారు దిగగానే బస్సు కింద భాగంలో చెలరేగిన మంటలు దావానలంలా వ్యాపించాయి. చూస్తుండగానే బస్సు మొత్తం అగ్నికీలల్లో చిక్కుకుంది. ట్రాఫిక్ పోలీసులు జాతీయ రహదారిపై రాకపోకలను నిలిపివేశారు. దాదాపు అర్ధగంటపాటు బస్సు దగ్ధమౌతూనే ఉంది. అగ్నిమాపక శాఖ అదికారులు వచ్చి పదిహేను నిమిషాల్లో మంటలను అదుపులోకి తెచ్చారు. సీఎన్‌జీ సిలిండర్ల నుంచి గ్యాస్ లీక్ కావడం వల్ల ప్రమాదం సంభవించి ఉండవచ్చునని మొదట భావించారు కానీ బస్సుకు కుడి భాగంలో వెనుక టైర్ల వెనుక ఈ సిలిండర్లు ఉన్నాయి. ఈ భాగంలో కేబుల్స్ కూడా ఉండవు. ప్రమాదం ఎలా సంభవించిందన్నది అధికారులకు కూడా అంతు చిక్కటం లేదు. సీఎన్‌జీ లీక్‌తో పాటు, షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించాయని ప్రత్యక్షంగా చూసిన వారు చెబు తున్నారు.

- క్షణాల్లో అగ్నికి ఆహుతి
- ఇలా జరగడం రెండో సారి
- డ్రైవర్ , కండక్టర్ అప్రమత్త త: తప్పిన పెను ముప్పు
- 40 మంది ప్రయాణికులు సురక్షితం
- అశోక్ లేలాండ్ ప్రతినిధులకు సమాచారం




బస్సు దగ్ధంతో ఆందోళన చెందుతున్న ప్రయాణికులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/మాచవరం / భారతీనగర్):

గవర్నర్ పేట - 2 డిపోకు చెందిన రూట్ నెంబర్ 54 సీఎన్‌జీ బస్సు ఆటోనగర్ బస్సు డిపో నుంచి మొత్తం 70 మంది ప్రయాణికులతో ఉదయం 8 గంటలకు బయలు దేరింది. బెంజ్‌సర్కిల్ వరకు బాగానే వచ్చింది. అక్కడి నుంచి 16వ నెంబరు జాతీయరహదారి వైపునకు వచ్చే సందర్భంలో బస్సు సమస్యాత్మకంగా ఉందని గుర్తించారు. గవర్నమెంట్ హాస్పిటల్ వరకు బస్టాపుల్లో ప్రయాణికులు ఎక్కి దిగుతూనే ఉన్నారు. ప్రభుత్వాసుపత్రి స్టాప్ నుంచి బయలు దేరే సమయానికి బస్సులో 40 మంది ప్రయాణికులు వున్నారు. కొద్ది దూరం వెళ్ళగానే బస్సులో ఒక్కసారిగా శబ్ధం రావటంతో బస్సును నిలుపు చేసి కుడివైపున పరిశీలిస్తుండగా.. ఎడమవైపు నుంచి పొగలు రావటం గమనించారు. పొగతో పాటు మంటలు రావటంతో ఒక్కసారిగా కండక్టర్‌ను, ప్రయాణి కులను డ్రైవర్ అప్రమత్తం చేశారు. వారు దిగిపోయారు. వెంటనే నిమిషాల వ్యవధిలో బస్సు మొత్తానికి మంటలు వ్యాపించాయి. బస్సు దగ్ధమైనా సీఎన్‌జీ సిలిండర్లు మాత్రం పేలలేదు. ఆర్టీసీ విజయవాడ జోన్ ఈడీ ఎన్‌వీ రావు, కృష్ణా ఆర్‌ఎం పీవీ రామారావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. బస్సు ప్రమాద ఘటనపై అంచనాకు రాలేకపోయారు. అశోక్ లేలాండ్ ప్రతినిధులకు సమాచారం అందించారు. వారు ఈ బస్సును పరిశీలించి నివేదిక ఇవ్వనున్నారు.

ఇది రెండో సీఎన్‌జీ బస్సు ప్రమాదం

ఆర్టీసీ సీఎన్‌జీ బస్సులు తరచూ మొరాయిస్తున్నాయని ఆర్టీసీ డ్రైవర్లు తెలుపుతున్నారు. దగ్ధమైన బస్సుల్లో ఇది రెండో సీఎన్‌జీ! ఇంతకు ముందు నున్న వెళ్ళే మార్గంలో సీఎన్‌జీ బస్సు దగ్ధమైంది. అప్పట్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా బస్సు దగ్ధమైంది. ప్రస్తుత ఘటనలో గ్యాస్ లీక్ అయినా ... షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగినట్టు తెలుస్తోంది. రెండు ఘటనల్లోనూ సిలిండర్లు పేలలేదు. సీఎన్‌జీ సిలెండర్ల నుంచి మంటలు వచ్చే అవకాశం ఉండదని, గ్యాస్ లీకైన మాట వాస్తవమే అయినా ఫైర్ ఎక్కడి నుంచి వచ్చిందన్నది అధికారులకు అంతుచిక్కక లేలాండ్ కంపెనీ ప్రతినిధులను పరిశీలించటానికి ఆహ్వానించారు. సీఎన్‌జీ కాకుండా ఇటీవల కాలంలో ఇప్పటికే రెండు బస్సులు దగ్ధమయ్యాయి. విజయవాడ డిపో గ్యారేజీలో ఒక గరుడ , ఒక సూపర్ లగ్జరీ బస్సు దగ్ధమైంది.



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది



సీఎన్‌జీ సిలెండర్



కాలిన బస్సును పరిశీలిస్తున్న ఆర్‌ఎం పీవీ రామారావు



దగ్ధమైన బస్సు లోపలి భాగం

ఆర్టీసీ సిబ్బందికి నగదు రివార్డులు

ప్రమాదం గురించి తెలుసుకున్న ఆర్టీసీ ఎండీ మాలకొండయ్య ప్రయాణికులను అప్రమత్తం చేసి వారి ప్రాణాలను కాపాడిన బస్సు డ్రైవర్ ఏ వెంకటేశ్వరరావు, కండక్టర్ శిరీషలను సన్మానించారు. ప్రశంశా పత్రాలతో పాటు రూ. 2 వేల నగదు బహుమతిని అందించారు.



డ్రైవర్ వెంకటేశ్వరరావు , కండక్టర్ శిరీష

దేశ ప్రతిష్టను ఇనుమడింపజేస్తున్న క్రీడాకారులు

టెన్నిస్ సీనియర్ క్రీడాకారుడు కె.రాధాకృష్ణమూర్తి

లబ్బీపేట స్పోర్ట్స్ : దేశ ప్రతిష్టను పెంపొందించడానికి క్రీడాకారులు ఎంతోదోహదపడుతున్నారని జాతీయ టెన్నిస్ సీనియర్ క్రీడాకారుడు కె.రాధాకృష్ణమూర్తి అన్నారు. గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని టెన్నిస్ కోర్ట్‌లో మంగళవారం అభినందన సభ జరిగింది. కె.రాధాకృష్ణమూర్తి, సి.వరప్రసాద్‌లను ఫౌండేషన్ చైర్మన్ శేషయ్య, వాలీబాల్ కోచ్ కోటేశ్వరరావులు ఘనంగా సన్మానించారు. కె.రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, కష్టపడి ఏ పనిచేసినా విజయం సాధించవచ్చునన్నారు. వరప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు, క్రీడాభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు.. ఈ కార్యక్రమంలో టెన్నిస్ కోచ్ వై.శివరామకృష్ణ, జి.వి.ఎస్.ప్రసాద్, ఖాన్, ఫౌండేషన్ సభ్యులు ఏ.సుబ్బారావు, కె.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



టెన్నిస్ సీనియర్ క్రీడాకారులు కె.రాధాకృష్ణమూర్తి, సి.వరప్రసాద్‌లను సన్మానిస్తున్న గ్లోబల్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సభ్యులు

వృద్ధాశ్రమాల్లో మెను చార్జీల పెంపు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

మచిలీపట్నంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఇచ్చే మెను చార్జీలు పెంచుతూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా అనంతపురం, గుంటూరు, మచిలీపట్నం, తిరుపతుల్లో ప్రభుత్వం వృద్ధాశ్రమాలను నిర్వహిస్తోంది. మొత్తం 305 మంది వృద్ధులు, దివ్యాంగులు వీటిల్లో ఆశ్రయం పొందుతున్నారు. వీరందరికి ఇప్పుడు ఒక్కొక్కరికి నెలకు రూ 850 చొప్పున మెను చార్జీలు ఇస్తున్నారు. ఇవి చాలడం లేదని ప్రభుత్వానికి అందిన నివేదిక మేరకు మరో రెండు వందల రూపాయలు పెంచుతూ నెలకు రూ 1050 ఇచ్చేందుకు ప్రభుత్వం ఆమోదించింది.

మచిలీపట్నంలోని వృద్ధాశ్రమంలో ఉంటున్న 65 మందికి ఇప్పుడు ఏడాదికి రూ 5,52,000 ఇస్తున్నారు. పెంచిన చార్జీల మేరకు రూ 6,82,500 వ్యయమవుతుందని అంచనా వేశారు. పెంచిన మొత్తం రూ. 200 వల్ల ప్రభుత్వానికి అదనంగా రూ 1,30,000 వ్యయమవుతుందని అంచనా.

ట్రిపుల్ ఐటీ విద్యార్థుల ఆందోళన

వీసీ జోక్యంతో విరమణ

నూజివీడు టౌన్: రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ పరిధిలోని నూజివీడు క్యాంపస్ నాలుగో ఏడాది విద్యార్థులు మంగళవారం అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ వద్ద ధర్నా చేశారు. వి.సి రామచంద్రరాజు జోక్యంతో ఆందోళన విరమించారు. వివరాల్లోకి వెళితే మెస్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం నిమజ్జనం సందర్భంగా డీజే సౌండ్‌బాక్స్, మాక్ డ్యాన్స్ నిర్వహణకు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు యాజమాన్యాన్ని అనుమతికోరగా నిరాకరించింది. అయినా విద్యార్థులు కొందరు సౌండ్ బాక్సులను ఏర్పాటు చేశారు. క్యాంపస్‌లోని వెల్ఫేర్ ఆఫీసర్లు అభ్యంతరం చెప్తూ వాటిని స్వాధీనం చేసుకున్నారు. దీంతో శని, ఆదివారాల్లో గణపతి విగ్రహాల నిమజ్జనాన్ని విద్యార్థులు అడ్డుకుని సౌండ్ బాక్సులు ఇవ్వాలని పట్టుబట్టారు. మంగళవారం దాదాపు 200 మంది విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ క్యాంపస్ డైరెక్టర్ వి.వి. దాసు సెలవుపై ఉండటంతో చివరికి సమస్య వి.సి రామచంద్రరాజు దగ్గరకు వెళ్ళింది.క్యాంపస్‌లో క్రమ శిక్షణా రాహిత్యాన్ని సహించనని ఆందోళన విరమించా లని హెచ్చరించడంతో విద్యార్థులు ఆందోళన విర మించారు.

రొయ్యూరు ఇసుక క్వారీ పునరుద్ధరణ



రొయ్యూరు క్వారీ నుంచి వస్తున్న ఇసుక ట్రాక్టరు

రొయ్యూరు(తోట్లవల్లూరు) : రొయ్యూరు ప్రభుత్వ ఇసుక క్వారీని అధికారులు పునరుద్ధరించారు. సోమవారం నుంచి క్వారీని తెరవటంతో వినియోగదారులకు ఇసుక అందుబాటులోకి వచ్చింది. 'రొయ్యూరు క్వారీలో అడ్డగోలు దోపిడి' శీర్షికన ఈ నెల 25న ఆంధ్రజ్యోతి లో కథనం ప్రచురించటంతో అధికారులు ఇసుక తవ్వకాలను మూడు రోజుల పాటు క్వారీని తాత్కాలికంగా తహసీల్దార్ జి భద్రు నిలిపివేశారు. ప్రభుత్వ నిబంధనలను పాటించాలని కార్మికులను హెచ్చరించారు. ఆ తరువాత క్వారీని పునరుద్దరించారు. ఆంధ్రజ్యోతి కథనం తరువాత అదనపు లోడుకి వసూలు చేసే రూ 200లను రూ 100కు తగ్గించారని ట్రాక్టర్ల డ్రైవర్లు తెలిపారు.

గ్రూప్-2 పరీక్షలు రద్దు చేయాలి

గాంధీనగర్ : గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలో అక్రమాలు జరిగాయని, వెంటనే ఆ పరీక్షలను రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. నిరుద్యోగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో లక్ష్మణరావు మాట్లాడుతూ జూలై 15, 16 తేదీల్లో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన పరీక్షల్లో చీరాల, విశాఖపట్నం, కేంద్రాల్లో అక్రమాలు జరిగాయని తెలిపారు. ఈ అంశంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. పరీక్ష నిర్వహణలో ఏపీపీఎస్సీ పూర్తిగా విఫలం అయిందని నిరుద్యోగ ఐక్యవేదిక నాయకుడు పరిమి కిరణ్‌కుమార్ ఆరోపించారు. వీటిని మళ్లీ ఆన్‌లైన్‌లో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 31న ధర్నా చౌక్ వద్ద ధర్నా చేపట్టనున్నట్టు తెలిపారు. సమావేశంలో సుబ్రహ్మణ్యం, సూర్యారావు పాల్గొన్నారు.

సర్వేజనా.. సంక్షేమం



ఒకప్పుడు పార్టీలు తమ నాయకుల పని తీరుపై సర్వేలు చేసుకునేవి. జనం నుంచి వివరాలు రాబట్టేవి. వాటి ప్రకారం పనితీరు నిర్ధారించుకునేవి. ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రభుత్వమే తన పనితీరుపై సర్వే చేయించుకుంటోంది. ప్రజల నాడి, బాధలు తెలుసుకుంటోంది. ఇది ఒక విధంగా ప్రజలకు వరమే! క్షేత్రస్థాయిలో జరుగుతున్న తప్పులు మొహమాటం లేకుండా చెబితే ప్రభుత్వం దృష్టికి వెళ్తుంది. లబ్ధిదారులకు, సమాజానికి న్యాయం జరుగుతుంది. అయితే కొంతమంది వాస్తవాలు చెప్పడం లేదు. తమ బాధ్యత కాదన్నట్లు తప్పించుకుంటున్నారు. వాస్తవాలు చెబితేనే ప్రయోజనం ఉంటుంది. క్షేత్రస్థాయిలో తప్పులు సరిదిద్దడంతో పాటు న్యాయం జరుగుతుంది.

- అభివృద్ధి, సంక్షేమం అమలుపై ప్రభుత్వ సర్వే
- ప్రజలు నిర్భయంగా నిజం చెబితే ప్రయోజనాలు
- తప్పులు సరిదిద్దేందుకు సర్కారుకు వెసులుబాటు
- సెల్‌ఫోన్ ద్వారా విస్తృతంగా వాయిస్ సర్వే


సమాజ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోంది. ఇవన్నీ బాగానే అమలవుతున్నట్లు అధికార యంత్రాంగం చెబుతోంది. కానీ.. క్షేత్రస్థాయిలో అవి ప్రజలకు చేరువవుతున్నాయా? లేదా? అనే దానిపై పక్కా సమాచారం మాత్రం నేరుగా ప్రజల నుంచి ప్రభుత్వానికి చేరితేనే ప్రయోజనం ఉంటుంది. అందుకే ప్రభుత్వ విభాగాలు సెల్‌ఫోన్ వాయిస్ మెసేజ్‌ల ద్వారా సర్వే నిర్వహిస్తున్నాయి. వీటికి ప్రజలు నిర్భయంగా సమాధానం చెబితేనే క్షేత్రస్థాయిలో తప్పులు సరిదిద్దడంతో పాటు లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది.



'చెత్త'శుద్ధి అవసరం..

● జిల్లాలోని అన్ని పంచాయతీల్లో చెత్త సంపద ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుసాగుతోంది. ఇప్పటికే ఎంపిక చేసిన పలు పంచాయతీల్లో శిక్షణను ఇచ్చారు.

? జిల్లాలో ఏర్పాటు చేసిన పంచాయతీల్లో చెత్త సంపద ఉత్పత్తి కేంద్రాలు ఏ దిశగా పయనిస్తున్నాయి, చెత్త సేకరణ, తరలింపు ఎలా ఉందో అప్పుడప్పుడు వివరాలు సేకరిస్తున్నారు. ఇందులో నిజమేంతో చెప్పండి.




మీ రహదారి, కాలువలు మెరుగ్గా...

● పల్లెల్లో తాగునీటి సమస్య, రహదారులు, కాలువల పరిస్థితిపై పంచాయతీరాజ్‌శాఖ ప్రజల అభిప్రాయాలు కోరుతోంది. ఉపాధి హామీ కింద సీసీ రహదారులకు 90 శాతం నిధులు కేటాయించి పనులు చేపట్టారు.

? ఆ పనులు ఎలా ఉన్నాయి. మీ ఇంటి పక్కనున్న కాలువ పరిస్థితి ఎలా ఉందో నిర్భయంగా తెలపండి.

దీపం వెలుగులివ్వాలి...



● పొగరహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరికి గ్యాస్ పొయ్యిలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యం.


? వాస్తవ పరిస్థితి ఇలా ఉంది.. గ్యాస్ పొయ్యిలు అందరికీ అదింది నిజమేనా.. నిర్భయంగా తెలపండి.



పింఛన్లు అందుతున్నాయా?

● జిల్లాలో 3.75 లక్షల మందికి ఆగస్టు నెలకు పింఛన్లు మంజురయ్యాయి. ప్రతి నెల ఐదో తేదీ నాటికి ఫింఛన్లు పంపిణీ చేయాలి. ప్రతి నెలా ఇబ్బందులు దృష్ట్యా దీని 10వ తేదీ వరకు పెంచారు. దీనికి తోడు కొత్త పింఛన్లు మంజూరుకు జన్మభూమి కమిటీల సభ్యులు చేతివాటం చూపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పింఛన్లు పంపిణీలోనూ కొంతమంది సిబ్బందిపై ఆరోపణలున్నాయి. మృతులు, వలసదారుల పింఛన్లు పక్కతోవ పడుతున్నట్లు అనుమానాలున్నాయి.

? పింఛన్లు అర్హులకు అందుతున్నాయా.. ఆరోపణలు ఉన్నాయా.. కొత్త పింఛన్లు అవసరమా? సిబ్బంది సరిగా పనిచేస్తున్నారా? నిర్ణీత గడువులోగా సక్రమంగా పంపిణీ చేస్తున్నారా? జన్మభూమి కమిటీ సభ్యులు సరైన వారినే సిఫార్సు చేశారా? వంటి ప్రశ్నలు అడుగుతున్నారు. మీరు వివరాలు తెలపండి.





వైద్యసేవలు.. అంతంతేనా?

● జిల్లాలో సర్కారు వైద్యంపై చాలా విమర్శలు తలెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంలో జీజీహెచ్‌తోపాటు అన్ని పట్టణాలు, గ్రామాలలో పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ప్రాంతీయ ఆసుపత్రులు ఉన్నా వైద్య సేవలపై విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి.

?ఆసుపత్రుల్లో వైద్య నిపుణులు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందుల కొరత వెంటాడుతోందా? ఆధునిక వైద్యం అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితం ఇస్తున్నాయా? 69 శాతం మంది సొంత ఖర్చులతోనే వైద్యం చేయించుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ నిర్వహించిన సర్వేలో తేలిన విషయం నిజమేనా? దీనిపై నిర్భయంగా సమాధానం ఇవ్వండి.

చంద్రన్న బీమా.. పేదలకు ధీమా?

● కేవలం రూ.12 ప్రీమియంతో రూ.5 లక్షల వరకు పరిహారం పొందేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పేదలకు మేలు చేస్తోంది. జిల్లాలో ఇప్పటికే ఈ పథకం 13 లక్షల మంది చేరారు. ఇంతవరకు 10 వేలమంది మృతి చెందినట్లు గుర్తించి 6వేల మంది వరకు సుమారు రూ.32 కోట్లు క్లెయిమ్‌లు అందించారు.

? నిర్ణీత గడువులోగా బీమా పరిహారం అందుతోందా లేదా? సకాలంలో పరిహారం బీమా సంస్థల చెల్లిస్తోందా? ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా? ధైర్యంగా తెలపండి.



పక్కా ఇళ్లు..బాగున్నాయా...

● జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్‌యోజన, ఎన్టీఆర్ పట్టణ గృహ నిర్మాణ పథకాల కింద గత ఏడాది 12,500 ఇళ్లు మంజూరయ్యాయి. ఈ ఏడాది మరో 12,500 ఇస్తున్నారు.

? ఇవి అర్హులకు అందాయా.. వీటి నిర్మాణాలు, బిల్లులు చెల్లింపులు అయ్యాయా? చెల్లింపులు సరిగా లేవా? ఇంకా నిధులు అవసరమా? మోహమాటపడకుండా నిజాలు తెలపండి.



రుణం.. భారమా?



● స్వయం ఉపాధి కల్పనకు మార్గం సుగమం చేసేందుకు. ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేయిస్తున్నారు.

? రికవరీలు సరిగా చెల్లిస్తారన్న వారికే బ్యాంకర్లు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారా... బ్యాంకర్లు అంగీకరించిన లబ్ధిదారులకు జన్మభూమి కమిటీలు ఆమోద ముద్ర వేయకపోవడంతో సమస్యలు తలెత్తాయా.. లక్ష్యం చేరుకోకపోవడానికి కారణమేమిటి? యూనిట్లు గ్రౌండ్ ఎందుకు కాలేదు. అక్రమాలు చోటుచేసుకుంటున్నాయా? అర్హులకు అందుతున్నాయా? సమాచారమివ్వండి.



సంగీతం చెవులకే కాదు.. కనులకీ ఇంపుగా ఉండాలనుకునే రోజులు వచ్చేశాయి. ఒకప్పుడు స్పీకర్లు అంటే మ్యూజిక్ సిస్టమ్‌కు అనుసంధానించేవి మాత్రమే. ఇప్పుడు కంప్యూటర్‌కు, టీవీలకీ తగిలించేస్తున్నాం. తాజాగా మార్కెట్‌లోకి వస్తున్న స్పీకర్లకు సెల్‌ఫోన్‌ను సైతం అనుసంధానించి, సంగీతం వినే సౌకర్యమూ ఉంటోంది. స్పీకర్లు ఎంత బాగా పనిచేస్తున్నాయో చూసే రోజులు పోయాయి. నాణ్యమైన సౌండ్ ఇస్తున్నాయో లేదో చూసి సరిపెట్టుకోవడం లేదు. పనితీరు ఎంత బాగున్నా చూపులకీ ఇంపుగా ఉండాలంటోంది నవతరం. స్పీకర్లు టేబుల్ మీద పెట్టుకునే దీర్ఘచతురస్రాకార బాక్స్‌ల మాదరి ఉంటే ఏం అందం... ఇదీ వారి ఆలోచన. అందుకే స్పీకర్లు రూపు మార్చుకున్నాయి. యువత ఆలోచనలకు అనుగుణంగా రకరకాల రూపాల్లో వింటేజ్ డిజైనర్ స్పీకర్లు ప్రస్తుతం నగర మార్కెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. వాటి రూపాలకు కుర్రకారు ఫిదా అవుతున్నారు. నాణ్యత తీసిపోకుండా చుట్టూ ఉన్న వాతావరణాన్ని ఆహ్లాదభరితం చేసే స్పీకర్లను తమ వెంట ఉంచుకోవడానికి ఆరాటపడుతున్నారు.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్



పాటకు అందం

- సంగీతహోరు.. వీనుల విందు.. కంటికి ఇంపు..
- పాటల్ని కొత్తగా ఆస్వాదిస్తున్న నవతరం
- సౌండ్ బాక్స్ వైవిధ్య భరితం
- కుర్రకారు మనసు కొల్లగొట్టేస్తున్న డిజైనర్ స్పీకర్లు









కెపాసిటీ ఒకటే సరిపోదు

సాదారణంగా ఇంట్లో ఉండే స్థలాన్ని అనుసరించి స్పీకర్లను ఎంపిక చేసుకుంటాం. కాస్త విశాలమైన గది ఉంటే ఫ్లోర్ స్టాండింగ్ స్పీకర్లు... చిన్న గదే అయితే టేబుల్ మీదకు బుక్ షెల్ఫ్ స్పీకర్లు... గోడలకు తగిలించేద్దాం అంటే ఇన్‌వాల్ స్పీకర్లు ఇలా చాలా రకాలు ఉన్నాయి. ఒకప్పుడు స్పీకర్ల కెపాసిటీ ఎంత ఉంటే అంత గొప్ప. కానీ ప్రస్తుతం తయారీ దారుల దృష్టి డిజైనింగ్‌పై పడింది. స్పీకర్‌ను ఎంత అందంగా ఎంత కొత్తగా తయారు చేస్తే అంత సులువుగా మార్కెట్ చేసుకోవచ్చన్న ఫిలాసఫీ వారిది. దానికి తగ్గట్లే కుర్రకారు సైతం వాటి డిజైన్లకు ఫిదా అయిపోతున్నారు.

విభిన్న రూపాల్లో..

ప్రస్తుతం స్పీకర్లు ఫలానా రూపంలోనే ఉంటాయని చెప్పడం కష్టం. పెద్దపెద్ద భవనాలు, చిన్నచిన్న నివాసాలు, జంతువులు, వాహనాలు, క్రికెట్ బ్యాట్‌లు, రూబిక్ క్యూబ్‌లు, పుస్తకాలు, చెప్పులు... ఇలా ఏరకంగానైనా ఉండొచ్చు. అయితే వాటిలో రూబిక్ క్యూబ్ రూపంలో ఉన్న స్పీకర్లను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. దానిపై వివిధ రంగుల క్యూబ్‌లు ఉండటమే ప్రధాన ఆకర్షణ. ఇల్లు ఆకారంలో ఉండేవి... చెప్పుల రూపంలో ఉండేవి, పాత తరం టెలీఫోన్, రేడియో రూపంలో ఉండేవి... హాట్‌కేకుల్లా అమ్ముడవుతున్నాయి. పువ్వులు, జంతువులు, పక్షులు, మంచాలు, దిండ్లు వంటి మోడల్స్‌లోనూ స్పీకర్లు దొరుకుతున్నాయి.

నృత్యాలూ చేస్తాయి..

స్పీకర్లు వివిధ రూపాల్లో ఉండటమే అందం అనుకుంటే వాటికి మరికొన్ని అదనపు హంగులు సమకూర్చుతున్నారు. డాన్సింగ్ స్పీకర్లు, ఇప్పుడిప్పుడే మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నాయి. అలాంటిదే డాన్సింగ్ క్యాట్. పిల్లి బొమ్మలో స్పీకర్ ఉంటుంది. దానికి వైరు ద్వారా సెల్‌ఫోన్ అనుసంధానించి ఫోన్లో మ్యూజిక్ ప్లే చేస్తే పిల్లి పాడుతూ ఆడటం మొదలుపెడుతుంది. అదే తరహాలో డాన్సింగ్ డాగ్, డాన్సింగ్ పిగ్, డాన్సింగ్ టెడ్డీ, డాన్సింగ్ ర్యాబిట్ వంటివి చాలానే ఉన్నాయి. ఇంకా కొన్ని పక్షులు, పాములు కూడా డాన్స్ చేస్తున్నాయి. ఇదే విభాగంలో పాటలు పాడుతుంటే డాన్స్ చేసే లైట్లు వస్తున్నాయి. స్పీకర్లకే కొన్ని విద్యుద్దీపాలు ఉంటాయి. పాటలకి అనుగుణంగా ఇవి నాట్యాలు చేస్తాయి. మొత్తమ్మీద ప్రస్తుతం స్పీకర్ అన్న కాన్సెప్టే పూర్తిగా మారిపోయింది. పాడే పరికరం ఎంత అందంగా ఉంది అన్నది ముఖ్యం. ఇప్పటి స్పీకర్లు చెవులకి జలపాతహోరును వినిపించడమే కాదు కనువిందు చేస్తున్నాయి.



త్వరలో బందరు పండుగ

● 250 ఏళ్ల వేడుకలు ● జిల్లా అభివృద్ధే ధ్యేయం
● పోర్టు నిర్మాణం తథ్యం ● సమస్యలు పరిష్కారం కోసమే పల్లెనిద్ర
● కలెక్టర్ లక్ష్మీకాంతం ఇన్నర్‌వ్యూ....

(ఆంధ్రజ్యోతి- మచిలీపట్నం)

బందరు చరిత్ర తెలుసుకుంటే ఎంతో ఆశ్చర్యంగా వుంటుంది. రాష్ట్రంలో ఏ పట్టణానికి లేని సుదీర్ఘచరిత్ర జిల్లా కేంద్రమైన మచిలీపట్నంకు వుంది. కలెక్టరేట్‌లో వున్న వివరాలను బట్టి బందరుకు 250 ఏళ్ల చరిత్ర వున్నట్టు తెలుస్తోంది. ఈ చరిత్రను గౌరవించుకోవాలి. భావితరాలకు తెలియజెప్పాలి. అందుకోసం ఒక పెద్ద పండుగ నిర్వహించాలనే తలంపుతో వున్నాం. ఇందుకు గుర్తుగా కలెక్టరేట్‌లో ఒక స్టోన్ ఏర్పాటు చేసే ఆలోచన వుంది. చారిత్రక బందరులో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఎంతో మంది కలెక్టర్లు ఇక్కడ పనిచేశారు. చారిత్రక ఆనవాళ్ళుగా వున్న బందరు విశిష్టతను పరిరక్షించాల్సి ఉందని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం 'ఆంధ్రజ్యోతికి' పలు విశేషాలను వెల్లడించారు.

ఊహించని విధంగా జిల్లాకు వచ్చాను...

ఊహించని విధంగా జిల్లా కలెక్టర్‌గా వచ్చాను. ఐఏఎస్‌ల బదిలీల సమయంలో తొలుత రెండు జిల్లాల పేర్లు పరిశీలనకు వచ్చాయి. మూడవదిగా కృష్ణాజిల్లా ఖాయమైంది. ఇక్కడకు వచ్చాక జిల్లా విశిష్ఠత ఎంతో నచ్చింది. ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నాం. అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రజల సహకారం మెండుగా ఉంది. ప్రజలకు అమితమైన సేవ చేసే అవకాశం కలెక్టర్‌కే ఉంది. దానిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేస్తున్నాను.

రూపురేఖలు మారతాయి...

కృష్ణాజిల్లా రూపురేఖలు మార్చేవిధంగా అభివృద్ధి పనులు చేపడతాం. అన్ని రంగాలలోను జిల్లాను అగ్రగామిగా నిలుపుతాం. ఇప్పటికే ఆ దిశగా పయనిస్తున్నాం. అందరికి గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసి జిల్లాను పొగరహిత జిల్లాగా మార్చడం జరిగింది. అదేవిధంగా బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా చేయడంతో పాటు కల్తీ రహితం, అవినీతి రహితం, అనారోగ్య రహిత జిల్లాగా మార్చే విధంగా ప్రణాళికాబద్దంగా పనిచేస్తాం. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లాను రాష్ట్రంలోనే అగ్రభాగాన నిలుపుతాం.

పోర్టుపై అనుమానాలకు తావులేదు...

మచిలీపట్నమే కాకుండా జిల్లాతో పాటు రాష్ట్రాభివృద్ధికి బందరు పోర్టు ఎంతో అవసరం. పోర్టు నిర్మాణం పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఎట్టి పరిస్థితుల్లోను పోర్టు నిర్మాణం ఆగదు. ఎలాంటి అనుమానాలకు తావులేదు. పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములలో 3014 ఎకరాల ప్రభుత్వ, అసైన్డ్‌భూముల ప్రక్రియ పూర్తయింది. మిగిలిన 2282 ఎకరాల ప్రైవేటు పట్టాభూములకు భూసమీకరణ జరుగుతుంది. ఇప్పటికి 600 ఎకరాలకు రైతుల నుంచి అంగీకారం వచ్చింది. ఇంకో 600 ఎకరాలు ఇదేవిధంగా తీసుకుని మిగిలిన భూములకు అవసరమైతే భూసేకరణ చేపడతాం. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాం. సీఎం చంద్రబాబు పరిశీలనలో ఈ అంశం ఉంది.

ఒక్క సమస్య పరిష్కారం అయినా చాలు...

పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా ఒక్క సమస్య పరిష్కారమైనా చాలు. ఆ ఉద్దేశంతోనే పట్టుదలతో పల్లెనిద్ర చేపట్టాం. జిల్లాలో వంద మంది అధికారులున్నారు. ఒక్కో అధికారి ద్వారా తడవకు ఒక్క సమస్యతో 100 గ్రామాలలో వంద సమస్యలు పరిష్కారమైతే ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయి. ఆవిధంగా జిల్లాలో అన్ని గ్రామాలు సమస్యల నుంచి బయటపడటానికి ఆస్కారం ఉంటుంది. పల్లెనిద్ర ద్వారా ఆ ఫలితాలు కానవస్తున్నాయి.

చూస్తూ ఊరుకోను...

అక్రమాలు, అన్యాయాలను చూస్తూ ఊరుకునేది లేదు. నాలుగు నెలల కాలంలో జిల్లాలో విజిలెన్సుదాడులు ముమ్మరంగా చేశాం. కల్తీతో పాటు తూకాలలో తేడా, అక్రమ నిల్వలు, అధిక రేట్లు నివారణకు చర్యలు చేపట్టాం. 1.62 కోట్ల ఆహార అక్రమ నిల్వలు సీజ్ చేసి 303 కేసులు నమోదు చేశాం. మద్యం అక్రమ నిల్వలు, రవాణాను అరికట్టేందుకు చర్యలు చేపట్టాం. ఇందుకు సంబంధించి 1434 కేసులు నమోదు చేయగా, 823 మందిని అరెస్టు చేశాం. 616 మందుల షాపుల్లో ఔషద తనిఖీలు జరిగాయి. వాటిలో 238 షాపులకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశాం.

తూనికలు, కొలతలు, రేషన్‌షాపుల్లో అక్రమాలు, గ్యాస్ తూకాలు, కిరోసిన్ బ్లాక్ మార్కెట్, కూరగాయలు, పళ్ళ షాపులపై తనిఖీలు నిర్వహించాం. ఇందుకు సంబంధించి 3610 ఆహార తనిఖీలు జరగ్గా, అక్రమదారులపై చర్యలు తీసుకున్నాం. గుట్కా వ్యాపారం చేస్తున్న బందరుకు చెందిన జెల్లి కిషోర్‌ను ఆరు నెలల పాటు జిల్లా నుంచి బహిష్కరించాం.తప్పుడు విధానాలకుపాల్పడితే ఇలాంటి చర్యలే కొనసాగుతాయి.

దృఢ సంకల్పమే...

సాధనకు దృఢ సంకల్పమే మూలం. అదే మా కుటుంబ విశ్వాసం. మనిషి ఆధ్యాత్మికంగా బలంగా ఉంటే ఆశించిన పనులు సుసాధ్యమవుతాయి. జీవితంలో ఇలాంటివి ఎన్నో చవిచూశాను. నాతో పాటు నా కుటుంబ సభ్యులు ఎంతో ఆధ్యాత్మిక జీవితం గడుపుతారు. నా భార్య, పిల్లలు ఎంతో భక్తి భావంతో ఉంటారు. మా కుమార్తె భర్త ఇప్పటికే కలెక్టర్‌గా పనిచేస్తున్నారు. కుమారుడు ఐఏఎస్‌కు ప్రిపేర్ అవుతున్నాడు. తప్పకుండా కలెక్టర్ అవుతాడు.

మరువరాని అనుభూతిగా ఉపరాష్ట్రపతి స్వాగత కార్యక్రమం...

ఈనెల 26న జరిగిన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పౌరసన్మానం మరువరాని అనుభూతిని మిగిల్చింది. ఆయనకు స్వాగతం పలికిన తీరు అబ్బురపరిచింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఘనస్వాగత ఏర్పాట్లు జరిగాయి. గన్నవరం నుంచి అమరావతి వరకు 23 కి.మీ పొడవున అడుగడుగున విద్యార్థులు, ప్రజలు నిలుచుండి వెంకయ్యకు పూలాభిషేకం చేశారు. దీనికి అరుదైన గుర్తింపు లభించింది. గిన్నీస్‌బుక్ రికార్డుకు ప్రయత్నం జరుగుతోంది. ఈ సన్మానానికి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పులకించి పోయారు. ఆయన చెప్పిన ప్రత్యేక అభినందనలు జన్మలో మరువలేను.

తెలుగుకు వెలుగునిచ్చిన జిల్లా

● సీఎం చంద్రబాబునాయుడు ● ఘనంగా గిడుగు రామమూర్తిపంతులు జయంతి



ఈమని శివనాగిరెడ్డి, కోకా విమలకుమారి, జొన్నవిత్తులను సత్కరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

తెలుగుకు వెలుగునిచ్చింది కృష్ణాజిల్లా అని సీఎం చంద్రబాబునాయుడు కొనియాడారు. తెలుగుభాష వెలుగునకు కృషి చేసిన గిడుగు రామమూర్తి పంతులు జయంతి మంగళవారం తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ, తెలుగుభాషకు అనన్యసేవ చేసిన శ్రీకృష్ణదేవరాయలు కృష్ణాజిల్లా శ్రీకాకుళంలో ఆముక్త మాల్యదను రాశారన్నారు. కవిసామ్రాట్ విశ్వనాధ సత్యనారాయణ విజయవాడ వాసి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారికి అనన్య సామాన్యమైన గౌరవాన్ని తెచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి అఖిలప్రియ, ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్, జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, భాషాపరిరక్షణ సంస్థ అధ్యక్షుడు హరికృష్ణ, కలెక్టర్ లక్ష్మీకాంతం, మేయర్ శ్రీధర్, డిప్యూటీ మేయర్ గోగుల రమణ, మాజీ మేయర్ తాడి శకుంతల సాంస్కృతిక సంచాలకుడు డాక్టర్ డి.విజయభాస్కర్ పాల్గొన్నారు.

పలువురికి సత్కారం...

పలువురు భాషావేత్తలను సీఎం సత్కరించారు. గుంటూరు జిల్లాకు చెందిన రామ్‌మోహన్ రాయ్, డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి, సహజకవి దుబ్బలదాసు, వి. సింగారావు, విశాఖపట్నం జిల్లాకు చెందిన అచార్య చందు సుబ్బారావు రామతీర్థ,. ప్రకాశం జిల్లాకు చెందిన శంకరనారాయణ, నెల్లూరు జిల్లాకు చెందిన ఆర్.అనంతపద్మనాభరావు, కృష్ణాజిల్లాకు చెందిన విహారి, కోకా విమలకుమారి, చిత్తూరు జిల్లాకు చెందిన జి. దామోదరనాయుడు, పలమనేరు బాలాజీ, వి.ఆర్. రాసాని, మునిరత్నం నాయుడు తూర్పుగోదావరికి చెందిన మహదేవ మణి, డాక్టర్ గూటం స్వామి, పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన రామతీర్థం, రసరాజు, ఎం ఆర్‌వి సత్యనారాయణమూర్తి, హైదరాబాద్‌కు చెందిన తిరునగరి, చెన్నైకు చెందిన ద్రావిడదేశం కృష్ణారావు, శ్రీకాకుళంకు చెందిన వివి రామారావు నాయుడు, విజయనగరం జిల్లాకు చెందిన కృష్ణాజీ. మల్లిపురం జగదీష్, అనంతపురం జిల్లాకు చెందిన జూపల్లి ప్రేమ్‌చంద్, పిరమేష్‌నారాయణ, రాధేయ, కడప జిల్లాకు చెందిన డి.మస్తానమ్మ, వేంపల్లి షరీఫ్‌లను మెమెంటో, దుశ్శాలువలతో సత్కరించారు.

ధ్వనులతో పద్యపటిమ.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో జొన్నవిత్తు రామలింగేశ్వరరావు మృదంగం, మోర్సింగ్, తబల ధ్వనులను అనుకరిస్తూ పద్యపటిమను ప్రదర్శించారు. ఏనుగు,గుర్రాల పదఘట్టనలు, తిల్లానాకు అనుగుణంగా పద్యరచన ఆకట్టుకున్నాయి.

అవసరాల కన్యాకుమారికి సత్కారం

వయోలనిస్టు అవసరాల కన్యాకుమారి అమరావతి రాగాన్ని రూపొందించించారు. సీఎం సీడీలను ఆవిష్కరించి ఆమెను సత్కరించారు. గిడుగు రామ్మూర్తి పంతులు వారసులను సీఎం సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

పాడనా తెలుగుపాట పరవశమయేలా... అనే పాటకు తెలుగులో చక్కటి సంగీతంతో స్వాగత నృత్యాన్ని లేఖ్యభరిణి, లక్ష్మీవాత్సల్యలు సప్పా శివకుమార్ ఆధ్వర్యంలో ప్రదర్శన చేశారు. ప్రజానాట్య మండలి కళాకారుడు రాజేష్ నాయకత్వంలో కళకారులు తెలుగుభాషకు పట్టకడుతూ ఆడి పాడారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి: మంత్రి 'కామినేని'


కైకలూరు: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని వరహాపట్నంలో ప్రజా సమస్యలపై చర్చించారు. గత ఆరున్నర సంవత్సరాలుగా జీతాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, దీనిపై అనేక సార్లు విన్నవించుకున్న ఫలితం రాలేదని కలిదిండి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మంత్రి కామినేనికి విన్నవించారు. దీనిపై ఆయన స్పందిస్తూ సమస్యను ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో మౌలిక వసతులకు కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తున్నట్లు తెలిపారు. తాగునీరు, రహదారులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందచేసినట్లు తెలిపారు. చేపల రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముదునూరి సీతారామరాజు, రుద్రపాక డీసీ ఛైర్మన్ పాలచర్ల శ్రీనివాసచౌదరి, కలిదిండి ఏఎంసీ ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి, నంబూరి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

తాతయ్య కోసం.. ఓ యాప్



ఓ పదహారేళ్ల అమ్మాయి.. తన తాతయ్య కంటి సమస్యను చూడలేక .. దాని గురించి తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ సమస్యను పరిష్కరించే పనిలో భాగంగా పరిశోధన మొదలుపెట్టింది. ఎంతోమంది పేదవాళ్లు, వృద్ధులు 'డయాబెటిక్ రెటినోపతి'తో బాధపడుతున్నారని తెలుసుకుని బాధపడింది.ఆ వ్యాధిని నిర్ధారించేందుకు 'ఐ అగ్నోసిస్' (eyeagnosis) అనే ఓ యాప్‌ను కనిపెట్టింది. మీట్ అవర్ తెలుగమ్మాయి కావ్య కొప్పరపు.

క్లిక్ అండ్ ఫైండ్



కావ్య కొప్పరపు తన ఇంటర్ మొదటి సంవత్సరం(2016) పూర్తి చేసుకుని, వేసవి సెలవుల్లో తాతయ్య ఇంటికి వచ్చింది. వాళ్ల తాతయ్యకు 2013లో 'డయాబెటిక్ రెటినోపతి' ఉన్నట్లు తెలిసింది. 'ఈ వ్యాధి కారణంగా రెటినాలోని రక్తనాళాలు దెబ్బతింటాయి. అంతేకాదు ఆ వ్యాధి ముదిరితే పూర్తిగా చూపు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. తన తాతయ్యకు వచ్చిన జబ్బు గురించి కావ్య తెలుసుకోవడం మొదలుపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా 415 మిలియన్ ప్రజలు డయాబెటిస్‌తో బాధపడుతున్నారని, అందులో 25 శాతం మందికి 'రెటినోపతి' వచ్చే అవకాశం ఉందని తెలుసుకుంది. ఎక్కువమంది పేదలు, వృద్ధులే ఈ వ్యాధి బారినపడుతున్నారు. రెటినోపతి వచ్చిందో, రాలేదో తెలుసుకోవడానికి ఎంతో ఖర్చవుతుంది. ఆర్థిక సమస్యల కారణంగా చాలామంది ఈ వ్యాధి నిర్ధారించుకోలేక అంధులుగా మారుతున్నారనే విషయం కావ్యకు బోధపడింది. అందుకే 'ఐ అగ్నోసిస్' అనే యాప్‌ను రూపొందించింది. రెండు గంటల్లో నిర్ధారించే 'రెటినోపతి' వ్యాధిని ఈ యాప్ ఆధారంగా కేవలం కొన్ని నిమిషాల్లోనే చెప్పొచ్చు. త్రీడీ లెన్స్ కలిగిన 'ఐ అగ్నోసిస్' యాప్ కంటిని ఫొటో తీయడం ద్వారా 'రెటినోపతి' ఉందో, లేదో ఈజీగా తెలుసుకోవచ్చు. ఈ యాప్ తయారు చేయడంలో కావ్య తమ్ముడు నియంత్, క్లాస్‌మేట్ జాంగ్ సహకారం అందించారు. అమెరికాలోని న్యూయార్క్‌లో గత నెలలో జరిగిన 'ఓ రియాలిటీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కాన్ఫరెన్స్'లో ఈ ప్రాజెక్టు గురించి కావ్య వివరించింది.

పదహారేళ్ల కావ్య చక్కగా చదువుకుంటోంది. ప్రశాంతత కోసం పాటలు వింటుంది, తన ఆనందం కోసం పియానో ప్లే చేస్తుంది. ఇతరులకు సాయం చేయాలనే తపనతో ఓ స్వచ్ఛంద సంస్థను నడిపిస్తోంది. బాలికలు, స్త్రీలకు కంప్యూటర్ స్కిల్స్ పెంపొందించాలనే ఉద్దేశంతో 'గర్ల్స్ కంప్యూటింగ్ లీగ్' పేరుతో ఓ ఇన్‌స్టిట్యూట్‌ను ప్రారంభించింది. పేదపిల్లలకు 'కోడింగ్ వర్క్‌షాప్స్' కూడా నిర్వహిస్తోంది.



'నేను ఎంతో మంది కంటి డాక్టర్లు, నిపుణులతో పాటు పాథాలజిస్ట్లు, బయోకెమిస్ట్లు, ఎపిడెమియోలజిస్ట్లు, న్యూరో సైంటిస్ట్లను సంప్రదించాను. వారి సలహాలు, సూచనలు తీసుకున్నాను. గూగుల్‌లో కూడా ఎంతో శోధించాను. చివరగా అనుకున్నది సాధించాను. నాకెంతో సంతోషంగా ఉంది.'

- కావ్య

'కావ్య అద్భుతం చేసింది. తాను రూపొందించిన ఈ యాప్ ఎంతోమందికి ఉపయోగపడుతుంది. ఇప్పుడున్న నిర్ధారణ చికిత్సలన్నింటి కన్నా దీంతో వ్యయం చాలా తక్కువ అవుతుంది. ప్రాసెస్ కూడా చాలా తేలిక. ఎంతోమంది నిపుణులు చేయలేని పని ఈమె చేసి చూపించింది. కావ్యకు నా అభినందనలు.'

- హెజ్ మాన్సిక్ (అమెరికాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్‌లో విజువల్ డిసీజ్ ఎక్స్‌పర్ట్)

ఔనా!

నెమళ్లలో మగవాటిని 'పీకాక్', ఆడవాటిని 'పీహెన్', పిల్లను 'పీచిక్', గుంపును 'పార్టీ' అంటారు.



చెప్పగలరా?


జారులో ఉన్నా కానీ
పోరులో లేను
తీపిలో ఉన్నా కానీ
తాపిలో లేను
ప్రాయంలో ఉన్నా కానీ
ప్రాణంలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




అరటిపండ్లు సూర్యుని దిశగా పెరగటం వల్ల వంకరగా ఉంటాయట!

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా?: జాతీయం

జంతర్‌మంతర్: 1. రాజకీయం 2. అత్యున్నతం 3. అవినీతి 4. వర్తమానం

జంబ్లింగ్ వర్డ్స్: 1. BLOW/ BOWL 2. LORD 3. LAMP/PALM 4. TALL

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off, it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

నవ్వుల్ నవ్వుల్

డిశ్చార్జ్ అయి వెళ్లిపోతున్న పేషెంట్‌తో

డాక్టర్: ఇప్పుడు తేలిగ్గానే అనిపిస్తోందా?

రోగి: (పర్సు తడుముకుంటూ): హా... చాలా తేలిగ్గా అనిపిస్తోంది.

సూక్తి

పని చేసేటప్పుడు.. ఆలోచన పని మీదే ఉండాలి. ఫలితం మీద కాదు.

రంగులు వేయండి



పదాలు గుర్తించండి

shoe
duck
doll
globe
block
green

x	k	c	o	l	b
l	n	e	e	r	g
l	g	l	o	b	e
o	q	n	c	w	c
d	n	s	h	o	e
u	w	k	c	u	d

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. LDOR ▶ ....
3. ALPM ▶ ....
4. TLAL ▶ ....

జంతర్ మంతర్

1. రాయజకీ ▶ ....
2. అన్నతత్యు ▶ ....
3. నీఅతివి ▶ ....
4. నవమార్త ▶ ....

పించన్ల సొమ్ము స్వాహాపై ఆర్డీవో విచారణ

- 'ఆంధ్రజ్యోతి' కథనంపై స్పందించిన కలెక్టర్, విచారణకు ఆదేశం
- విచారణలో బయటపడుతున్న మరిన్ని అక్రమాలు
- మార్కెట్ షాపుల నిర్వాహకులు, పశువుల సంత నిర్వాహకుల ఫిర్యాదులు

తిరువూరు: తిరువూరు మునిసిపాలిటీలో పించన్ల సొమ్ము కైంకర్యంపై మంగళవారం ఆర్డీవో చేకూరి రంగయ్య విచారణ ప్రారంభించారు. సొమ్ము స్వాహాపై మంగళవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం స్పందించారు. కలెక్టర్ నేరుగా తిరువూరు మునిసిపల్ కమిషనర్ రఘుకుమార్‌తో మాట్లాడి నూజివీడు ఆర్డీవోను దర్యాప్తునకు ఆదేశించారు. దీంతో ఆర్డీవో చేకూరి రంగయ్య మునిసిపల్ కార్యాలయంలో విచారణ ప్రారంభించారు.

కార్యాలయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎ-1 సీటు బాధ్యతలు చూస్తున్న కామేషబాబును, పించన్లు పంపిణీ చేసిన ఐదుగురు సిబ్బందిని విచారించారు. పించను సొమ్ము బ్యాంక్ నుంచి కామేష్‌బాబు తెచ్చేవారని, కార్యాలయం నుంచి తాము సొమ్ము తీసుకొని లబ్ధిదారులకు పంపిణీ చేసేవారమని, మిగిలిన సొమ్ము అతడికి ఇచ్చి సొమ్ము ముట్టినట్లు రసీదులు తీసుకున్నామని పించన్లు పంపిణీ చేసిన సిబ్బంది తమ వద్ద ఉన్న రసీదులు ఆర్డీవోకు చూపించారు. తొలుత షరాబు బాధ్యతలు నిర్వహించిన మరో సీనియర్ అసిస్టెంట్ సురేష్ చెక్కు నగదుగా మార్చి తమకు ఇచ్చేవాడని కామేష్‌బాబు తెలపగా అన్ని చెక్కులు, రికార్డులు పరిశీలిస్తామని ఆర్డీవో అన్నారు. కాగా, తమ డిపాజిట్లు తిరిగి ఇవ్వలేదని స్థానిక కూరగాయల మార్కెట్ షాపుల నిర్వాహకులు ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. తాము కొన్ని సంవత్సరాలుగా షాపులు నిర్వహిస్తున్నామని, ప్రతిసారి మార్కెట్ వేలం సందర్భంలో చెల్లించిన డిపాజిట్ నగదు నేటికీ ఇవ్వలేదని చెప్పారు. పశువుల సంత నిర్వాహకులు ఫిర్యాదు చేస్తూ, తాము సంతకు సంబంధించి రూ.2 లక్షలు చెల్లిస్తే రూ.50 వేలకే రసీదు ఇచ్చారని, తాము ప్రశ్నిస్తే తరువాత పూర్తి రసీదు ఇస్తామని కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నరని వాపోయారు. అనంతరం ఆర్డీవో విలేఖరులతో మాట్లాడుతూ, 2015-2016 సంవత్సరంలో ఎన్టీఆర్ భరోసా పించన్ల నగదు స్వాహాపై పత్రికలో వచ్చిన కథనంపై కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తిస్థాయిలో దర్యాప్తు నిర్వహించి నివేదిక కలెక్టర్‌కు పంపుతామన్నారు. మునిసిపల్ కమిషనర్ జి.రఘుకుమార్, మేనేజర్ మనోజ ఆర్డీవోకు అవసరం అయిన రికార్డులు అందించారు.


మునిసిపల్ కార్యాలయంలో విచారణ చేస్తున్న ఆర్డీవో రంగయ్య

విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి

నందివాడ: రెండు వేర్వేరు సంఘటనల్లో ఇద్దరు వ్యక్తులు విద్యుదాఘాతంతో మృతిచెందారు. నందివాడ మండల పరిధిలోని రుద్రపాక గ్రామంలో విద్యాదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందాడు. శంకరపాడు గ్రామానికి చెందిన దోమతోటి ప్రభాకరరావు(55) బ్రతుకు తెరువు కోసం రుద్రపాక గ్రామంలో స్థిరపడ్డాడు. అతడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. గ్రామంలోని జయమంగళ కృష్ణారావు చెరువుపై వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం సాయంత్రం రోజు మాదిరిగానే పనికి వెళ్లిన ప్రభాకరరావు చెరువు కట్టపై ఉన్న జనరేటర్ పక్కకు వెళ్ళి స్టాండ్‌పై కూర్చున్నాడు. అప్పటికే విద్యుత్ వైర్లు తెగి స్టాండ్‌పై ఉండడంతో విద్యుదాఘాతంతో కుప్పకూలిపోయాడు. కొద్దిసేపటికి అక్కడే మరో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న బలే బాలాజి పడిపోయిన ప్రభాకరరావును చూశాడు. అప్పటికే ప్రభాకరరావు మృతిచెందాడు. చెరువు యజమాని కృష్ణారావుకు తెలుపగా ఆయన మృతుడి కుటుంబ సభ్యులకు తెలిపారు. గుడివాడ రూరల్ సీఐ జి.శ్రీనివాస్, ఇన్‌చార్జి ముదినేపల్లి ఎస్సై రాజేంద్రప్రసాద్ వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. గుడివాడ ఆసుపత్రిలో పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేశారు.


మృతిచెందిన ప్రభాకరరావు

తిరువూరు మండలంలో..

తిరువూరు: మండలంలోని కాకర్ల శివారు రామన్నపాలెంలో మంగళవారం విద్యుదాఘాతంకు గురై ఈలప్రోలు నాగులు(55) మృతి చెందాడు. ఇంటివద్ద బట్టలు ఆరబెట్టేందుకు తీగ కడుతుండగా సమీపంలో ఉన్న విద్యుత్ మీటరు నుంచి ఇంట్లోకి విద్యుత్ ప్రవహించే సర్వీస్‌వైర్ నాగులు చేతిలో ఉన్న తీగకు తగిలింది. విద్యుదాఘాతానికి గురైన నాగులు మృతి చెందాడు. అతడికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు.


మృతిచెందిన ఈలప్రోలు నాగులు

ఐదు ఇసుక లారీల పట్టివేత

చాట్రాయి: అమరావతి సమీపంలోని కస్టాల ర్యాంపు నుంచి తెలంగాణాకు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఐదు లారీలను చాట్రాయి మండలం చిన్నంపేట వద్ద సోమవారం రాత్రి విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కె.అబ్దుల్లా, ఎ.జి.బాలాజినాయక్ పట్టుకుని చాట్రాయి పోలీసులకు అప్పగించారు. కొన్నినెలల నుంచి చాట్రాయి మండలం మీదుగా తెలంగాణాకు రాత్రి సమయాల్లో ఇసుక అక్రమంగా రవాణా అవుతోంది. తెలంగాణాకు చెందిన కొందరు చెక్‌పోస్టులు తగలకుండా గ్రామాల మీదుగా ఇసుకను లారీల్లో తెలంగాణాకు తరలిస్తున్నారు. ఐదు నుంచి పది లారీలు 1, 2 కిలోమీటర్ల దూరంలో వెళుతుంటాయి. వీటికి ముందు ఒక సఫారీ వాహనంలో అక్రమార్కులు ప్రయాణిస్తూ లారీడ్రైవర్లకు సూచనలు చేస్తుంటారు. తెలంగాణాలో ఇసుకకు బాగా డిమాండ్ ఉంది. ఈ ఇసుక వ్యాపారంతో అక్రమార్కులు లక్షల్లో ఆర్జిస్తున్నారు. సమాచారం మేరకు విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ రవీంద్రబాబు ఆదేశాలు ఇవ్వడంతో వలపన్ని లారీలను పట్టుకున్నారు. చాట్రాయి పోలీసుస్టేషన్‌లో మంగళవారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌కె.అబ్దుల్లా, బాలాజినాయక్ విలేఖర్లతో మాట్లాడుతూ, ఇతర రాష్ట్రాలకు ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాల్టా, దొంగతనం కేసులు నమోదు చేసి శిక్షిస్తామన్నారు.


లారీలను పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

400 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

గంపలగూడెం: మండలంలోని గోసవీడు గ్రామంలో మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించి 400 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో అన్నే సుధాకర్ కూల్ డ్రింక్ షాపులో నిషేధిత గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు దాడి చేసి గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్టు

చల్లపల్లి: భార్యపై అనుమానంతో కొట్టి చంపిన భర్తను చల్లపల్లి పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక నారాయణరావునగర్‌కు చెందిన సజ్జా రమేష్ శుభకార్యాలకు డెకరేషన్ చేసుకుని జీవిస్తుంటాడు. అతనికి 15 సంవత్సరాల క్రితం పార్వతితో వివాహమైంది. భార్యపై అనుమానంతో తరచు గొడవపడుతూ వచ్చిన రమేష్ ఈనెల 24న రాత్రి పార్వతిని కొట్టి చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాడు. మృతురాలి తల్లి శీలం నాగులు ఫిర్యాదు మేరకు తొలుత అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు పోస్టుమార్టం నివేదిక ఆధారంగా హత్య కేసుగా మార్పుచేశారు. చల్లపల్లి సీఐ బి.జనార్ధన్, ఎస్సై దాడి చంద్రశేఖర్ నిందితుడు రమేష్‌ను సోమవారం రాత్రి అరెస్టు చేసి మంగళవారం కోర్టులో హాజరుపరిచారు.



నిందితుడితో చల్లపల్లి సీఐ జనార్ధన్, ఎస్సై దాడి చంద్రశేఖర్

గొలుసు చోరీలకు పాల్పడుతున్న ముగ్గురి అరెస్టు

నూజివీడు: గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను నూజివీడు పట్టణ పోలీసులు మంగళవారం అరెస్టు చేసినట్లు నూజివీడు డీఎస్పీ వి.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం ఆయన పట్టణ పోలీసు స్టేషన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ, చాట్రాయి మండలం చిత్తపూరుకు చెందిన పామర్తి సురేష్ మైనర్లు అయిన నూజివీడు వెలమపేటకు చెందిన యువకుడు, చిత్తపూరు గ్రామానికి చెందిన యువకుడిని చేరదీసి నూజివీడు పట్టణంలో గొలుసు దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. ఈ నెల 3న బంగినపల్లితోటలో సెయింట్ ఆన్స్ పాఠశాల ఎదురుగా వి.మెర్సీరాణి మెడలోని చైన్‌ను బైక్‌పై వచ్చిన సురేష్, యువకుడు తెంచుకువెళ్ళారని, కుమ్మరిపేటలోని బాలసదనం హాస్టల్ దగ్గర్లో ఆవులనాగమణి మెడలోని నాలుగు కాసుల గొలుసును వీరు దొంగిలించారన్నారు. అదేవిధంగా వీరు ముగ్గురు కలిసి ఈనెల 19న అమ్మవారి తోటలోని తుమ్మలవారివీధిలో నడిచివెళుతున్న వాడపల్లి శేషకుమారి మెడలోని నాలుగున్నర కాసుల నానుతాడును దొంగిలించారన్నారు. దీనిపై పట్టణ పోలీసులు విచారణ చేపట్టి స్థానిక బాలాజి జ్యూయలర్స్ షాపు వద్ద గొలుసులను తాకట్టుపెట్టడానికి వచ్చిన ముగ్గురినీ ఎస్సై వెంకట్‌కుమార్ అరెస్టు చేశారన్నారు. అదేవిధంగా హనుమాన్‌జంక్షన్‌లో సైతం వరుస దొంగతనాలు జరుగుతున్నాయని, ఇటీవలే సీసీ ఫుటేజ్‌లలో దొంగల వాహనాన్ని గుర్తించామని, త్వరలో వారిని అదుపులోకి తీసుకుంటామని డీఎస్పీ పేర్కొన్నారు. నూజివీడు సీఐ రామ్‌కుమార్, ఎస్సై వెంకట్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


పట్టుబడిన నిందితులతో డీఎస్పీ శ్రీనివాసరావు, సిబ్బంది

గాయాలతో చికిత్స పొందుతూ యువకుడి మృతి

రాజవరం - గంపలగూడెం: రోడ్డుప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్సపొందుతూ మంగళవారం మృతి చెందాడు.

కల్లూరు మండలం కోరుకొండ గ్రామానికి చెందిన నరేష్ అనే యువకుడు బైక్‌పై వస్తూ రాజవరం గ్రామంలో గేదెలను తప్పించబోయి బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన అతడిని హైదరాబాద్ చిలకలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివరామకృష్ణ తెలిపారు.

విద్యుత్ మోటార్లలో రాగితీగె చోరీ

జగ్గయ్యపేటరూరల్: వ్యవసాయ భూములలో ఏర్పాటు చేసుకున్న మోటార్లలో రాగితీగ చోరీ అవుతుండటంతో రైతులు బేజారెత్తుతున్నారు. మండలంలోని చిల్లకల్లులో ధర్మవరప్పాడు తండాతో పాటు పలు గ్రామాల్లో ఇటీవల విద్యుత్ మోటార్లలోని రాగితీగను తస్కరిస్తున్నారు. మంగళవారం చిల్లకల్లుకు చెందిన తోటకూర కొమరయ్య పొలంలోని మోటార్‌ను ధ్వంసం చేసి రాగి తీగను ఎత్తుకుపోయారు. మరో మోటార్ విప్పితీసేందుకు అనువుగా లేకపోవడంతో వదిలేసి వెళ్లారు. దీనిపై చిల్లకల్లు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.


దొంగలు పగులగొట్టిన విద్యుత్ మోటారు

బెల్టుషాపు నిర్వాహకుడి అరెస్టు

గుడివాడ రూరల్: మండలంలోని కల్వపూడి అగ్రహారం గ్రామానికి చెందిన వరిగంజి శ్రీనివాసరావు బెల్టుషాపు నిర్వహిస్తుండగా అరెస్టు చేశామని ఏఎస్సై దుర్గాప్రసాద్ మంగళవారం తెలిపారు. అతడి నుంచి 9 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు చెప్పారు.

‘భిన్న పరీక్ష’ నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది.
ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.
ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..
1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..
టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.
టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి
సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు
సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు
సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్
సి) థయామిన్ డి) రైబోఫ్లేవిన్
సమాధానం: **ఎ**



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) థాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం
సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు
సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్
సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం
సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు
సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి
బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి
డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్
సి) అబుల్ ఫజిల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నొయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 67
ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు**: 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు
ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
చిరునామా: Section in Charge(HR - II), Ce ntre for Development of Advanced Comp uting(CDAC), Academic Block, B - 30, Institutional Area, Sector - 62, Noida - 201307
వెబ్‌సైట్: http://cdac.in/

ఎస్ఎస్‌సి ఎస్ఆర్

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ (ఎస్ఎస్‌సి ఎస్ఆర్) - కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 66
టెక్నికల్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 3
అర్హత: డిప్లొమా (హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 30 ఏళ్లు మించరాదు.
వర్క్‌షాప్ సూపరింటెండెంట్ **ఖాళీలు:** 1
అర్హత: బిఇ/ బిటెక్ (మెకానికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.
సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజ నీరింగ్)/ డిప్లొమా(హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్ టైల్ టెక్నాలజీ/ హ్యాండ్లూమ్ & టెక్స్‌టైల్ టెక్నాలజీ) ఉత్తీర్ణతతోపాటు అనుభవం కూడా ఉండాలి
వయసు: 30 ఏళ్లు మించరాదు.
మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 34
అర్హత: 10వ తరగతి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
లేడీ మెడికల్ అటెండెంట్ **ఖాళీలు:** 15
అర్హత: 10వ తరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
కన్జర్వేషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 2
అర్హతం: 10వ తరగతితోపాటు డిప్లొమా(సివిల్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ ఖాళీలు: 9
అర్హత: 10వ తరగతితోపాటు ఐటిఐ సర్టిఫికెట్ (సివిల్ ఇంజనీరింగ్) ఉండాలి
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎవల్యూషన్ అసిస్టెంట్ **ఖాళీలు:** 1
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ (స్టాటిస్టిక్స్/ మేథమెటిక్స్/ ఎకనామిక్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 24
దరఖాస్తు హార్డు కాపీ పంపేందుకు చివరి తేదీ: అక్టోబరు 4
వెబ్‌సైట్: www.sscsr.gov.in

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనపుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

మూడేళ్లుగా పూర్తికాని బాలసదనం భవన నిర్మాణం

అద్దె భవనంలో అనాథ బాలికల అవస్థలు



పోర్టు రోడ్డులో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన భవనాలు



నోబుల్ కాలనీలో అద్దె భవనంలో కొనసాగుతున్న బాలసదనం

మచిలీపట్నం-టౌన్: మూడేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభమైన బాలసదనం భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో అద్దె భవనంలో ఏర్పాటు చేసిన సదనంలో అనాథ బాలికలు అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని పోర్టురోడ్డులో దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం అనాథ బాలికలకు నిర్మించిన బాలసదనం భవనం శిథిలమైంది. 1977లో వచ్చిన పెను ఉప్పెనలో తల్లిదండ్రులను కోల్పోయిన బాలికలకు అప్పటి విద్యాశాఖ మంత్రి దివంగత మండలి వెంకట కృష్ణారావు ఈ బాలసదనాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి వేలాది మంది అనాథ బాలికలు ఇక్కడ ఆశ్రయం పొందుతూ వస్తున్నారు. ఈ బాలసదనాన్ని మహిళా శిశు సంక్షేమశాఖ నిర్వహిస్తోంది. ఈ కేంద్రంలోని బాలికలు దగ్గరలోని ప్రభుత్వ రాంజీ హైస్కూల్‌లో చదువుకునే వారు. ఈ భవనం శిథిలం కావడంతో మూడేళ్ల క్రితం అక్కడే కొత్తగా భవన నిర్మాణం చేపట్టారు. అప్పటి నుంచి మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు బాలసదనాన్ని స్థానిక నోబుల్ కాలనీలోని ఒక పాత భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ సదనంలో ప్రస్తుతం వివిధ ప్రాంతాలకు చెందిన 38 మంది బాలికలు ఉన్నారు. ఈ కేంద్ర నిర్వహణకు ఒక సూపరింటెండెంట్, ఒక వార్డెన్, ఒక ఆయా, ఒకసేవిక, ఒక హెల్పర్ ఉన్నారు. ఇక్కడ వసతులు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కేంద్రంపై పర్యవేక్షణ కొరవడింది. సంబంధిత అధికారులు శ్రద్ధ వహించి నూతన భవన నిర్మాణాలు పూర్తిచేసి అనాథ బాలికలకు మెరుగైన వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.



భోజనం చేస్తున్న బాలికలు



రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణసింగ్

మెరుగైన హెల్త్‌కార్డులు ఇవ్వాలి

మచిలీపట్నం - టౌన్: రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లోనూ ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా హెల్త్ కార్డులను ఇవ్వాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి. సత్యనారాయణసింగ్ డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు సక్రమంగా ఉపయోగపడటం లేదన్నారు. చికిత్స చేయించుకుంటే బిల్లులు శాఖలకు సమర్పించకుండా ప్రభుత్వమే ఆసుపత్రుల్లో కౌంటర్లు ఏర్పాటు చేయాలని, డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పి.వి.మురళీకృష్ణ, బి.వి.నరసింహారావు, రాజేంద్రప్రసాద్, ప్రమీలా, కె.వి.రమణరావు తదితరులు మాట్లాడారు.

జడ్పీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

మచిలీపట్నం-రూరల్: గ్రామాల్లోని విద్యార్థులకు తెలుగుభాషలోని మాధుర్యాన్ని తెలియజేద్దామని తుమ్మలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.యోషన్ అన్నారు. మంగళవారం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు పండితుడు ఎన్.ప్రేమ్‌కుమార్, పులిగడ్డ వెంకటేశ్వరరావు, లింగం మురళీమోహన్ తదితరులు మాట్లాడారు.



కలెక్టరేట్ వద్ద దీక్ష చేస్తున్న ఎస్టీయూ నాయకులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఎస్టీయూ నిరసన దీక్ష

మచిలీపట్నం-టౌన్: ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కలెక్టరేట్ వద్ద మంగళవారం ఎస్టీయూ నాయకులు నిరసన దీక్ష నిర్వహించారు. ఎస్టీయూ నాయకుడు ఎ.నీలకంఠయ్య మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల రిటైర్ అయిన ఉద్యోగులు కొందరు నెలకు కేవలం రూ.500 పెన్షన్ తీసుకుంటారన్నారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాతవిధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు రిటైర్ అయిన తరువాత గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఈ ఆందోళనలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్, డి.చంద్రశేఖర్, ఎం.గౌరీప్రసాద్, ఎం.వి.ఎస్.ఎన్.ప్రసాద్, వై.జి.ఎల్.సరోజనిదేవి, డి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళిత జేఏసీ నాయకుల నిరాహార దీక్ష

మచిలీపట్నం-టౌన్: మంత్రి ఆదినారాయణ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కలెక్టరేట్ వద్ద దళిత జేఏసీ నాయకులు రెండో రోజు మంగళవారం నిరాహార దీక్ష కొనసాగించారు. శిబిరాన్ని మారుమూడి విక్టర్ ప్రసాద్ ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ కొక్కిలిగడ్డ శరత్‌కుమార్, కె.చంద్రశేఖర్, ఎన్.కుమారి, బేతపూడి రవి, బాబురావు, మద్దాలి పాండు, వి.నరేంద్రబాబు, ముత్యాలరాజు, ప్రసాద్, గణేష్, కె.సుబ్రమణ్యం, బి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. శిబిరాన్ని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి కర్రా సునీల్‌కుమార్, కృష్ణకుమార్, సాల్మన్ రాజు, నానిబాబు, చక్రపాణి తదితరులు సందర్శించారు.



రిలే దీక్షలు చేస్తున్న దళిత జేఏసీ నాయకులు

తెలుగు భాష మాధుర్యాన్ని అందరికీ పంచుదాం

మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం - కల్చరల్: తెలుగు భాష మాధుర్యాన్ని అందరికీ పంచుదామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పిలుపు నిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బాబా ప్రసాద్ పాల్గొని గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిటైర్డ్ ప్రొఫెసర్ డా.మాదిరాజు రామలింగేశ్వరరావు మాట్లాడుతూ, నేటి సాహిత్యంలో వ్యావహారిక భాష చోటు చేసుకునేందుకు గిడుగు చేసిన సేవలే కారణమన్నారు. విశ్రాంత అధ్యాపకుడు స్వర్ణరాజ హనుమంతరావు మాట్లాడుతూ, తెలుగు భాష అజంత భాష అని, ఈ భాషలోని మాధుర్యాన్ని అందరికీ తెలియజేద్దామన్నారు. కవయిత్రి గుడిపూడి రాధికారాణి మాట్లాడుతూ, ప్రజల వాడుకలోని పదాలతో రచనలు చేస్తే సాహిత్యం మరింత ప్రజల వద్దకు చేరుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కృష్ణారావు, ఉప కార్యదర్శి నగేష్ తదితరులు ప్రసంగించారు. తెలుగు భాష రచనలపై జరిగిన పోటీల్లో గెలుపొందిన దుర్గా, దేవేంద్రకుమార్, రాగసుధకు బహుమతులు అందజేశారు. రామలింగేశ్వరరావు, హనుమంతరావు, రాధికారాణిని సత్కరించారు.

భవిష్య స్కూల్లో..

మాచవరం భవిష్య టెక్నో స్కూల్‌లో తెలుగుభాష దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. చిన్నారుల అష్టావధాన కార్యక్రమం అలరించింది. కరస్పాండెంట్ మిరియాల రమేష్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నోబుల్ కళాశాలలో..

నోబుల్ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవాలు జరిగాయి. ఏటూరు సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల తెలుగుశాఖాధిపతి డా.కొండ రవి తెలుగు భాషలోని పదజాలం ప్రత్యేకతను వివరించారు. ప్రిన్సిపల్ డా.పి.వి.అనిల, తెలుగు శాఖ అధ్యక్షుడు దాసరి చార్లెస్, జె.ఎన్.జె.రాజ్ మేరీ ధ్వజాంబరి, లేడీయాంప్థిల్ కళాశాల తలశిల దామోదర్ తదితరులు ప్రసంగించారు.



డాక్టర్ మాదిరాజు రామలింగేశ్వరరావు, గుడిపూడి రాధికారాణి, స్వర్ణరాజు హనుమంతరావును సత్కరిస్తున్న బాబా ప్రసాద్

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

మచిలీపట్నం-టౌన్: పట్టణంలోని పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని 35వ వార్డు కౌన్సిలర్ మోటమర్రి శ్రీదేవి అన్నారు. వార్డులో మంగళవారం ఆమె పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ శ్రీదేవి

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	97, 105, 116
చికెన్ విత్ స్కిన్	186
చికెన్ స్కిన్‌లెస్	196

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్ (రూ.లలో)

ఫారం ధర	90
రిటైల్ ధర	105
చికెన్ విత్ స్కిన్	147
చికెన్ స్కిన్‌లెస్	173

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,06,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.28,500
వెండి (కిలో)	రూ41,300
వెండి (10 గ్రా)	రూ.413

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

గ్రంథాలయ స్వర్ణోత్సవాల పోటీలు త్వరలో

మచిలీపట్నం టౌన్ : గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించి 50 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జిల్లాలో సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వేరు వేరుగా వివిధ పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకుగాను జిల్లా గ్రంథాలయ సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా పాఠశాల, మండల స్థాయి, జిల్లా స్థాయిలో టీచర్లకు, విద్యార్థులకు పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థులను మూడు కేటగిరీల్లో విభజించారు. నాలుగు, ఐదు తరగతుల విద్యార్థులను సబ్ జూనియర్లుగాను, 6,7 తరగతుల విద్యార్థులను జూనియర్లుగాను, 8.9.10 తరగతుల విద్యార్థులను సీనియర్లుగాను పరిగణించారు. వీరికి అక్టోబరు 10న పాఠశాల స్థాయి, 13న మండలస్థాయి, 27న జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహిస్తారు. నవంబరు 11,12 తేదీల్లో రాష్ట్ర స్థాయిల్లో పోటీలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారు. సబ్ జూనియర్లకు, కథలు చెప్పడం, చిత్రలేఖనం, నాటికలు, పాటలు, పద్యపఠనం, ఏకపాత్రాభినయం, మైనింగ్‌పై పోటీలు నిర్వహిస్తారు. జూనియర్లకు నీతి కథలు, స్వాతంత్ర్య సమరయోధుల జీవితాలు, నాకల, వేమన, బద్దెన, చిన్నయ సూరి, వంటి కవులపై వ్యాసాలు, వక్తృత్వ పోటీలు నిర్వహించనున్నారు. ప్రధానోపాధ్యాయులకు , స్కూల్ అసిస్టెంట్లకు, సెంకడరీగ్రేడ్ టీచర్లకు, వేరువేరుగా పోటీలు నిర్వహించనున్నారు. కవిత్వం, ప్రాజెక్టులు, షార్ట్ ఫిలిమ్స్, పుస్తక సమీక్షలు ,సృజనాత్మకత, పరిశోధన పత్రాలు విద్యాభివృద్ధికి సలహాలు, డిజిటల్ రికార్డింగ్ అంశాలు, వ్యాసాలు, తదితర అంశాలపై పోటీలు నిర్వహించనున్నారు. ఇందుకుగాను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కృష్ణారావు వివిధ పాఠశాలకు సమాచారం పంపుతున్నారు. ముందుగా పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించాలని సూచనలు ఇచ్చారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు.

క్రీడల్లో అరవింద విద్యార్థుల ప్రతిభ



విజేతలైన విద్యార్థులతో హెచ్‌ఎం

పామర్రు : ఆటల పోటీల్లో అడ్డాడలోని శ్రీ అరవింద ఇంటెగ్రల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ ప్రదర్శించారు. నరసరావుపేట శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో జరిగిన దక్షిణ మధ్య క్షేత్ర స్థాయి (ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక)లో జరిగిన కబడ్డీ, చెస్ పోటీల్లో బాలికల కబడ్డీలో, బాలుర 17 ఏళ్ల లోపు విభాగం చెస్‌లో సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. కబడ్డీ టీమ్ కెప్టెన్ వి. శ్రీవాణి, చెస్ కెప్టెన్ జి. ధనుష్‌లను అభినందించారు. చెస్‌లో విశేష ప్రతిభ ప్రదర్శించిన జి. ధనుష్, జి. సోహిత్‌రామ్‌లు సెప్టెంబర్‌లో జాతీయ స్థాయిలో హర్యానాలోని కురుక్షేత్రలో జరిగే పోటీల్లో పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు పదులపర్తి సూర్యనారాయణమూర్తి, పీఈటీ వెంకటేశ్వరరావులు తెలిపారు.

క్రీడలతో కీర్తి ప్రతిష్టలు

గుడివాడలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ధ్యాన్‌చంద్‌కు నివాళులర్పిస్తున్న స్టేడియం కమిటీ నాయకులు

గుడివాడ (రాజేంద్రనగర్) : క్రీడల ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కీర్తి ప్రతిష్టలు సంపాదించుకోవచ్చని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ధ్యాన్‌చంద్ మెమోరియల్ జాతీయ క్రీడా దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యంపై అవగాహన సదస్సు నిర్వహించగా ముఖ్యవక్త ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు మాట్లాడుతూ జర్మనీలో 1936లో జరిగిన ఒలింపిక్స్ సందర్భంగా హిట్లర్ ధ్యాన్‌చంద్ క్రీడానైపుణ్యాన్ని చూసి అతనికి జర్మనీ మిలటరీలో అవకాశం కల్పించగా దానిని వ్యతిరేకించి మన దేశానికి తిరిగి వచ్చిన మంచి వ్యక్తి ధ్యాన్‌చంద్ అన్నారు. దేశంలో మంచి క్రీడాకారుడిగా ఎదిగి పద్మ విభూషణ్ బిరుదు సొంతం చేసుకున్నారు. క్రీడాకారులకు సరైన పౌష్టికాహారం అవసరమని, క్రీడలతోపాటు విభిన్న రకాల పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతంగా ఎదగాలన్నారు. ఎన్టీఆర్ స్టేడియం ద్వారా జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు పిన్నమనేని సాంబశివరావు, సంయుక్త కార్యదర్శి నర్రా రత్నశేఖర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, దొప్పలపూడి రవికుమార్, కిలారపు రంగ ప్రసాద్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, బొగ్గరపు తిరుపతయ్య, లైఫ్ మెంబర్ లంకదాసరి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారులకు సన్మానం

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని గుడివాడకు చెందిన జాతీయ క్రీడాకారులు పివిల్సన్‌బాబు(కరాటే), గోవాడ స్వాతి(టెన్నికాయిట్), జుజ్జవరపు నిఖిత(టెన్నికాయిట్), కె.శిరోమణి(వెయిట్‌లిఫ్టింగ్), జి.పాల్ ప్రశాంత్(స్కేటింగ్), పి.ఫణికుమార్(టెన్నికాయిట్), బి.విజయకుమార్ (టెన్నికాయిట్), జి.సత్యనారాయణ (పవర్‌లిఫ్టింగ్), ఎండి.నిషాద్(వెయిట్‌లిఫ్టింగ్), ఎం.చైతన్య(పవర్‌లిఫ్టింగ్), ఎం.వెంకట్ (బాడిబిల్డింగ్)లను గంగాధరపురం జడ్పీ పాఠశాల పీడీ పొట్లూరి చంద్రశేఖర్‌ను ఘనంగా సత్కరించారు.



జాతీయ క్రీడాకారులను సన్మానిస్తున్న స్టేడియం కమిటీ



బస్తాలకు పురుగులు

గదుల్లో నిల్వ ఉంచిన మినుము బస్తాలు

మినుము రైతు విలవిల!

● మద్దతు ధరలేక గదుల్లోనే నిల్వలు ● నైరాశ్యంలో కౌలు రైతులు

నాగాయలంక : మద్దతు ధరలేక మినుముకు రైతులు విలవిల్లాతున్నాడు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు మంచి ధర వస్తుందని ఎదురుచూసిన రైతులకు నిరాశే మిగులుతోంది. గతేడాది ఎకరాకు నాలుగు నుంచి ఐదు బస్తాల మినుము దిగుబడి వచ్చింది. క్వింటా ధర రూ.15వేలు పలకటంతో రైతులు ఆర్థికంగా లబ్ధిపొందారు. ఈ ఏడాది కూడా అదే ధర ఉంటుందని ఆశించి మండలంలోని రబీ పంటగా మినుమును ఎక్కువగా సాగు చేశారు. అయితే మొలక దశలో మాడు తెగుళ్ళు రావటంతో దిగుబడులు గణనీయంగా తగ్గాయి. గతేడాది ధరను ఆశించి పంటను కాపాడుకునేందుకు ఎక్కువగా పెట్టుబడి పెట్టారు. దిగుబడి తగ్గటంతోపాటు మార్కెట్‌లో ధర లేక ఆర్థికంగా రైతులు నష్టపోయారు.

గదుల్లోనే మినుము నిల్వలు..

ధర ఎప్పటికైనా పెరుగుతుందని మినుము రైతులు ఆశగా ఎదురుచూశారు. ఈ ఏడాది ప్రారంభంలోనే ఏడు వేల నుంచి ఐదువేలకు తగ్గిపోవటంతో నిరాశ చెంది గదుల్లోనే మినుము బస్తాలు నిల్వ చేశారు.

కేంద్ర ప్రభుత్వ విధానాల వల్లే..

కేంద్ర ప్రభుత్వం మినుములు, కంది పొరుగు దేశమైన బర్మా నుంచి ఎక్కువగా దిగుబడి చేసుకోవటంతో ధరలు అనూహ్యంగా పడిపోయాయని రైతులు ఆరోపిస్తున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకున్న మినుము, కందులు గోదాములకు చేరేసరికి రూ.15వేలు ఖర్చవుతుందని, మన రైతులు పండించిన మినుముకు మద్దతు ధర ఇవ్వకుండా ఇతర దేశాల మినుమును దిగుమతి చేసుకోవటాన్ని రైతులు తప్పు పడుతున్నారు.

కౌలు రైతుల ఆవేదన!

కౌలు రైతులు రెండో పంట మీదే ఎక్కువగా ఆశలు పెట్టుకుంటారు. ఖరీఫ్‌లో పండిన వరి దిగుబడి కౌలుకు ఖర్చులకు పోగా, రబీలో వేసిన మినుము దిగుబడి తమకు లాభాలు చేకూర్చుతుందని ఆశిస్తారు. ఈ ఏడాది మినుము దిగుబడులు తగ్గిపోవటంతోపాటు మార్కెట్‌లో రూ.5వేలు మాత్రమే ధర ఉండటంతో చిన్న, సన్నకారు రైతులు, కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పనిచేస్తోన్న మినుము రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ఇళ్లలోనే మినుము నిల్వలు..

- సనకా శేషు, రైతు



ఈ ఏడాది మినుముకు మాడు తెగులు రాగా నివారణకు అధిక పెట్టుబడి పెట్టాం. ఎకరాకు రెండు బస్తాలు దిగుబడి వచ్చింది. మార్కెట్‌లో ఆశించిన ధర లేకపోవటంతో మినుమును గదుల్లో నిల్వ ఉంచాం. వాటిని క్రిమికీటకాలు ఆశించాయి. అమ్మటానికి మనసొప్పటం లేదు.

దిగుబడి పెరగడంతోనే ధర తగ్గింది

- ఎ.రామసుబ్బారెడ్డి, ఏవో

ఈ ఏడాది మినుముకు ధర ఉంటుందని అందరూ మినుము పంటనే వేశారు. దిగుబడులు పెరగటంతో ధరలు తగ్గాయి. మినుములను పురుగులు ఆశించకముందే వచ్చిన ధరకు విక్రయాలు జరపాలని రైతులను కోరా.

కనుమరుగవుతున్న..
నూజివీడు మామిడి!

రావిచర్లలో నరికివేస్తున్న మామిడితోటలు



● వేరుకుళ్లు తెగులుతో ఎండిపోతున్న చెట్లు
● కోలుకోని స్థితిలో రైతులు
● ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు

నూజివీడు రూరల్ : నూజివీడు మామిడికి ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉంది. పండ్లలో రారాజు, మధుర ఫలం నూజివీడు మామిడి నేడు కనుమరుగయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. వాతావరణంలో మార్పులు, రసాయనిక ఎరువుల వినియోగం, వర్షాభావ పరిస్థితులు మామిడి రైతులను కోలుకోని దెబ్బతీస్తున్నాయి. నూజివీడు డివిజన్ పరిధిలో సుమారు 65వేల హెక్టార్లలో మామిడి సాగవుతోంది. నేడు నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా తెగుళ్ళ, ఇతర వాతావరణ పరిస్థితుల వల్ల రైతులు అధికంగా నష్టపోతున్నారు. దీంతో సుమారు 12వేల హెకార్లలో సాగవుతున్న మామిడి రానురాను కనుమరుగయ్యే పరిస్థితి నెలకొంది. నష్టాలకు తోడు మామిడిలో వేరుకుళ్ల తెగుళ్ల సోకి పెద్దపెద్ద చెట్లు సైతం ఎండిపోతున్నాయి. మండలంలోని సిద్ధార్థనగర్, వెంకటాయపాలెం, రావిచర్ల, బోర్వంచ, దిగవల్లి తదితర ప్రాంతాల్లో మామిడితోటల్లో చెట్లు అర్థాంతరంగా ఎండిపోవడంతో చేసేదేమీలేక రైతులు వాటిని తొలగించి ప్రత్యామ్నాయ పంటలవైపు మొగ్గు చూపుతున్నారు. నూజివీడు డివిజన్‌పరిధిలో ఇప్పటికే సగానికి పైగా మామిడి తోటలు కనుమరుగవడంతో పాటు ఇతర ప్రత్యామ్నాయ పంటలకు అంతర్‌పంటలకు ఆ భూములు నిలయాలుగా మారుతున్నాయి. వర్షాకాలం అయినప్పటికీ మామిడిచెట్లు ఎండిపోవడంతో ఇలా చేయాల్సి వస్తున్నదని రైతులు వాపోతున్నారు. ఎన్నో ఏళ్లుగా మామిడి సాగునే నమ్ముకున్న రైతులకు రానురాను నష్టాలే మిగలడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నట్టు రైతులు పేర్కొంటున్నారు. నూజివీడులో మామిడి పరిశోధనా కేంద్రంవున్నా అది రైతులకు ఏ మాత్రం సహకరించకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొంటున్నాయని రైతులు వాపోతున్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నూజివీడు మామిడిని రక్షించుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే రానున్న రోజుల్లో నూజివీడు మామిడి కనుమరుగై పుస్తకాల్లో తప్ప మరెక్కడా చూసే పరిస్థితులు ఉండవని నూజివీడు ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


ఎండిపోయిన మామిడిచెట్టు

జిల్లాలో రూ.18 కోట్ల కౌలు రుణాలు

● ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు


సమావేశంలో ప్రసంగిస్తున్న వెంకటేశ్వరరావు వేదికపై ఉప్పులేటి కల్పన తదితరులు

మొవ్వ (కూచిపూడి): కౌలురైతుకు రుణాలిచ్చి ఆదుకోవాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఈ ఏడాది జిల్లాలో రూ.18 కోట్లు కేడీసీసీ బ్యాంక్ కౌలు రైతులకు రుణాలు అందించినట్టు ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మొవ్వ వేణుగోపాలస్వామి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతుల డివిడెంట్ పంపిణీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సన్న, చిన్నకారు రైతులను ఆదుకునే కేడీసీసీ బ్యాంక్ నూటికి 89శాతం మేర రైతు రుణాలు మాఫీ చేసినట్టు తెలిపారు. గ్రామాల్లోని సహకార బ్యాంకుల్లో సైతం సెప్టెంబర్ 1వ తేదీ నుంచి మినీ ఏటీఎంలు ఏర్పాటు చేయనున్నట్టు తెలియజేస్తూ రైతుల అవసరాల రీత్యా ఒక్కో రైతుకు రోజుకు రూ.5 వేలు చొప్పున ఏటీఎంల ద్వారా డ్రా చేసుకునే వెసులుబాటు కల్పించనున్నట్టు తెలిపారు. రైతులు వ్యవసాయ రుణాలకు మాత్రమే ఇక్కడకు వస్తున్నారని, మిగిలిన రుణాలకోసం కమర్షియల్ బ్యాంక్‌ల వద్ద క్యూ కడుతున్నారన్నారు. పంట రుణాలే కాకుండా ఉన్నత చదువులు, వివాహాలు, ఇతర అవసరాల నిమిత్తం తమ బ్యాంక్ పెద్ద మొత్తంలో కూడా రుణాలు అందిస్తున్నట్టు తెలిపారు. డిపాజిట్లపై అన్ని బ్యాంక్‌ల కన్నా ఒక శాతం వడ్డీ అదనంగా చెల్లిస్తున్నట్టు పేర్కొన్నారు. రైతులకు అందిస్తున్న రాయితీల దృష్ట్యా రైతులు, ప్రభుత్వం తమ బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని వెంకటేశ్వరరావు కోరారు. కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, మొవ్వ పీఏసీఎస్ అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ఎంపీపీ కిలారపు మంగమ్మ, కేడీసీసీ బ్యాంక్ సీఈవో కే.ఎస్.సుబ్రహ్మణ్యం, విశ్రాంత బ్యాంక్ అధికారి మండవ కోటేశ్వరరావు, మండవ బాలాత్రిపురసుందరి, మాజీ ఎంపీపీ తాతా నారాయణరావు, మండల టీడీపీ అధ్యక్షుడు తాతా దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 325 మంది రైతులకు 3.66లక్షల డివిడెండ్లు పంపిణీ చేశారు.





క్రీడాకారులకు స్ఫూర్తిప్రదాత ధ్యాన్‌చంద్

● క్రీడాజ్యోతిని వెలిగించిన మండలి బుద్ధప్రసాద్ ● అవనిగడ్డలో ర్యాలీ



విద్యార్థుల క్రీడా ర్యాలీ (క్రీడాజ్యోతి చేబూని ర్యాలీలో పాల్గొన్న బుద్ధప్రసాద్)

అవనిగడ్డ : హాకీ క్రీడకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిన హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి ప్రదాత అని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మూడురోజులుగా నిర్వహిస్తున్న చల్లపల్లి సబ్‌జోన్ బాలుర, బాలికల క్రీడలు, ఆటల పోటీల ముగింపు కార్యక్రమం ఉన్నతపాఠశాల ప్రాంగణంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుద్ధప్రసాద్ మాట్లాడుతూ క్రీడారంగానికి ధ్యాన్‌చంద్ జ్యోతి లాంటివారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని, హైదరాబాద్‌లో అంతర్జాతీయ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. క్రీడలను ప్రోత్సహించాలనే సంకల్పంతో నాగాయలంకలో జలక్రీడల కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారని తెలిపారు. నియోజకవర్గానికి చెందిన పలువురు వ్యాయామోపాధ్యాయులుగా పనిచేయటం అభినందనీయమన్నారు. తెలుగుభాషా దినోత్సవాన్ని గిడుగు రామ్మూర్తి జయంతిగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఇంగ్లీష్‌తోపాటు తెలుగు భాషను కూడా గౌరవించటం ద్వారా అమ్మభాషను మరిచిపోరాదని ఆయన హితవు పలికారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అవనిగడ్డ చైతన్య పాఠశాలకు చెందిన విద్యార్థులు భారీ త్రివర్ణ పతాకాన్ని తీసుకొచ్చారు. బుద్ధప్రసాద్ విద్యార్థుల నుంచి గౌరవవందనాన్ని స్వీకరించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి ప్రధాన రహదారి వెంబడి నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ జాతీయ పతాకాన్ని చేబూని విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. స్థానిక ఎన్ఆర్ఐ పాఠశాల సమీపంలో విద్యార్థులు నిర్వహించిన కూచిపూడి నృత్యాలు, కర్రసాము పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆయా కార్యక్రమాల్లో స్టేట్ గేమ్ కో-ఆర్డినేటర్ పి.రవీంద్రనాథ్, జడ్పీటీసీ కె.వెంకటేశ్వరరావు, అవనిగడ్డ, మోపిదేవి ఎంపీపీలు బి.కనకదుర్గ, మోర్ల జయలక్ష్మి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భోగాది సుబ్రహ్మణ్యేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సనకా నాగమునీశ్వరరావు, ప్రభుత్వ ఉన్నతపాఠశాల హెచ్ఎం పద్మారాణి, ప్రగతి విద్యాసంస్థల అధినేత సనకా పూర్ణచంద్రరావు, జిల్లా వ్యాయామోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి మత్తి హరిగోపాల్, సంఘ నాయకులు గోపాల్, వ్యాయామోపాధ్యాయులు పాల్గొన్నారు.

వాడుక భాష పితామహుడు గిడుగు

కలెక్టర్ లక్ష్మీకాంతం



బాలికల విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

అవనిగడ్డ : గ్రాంథిక భాష ప్రపంచమంతా కొనసాగుతున్న నేపథ్యంలో 1863 నుంచి గ్రాంథికం కాకుండా వాడుక భాషగా నిరూపించిన పితామహుడు గిడుగు రామ్మూర్తి అని కలెక్టర్ లక్ష్మీకాంతం అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన చల్లపల్లి సబ్‌జోన్ ఆటల పోటీల్లోని విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని, జిల్లాలో 400 క్రీడా స్థలాలు ఎంపిక చేసినట్లు తెలిపారు. మారుమూల ప్రాంతాలకు సైతం క్రీడా స్థలాలను ఏర్పాటు చేశామని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించటానికి ఇక్కడ అవకాశం కల్పించినట్లు తెలిపారు. పి.వి.సింధు, ఇడాంబి శ్రీకాంత్‌ల స్ఫూర్తితో ప్రతీ విద్యార్థి క్రీడల్లో పురోగమించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థినులకు కలెక్టర్ చేతులమీదుగా బహుమతులు అందించారు. అనంతరం వ్యాయామోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు.

బాస్కెట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక





స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా బాస్కెట్‌బాల్ జట్టుకు ఎంపికైన జట్లు

నూజివీడు టౌన్: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు జిల్లా జట్ల ఎంపికను నూజివీడు విక్టోరియాటౌన్ హాలులో సోమ, మంగళవారాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అండర్ -14 బాలుర బాస్కెట్‌బాల్ జట్టుకు నూజివీడుకు చెందిన ఉదయ్‌కిరణ్, శశాంక్, సాయిరామ్, వి.రాహుల్, శ్రీరామ్, షేక్‌నాగూర్ షరీఫ్, డి.సతీష్, పి.నజీర్‌ఖాన్, వై.సూర్యప్రవీణ్, షేక్ సెహన్‌షా, ఎం.రాజేష్‌లతో పాటు విజయవాడకు చెందిన ఎం. సాత్విక్, జి.సూర్యతేజ, గుడివాడకు చెందిన ఎ.సాకేత్, పి.చరణ్, చంద్రాలకు చెందిన ఎస్.తిరుమలరావులు ఎంపికైనట్లు విక్టోరియా టౌన్‌హాలు కోచ్ వాకా నాగరాజు తెలిపారు.

అండర్ 14 బాలికల జట్టుకు ఎంపికైన విద్యార్థినిలు: నూజివీడుకు చెందిన షరీన్, అనూహ్య, భువనేశ్వరి, చందన, సాయిగీతిక, సుశీల, పద్మిని, గౌరీసాయి, జ్యోతిలతో పాటు గొల్లపల్లికి చెందిన శ్రీలాస్య, శ్రావణి, విస్సన్నపేటకు చెందిన గ్రేసి, చంద్రాలకు చెందిన ఉదయ్‌భాను, నిరీష.

అండర్ -17 బాలికల జట్టు: నూజివీడుకు చెందిన సాత్విక, వెన్నెల, షేక్ ఉర్ఫాఫరోజ్, మామిడి సౌజన్య, హడషా షేక్ షైమున్నీషాలు ఎంపిక కాగా విజయవాడకు చెందిన ఎన్.థెరిస్సా, రమణక్కపేటకు చెందిన చుండూరు రాణి, కె.శిరీష, చంద్రాలకు చెందిన ఎం.ప్రసన్న, ఈదులగూడెంకు చెందిన తోట ఆదిలక్ష్మి, విస్సన్నపేటకు చెందిన నిఖిత, ఆగిరిపల్లికి చెందిన భువనేశ్వరి, శైలజలు ఎంపికయ్యారు.

అండర్ -17 బాలుర జట్టు: నూజివీడుకు చెందిన జి.నాగ సందీప్, ఎ.ప్రణవ్‌శ్రీహాస్, కె.శ్యామ్‌సుందర్, బి.దుర్గారావు, జి.నాగ వెంకట ఈశ్వర్, డి.సాయిపవన్, ఈ.సంజయ్‌కుమార్, ఎ.సందీప్, ఎం.వర్షిత్, షేక్ నవాజ్, ఎ.వంశీలతో పాటు గూడవల్లికి చెందిన దీపక్ కిషోర్, కమల్ నాయర్, గుడివాడకు చెందిన జాన్ హెన్రీ, విజయవాడకు చెందిన ఆర్.విజయ్‌శెట్టి, డి.ఈశ్వర్ భావనీకుమార్‌లు ఎంపికైనట్లు విక్టోరియా టౌన్‌హాల్ కోచ్ వాకా నాగరాజు తెలిపారు.

చామంతులతో వినాయకుడికి అలంకారం



జగ్గయ్యపేట: స్థానిక షరాబు వర్తకసంఘం ఆధ్వర్యంలో స్వయంభూ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న గణేష్ నవరాత్రోత్సవాల్లో బాగంగా మంగళవారం స్వామికి చామంతులతో అలంకారం చేశారు. ప్రత్యేక అభిషేకాలు, పూజలు అనంతరం అలంకారం చేశారు. దేవస్థాన అర్చకులు టి.వి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.





జగ్గయ్యపేట వైవై కాలనీలో బెలూన్లతో అలంకరించిన వినాయకుడు, రైతు వినాయకుడు

● కూరగాయల గణేశుడు



గణపతి నవరాత్రుల సందర్భంగా నందిగామ పట్టణంలోని పలు మండపాలలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుల వద్ద రోజుకో వస్తువులతో గణనాథులను ఏర్పాటు చేస్తూ భక్తులను ఆకట్టుకుంటున్నారు. మంగళవారం రహదారి బంగ్లా వద్ద కూరగాయలతో బొజ్జగణపయ్యను సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేశారు. స్వామి విగ్రహాన్ని భక్తులు పెద్దయెత్తున దర్శించుకొని పూజలు నిర్వహించారు.

(నందిగామ)

సినిమాలు

నటరాజ్	: నక్షత్రం
రేవతి	: ఫిదా
మినీ రేవతి	: లై
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: అర్జున్‌రెడ్డి
సిరి వెంకట్	: వివేకం
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: గౌతమ్‌నంద
బృందావన్	: విఐపి-2
రామరాజు	: ఆనందోబ్రహ్మ

మూడేళ్లుగా పూర్తికాని బాలసదనం భవన నిర్మాణం

అద్దె భవనంలో అనాథ బాలికల అవస్థలు



పోర్టు రోడ్డులో నిర్మాణం మధ్యలోనే ఆగిపోయిన భవనాలు

మచిలీపట్నం-టౌన్: మూడేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభమైన బాలసదనం భవన నిర్మాణం పూర్తికాకపోవడంతో అద్దె భవనంలో ఏర్పాటు చేసిన సదనంలో అనాథ బాలికలు అవస్థలు పడుతున్నారు. పట్టణంలోని పోర్టురోడ్డులో దాదాపు నాలుగు దశాబ్దాల క్రితం అనాథ బాలికలకు నిర్మించిన బాలసదనం భవనం శిథిలమైంది. 1977లో వచ్చిన పెను ఉప్పెనలో తల్లిదండ్రులను కోల్పోయిన బాలికలకు అప్పటి విద్యాశాఖ మంత్రి దివంగత మండలి వెంకట కృష్ణారావు ఈ బాలసదనాన్ని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి వేలాది మంది అనాథ బాలికలు ఇక్కడ ఆశ్రయం పొందుతూ వస్తున్నారు. ఈ బాలసదనాన్ని మహిళా శిశు సంక్షేమశాఖ నిర్వహిస్తోంది. ఈ కేంద్రంలోని బాలికలు దగ్గరలోని ప్రభుత్వ రాంజీ హైస్కూల్‌లో



నోబుల్ కాలనీలో అద్దె భవనంలో కొనసాగుతున్న బాలసదనం

చదువుకునే వారు. ఈ భవనం శిథిలం కావడంతో మూడేళ్ల క్రితం అక్కడే కొత్తగా భవన నిర్మాణం చేపట్టారు. అప్పటి నుంచి మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు బాలసదనాన్ని స్థానిక నోబుల్ కాలనీలోని ఒక పాత భవనంలో నిర్వహిస్తున్నారు. ఈ సదనంలో ప్రస్తుతం వివిధ ప్రాంతాలకు చెందిన 38 మంది బాలికలు ఉన్నారు. ఈ కేంద్ర నిర్వహణకు ఒక సూపరింటెండెంట్, ఒక వార్డెన్, ఒక ఆయా, ఒకసేవిక, ఒక హెల్పర్ ఉన్నారు. ఇక్కడ వసతులు లేక బాలికలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కేంద్రంపై పర్యవేక్షణ కొరవడింది. సంబంధిత అధికారులు శ్రద్ధ వహించి నూతన భవన నిర్మాణాలు పూర్తిచేసి అనాథ బాలికలకు మెరుగైన వసతులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.



భోజనం చేస్తున్న బాలికలు



రిటైర్డ్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణసింగ్

మెరుగైన హెల్త్‌కార్డులు ఇవ్వాలి

మచిలీపట్నం - టౌన్: రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లోనూ ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా హెల్త్ కార్డులను ఇవ్వాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బి.సత్యనారాయణసింగ్ డిమాండ్ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హెల్త్ కార్డులు సక్రమంగా ఉపయోగపడటం లేదన్నారు. చికిత్స చేయించుకుంటే బిల్లులు శాఖలకు సమర్పించకుండా ప్రభుత్వమే ఆసుపత్రుల్లో కౌంటర్లు ఏర్పాటు చేయాలని, డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు పి.వి.మురళీకృష్ణ, బి.వి.నరసింహరావు, రాజేంద్ర ప్రసాద్, ప్రమీలా, కె.వి.రమణరావు తదితరులు మాట్లాడారు.

జడ్పీ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం

మచిలీపట్నం-రూరల్: గ్రామాల్లోని విద్యార్థులకు తెలుగుభాషలోని మాధుర్యాన్ని తెలియజేద్దామని తుమ్మలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.యోషన్ అన్నారు. మంగళవారం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు పండితుడు ఎన్.ప్రేమ్‌కుమార్, పులిగడ్డ వెంకటేశ్వరరావు, లింగం మురళీమోహన్ తదితరులు మాట్లాడారు.



కలెక్టరేట్ వద్ద దీక్ష చేస్తున్న ఎస్టీయూ నాయకులు

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

ఎస్టీయూ నిరసన దీక్ష

మచిలీపట్నం-టౌన్: ఉద్యోగులు, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కలెక్టరేట్ వద్ద మంగళవారం ఎస్టీయూ నాయకులు నిరసన దీక్ష నిర్వహించారు. ఎస్టీయూ నాయకుడు ఎ.నీలకంఠయ్య మాట్లాడుతూ, సీపీఎస్ విధానం వల్ల రిటైర్ అయిన ఉద్యోగులు కొందరు నెలకు కేవలు రూ.500 పెన్షన్ తీసుకుంటారన్నారు. ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాతవిధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు రిటైర్ అయిన తరువాత గ్రాట్యుటీ, ఫ్యామిలీ పెన్షన్ ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. ఈ ఆందోళనలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్, డి.చంద్రశేఖర్, ఎం.గౌరీప్రసాద్, ఎం.వి.ఎస్.ఎన్.ప్రసాద్, వై.జి.ఎల్.సరోజనిదేవి, డి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దళిత జేఏసీ నాయకుల నిరాహార దీక్ష

మచిలీపట్నం-టౌన్: మంత్రి ఆదినారాయణ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కలెక్టరేట్ వద్ద దళిత జేఏసీ నాయకులు రెండో రోజు మంగళవారం నిరాహార దీక్ష కొనసాగించారు. శిబిరాన్ని మారుమూడి విక్టర్ ప్రసాద్ ప్రారంభించారు. మాజీ కౌన్సిలర్ కొక్కొలిగడ్డ శరత్‌కుమార్, కె.చంద్రశేఖర్, ఎన్.కుమారి, బేతపూడి రవి, బాబురావు, మద్దాలి పాండు, వి.నరేంద్రబాబు, ముత్యాలరాజు, ప్రసాద్, గణేష్, కె.సుబ్రమణ్యం, బి.కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. శిబిరాన్ని ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యదర్శి కర్రా సునీల్‌కుమార్, కృష్ణకుమార్, సాల్మన్ రాజు, నానిబాబు, చక్రపాణి తదితరులు సందర్శించారు.



రిలే దీక్షలు చేస్తున్న దళిత జేఏసీ నాయకులు

తెలుగు భాష మాధుర్యాన్ని అందరికీ పంచుదాం

మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం - కల్చరల్: తెలుగు భాష మాధుర్యాన్ని అందరికీ పంచుదామని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ పిలుపు నిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో బాబా ప్రసాద్ పాల్గొని గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రిటైర్డ్ ప్రొఫెసర్ డా.మాదిరాజు రామలింగేశ్వరరావు మాట్లాడుతూ, నేటి సాహిత్యంలో వ్యావహారిక భాష చోటు చేసుకునేందుకు గిడుగు చేసిన సేవలే కారణమన్నారు. విశ్రాంత అధ్యాపకుడు స్వర్ణరాజ హనుమంతరావు మాట్లాడుతూ, తెలుగు భాష అజంత భాష అని, ఈ భాషలోని మాధుర్యాన్ని అందరికీ తెలియజేద్దామన్నారు. కవయిత్రి గుడ్డిపూడి రాధికారాణి మాట్లాడుతూ, ప్రజల వాడుకలోని పదాలతో రచనలు చేస్తే సాహిత్యం మరింత ప్రజల వద్దకు చేరుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కృష్ణారావు, ఉప కార్యదర్శి నగేష్ తదితరులు ప్రసంగించారు. తెలుగు భాష రచనలపై జరిగిన పోటీల్లో గెలుపొందిన దుర్గా, దేవేంద్రకుమార్, రాగసుధకు బహుమతులు అందజేశారు. రామలింగేశ్వరరావు, హనుమంతరావు, రాధికారాణిని సత్కరించారు.

భవిష్య స్కూల్లో..

మాచవరం భవిష్య టెక్నో స్కూల్‌లో తెలుగుభాష దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. చిన్నారుల అష్టావధాన కార్యక్రమం అలరించింది. కరస్పాడెంట్ మిరియాల రమేష్, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నోబుల్ కళాశాలలో..

నోబుల్ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతి ఉత్సవాలు జరిగాయి. ఏటూరు సర్ సి.ఆర్.రెడ్డి కళాశాల తెలుగుశాఖాధిపతి డా.కొండ రవి తెలుగు భాషలోని పదజాలం ప్రత్యేకతను వివరించారు. ప్రిన్సిపల్ డా.పి.వి.అనిల, తెలుగు శాఖ అధ్యక్షుడు దాసరి చార్లెస్, జె.ఎన్.జె.రాజ్ మేరీ ధ్వళాంబరి, లేడీయాంప్తిల్ కళాశాల తలశిల దామోదర్ తదితరులు ప్రసంగించారు.



డాక్టర్ మాదిరాజు రామలింగేశ్వరరావు, గూడిపూడి రాధికారాణి, స్వర్ణరాజు హనుమంతరావును సత్కరిస్తున్న బాబా ప్రసాద్

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

మచిలీపట్నం-టౌన్: పట్టణంలోని పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని 35వ వార్డు కౌన్సిలర్ మోటమర్రి శ్రీదేవి అన్నారు. వార్డులో మంగళవారం ఆమె పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటిని కాచి చల్చార్చి తాగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.



పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కౌన్సిలర్ శ్రీదేవి

క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కోనేరుసెంటర్: క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆంధ్ర జాతీయ బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జాన్‌కుటుంబరావు అన్నారు. జాతీయ క్రీడాదినోత్సవ సందర్భంగా మంగళవారం కళాశాలలో హాకీ పితామహుడు మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి కుటుంబరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ దేశాల్లో హాకీకి ప్రత్యేక స్థానం కల్పించేందుకు ధ్యాన్‌చంద్ చేసిన కృషి మరిచిపోలేమని ఆయన అన్నారు. పీడీ శ్రవణం రామకృష్ణ మాట్లాడుతూ, ప్రతిభ గల క్రీడాకారులకు అర్జున అవార్డులు, ద్రోణాచార్య అవార్డులు అందజేస్తున్నారన్నారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జి.వి.శారదాదేవి, అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ హరీష్, ఐటీఐ ప్రిన్సిపల్ కె.రాజాబాబు, బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ టి.సుబ్బారావు, హెచ్‌ఎం పద్మజ తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడిన కులాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు

మచిలీపట్నం-రూరల్: బీసీ, కాపు, మైనారిటీ, ఎస్సీ, తదితర కులాల వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందిస్తోందని ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఎమ్డీవో కార్యాలయంలో ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాల్లో ఉన్న పేదవారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తోందన్నారు. ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, వెనుకబడిన తరగతులకు చెందిన అన్ని కులాల అభివృద్ధికి చిత్తశుద్ధితో ప్రభుత్వం కృషి చేస్తోదన్నారు.

వివిధ కార్పొరేషన్‌ల ద్వారా 600 మంది దరఖాస్తు చేసుకోగా, 400 మంది ఇంటర్వ్యూలకు హాజరైనట్లు ఎమ్డీవో సూర్యనారాయణ తెలిపారు.



ఇంటర్వ్యూ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు. చిత్రంలో ఎమ్డీవో సూర్యనారాయణ, వైస్ ఎంపీపీ ఉసా వెంకట సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ

నేడు మునిసిపల్ కౌన్సిల్ సమావేశం

మచిలీపట్నం టౌన్: మచిలీపట్నం పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం బుధవారం ఉదయం 11 గంటలకు జరగనుంది. చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అధ్యక్షత వహించనున్న ఈ సమావేశపు అజెండాలో 50 అంశాలను ప్రవేశపెట్టనున్నారు. పలు రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదించారు.

రెండో వార్డులో ఆనందపేట మెయిన్ రోడ్డు నుంచి రూ.3.43 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించేందుకు ప్రతిపాదించారు.

మాచవరంలో రూ.6.38 లక్షల ఎస్సీ, ఎస్పీ నిధులతో సీసీ డ్రెయిన్, 24వ వార్డులో రూ.8.36 లక్షల ఎస్సీ, ఎస్పీ నిధులతో సీసీ రోడ్డు, 37 వార్డు బైపాస్ రోడ్డులో రూ.3.53 లక్షల ఎస్సీ,ఎస్పీ నిధులతో సీసీ డ్రెయిన్, 34 వార్డు కుమ్మరిగూడెం న్యూ బైపాస్ రోడ్డులో రూ.3.96 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణం, 24 వార్డులో రూ.8.93 లక్షల ఎస్సీ, ఎస్పీ నిధులతో సీసీ రోడ్డు, 29 వార్డులో రూ.9.9 లక్షల వ్యయంతో డ్రెయిన్, 24 వార్డు ఉల్లింగిపాలెంలో రూ.8.3 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయిన్లు, 19 వార్డులో రూ.5.96 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదించారు. అలాగే 3,8,33,16,24,26,37,30,10,28,14,22,10,27,35, 42, వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులు ఆమోదించేందుకు అజెండాలో పెట్టారు.

భూ సమస్యల పరిష్కారానికే 'మీ ఇంటికి - మీ భూమి'

మచిలీపట్నం-రూరల్: రైతు భూ సమస్యలు పరిష్కరించటానికి ప్రభుత్వం మీ ఇంటికి - మీ భూమి కార్యక్రమం చేపట్టిందని తహసీల్దారు నారదముని అన్నారు. మండల పరిధిలోని మేకావానిపాలెం, పోతేపల్లిలో మంగళవారం జరిగిన రెవెన్యూ సభలో ఆయన మాట్లాడారు. పొలం విస్తీర్ణం, అడంగల్ పేరు మార్పులు, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. మేకావానిపాలెం, పోతేపల్లిలో కలిపి మొత్తం 12 మంది రైతులు అర్జీలను అందచేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీ గరటరాజు, పిపిళ్ళ నాగబాబు, ఏఎంసీ డైరెక్టర్ రాధాకృష్ణ, ఆర్ఐ బొర్రా అనురాధ, వీఆర్వోలు పాల్గొన్నారు.

నెల్లూరు రవీంద్ర భారతిలో గ్రాండ్ పేరెంట్స్ డే

మచిలీపట్నం-రూరల్: సుక్లరాబాద్‌లోని నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్‌లో మంగళవారం గ్రాండ్ పేరెంట్స్ డే జరిగింది. విద్యార్థుల నాయనమ్మలు, అమ్మమ్మలు, తాతయ్యలు అతిథులుగా పాల్గొన్నారు. పిల్లలతో ఉండే ఆప్యాయత, అనుబంధాలపై వారు మాట్లాడారు. ప్రిన్సిపాల్ తులసీ మహలక్ష్మి, జీఎం శివారెడ్డి, జడ్ఐ మహేష్, జోనల్ డీన్ సుబ్బలక్ష్మి, ఏజీఎం శ్రీకాంత్, డీన్ సుమాకిరణ్ తదితరులు ప్రసంగించారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

మచిలీపట్నం-రూరల్: నోబుల్ కళాశాలలో మంగళవారం భౌతిక, రసాయనిక, వృక్ష, జంతుశాస్త్ర విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ పి.వి.అనీల, టి.బెంజిమెన్. జోసఫ్, శ్రీవేణి, కె.భారతి, చిత్రరంజన్‌దాస్, వి.స్వరూపారాణి, హారతి తదితరులు పాల్గొన్నారు.



తెలుగు భాష దినోత్సవ సభలో ప్రసంగిస్తున్న గుత్తికొండ సుబ్బారావు

భాషాపీఠం ఏర్పడక పోవడం దురదృష్టకరం

గుత్తికొండ సుబ్బారావు

మచిలీపట్నం-ఈడేపల్లి: తెలుగు భాషకు ప్రాచీన హోదా కల్పించి ఏడేళ్ళు అయినప్పటికీ ఇంకా ఆంధ్రప్రదేశ్‌లో భాషాపీఠం ఏర్పడక పోవడం దురదృష్టకరమని జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక యూటీఎఫ్ భవనంలో తెలుగుభాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో గుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ, ప్రాచీన హోదా పొందేందుకు తెలుగువారు సంఘటితమై పోరాటం జరిపారని, అయినప్పటికీ ఇప్పటి వరకు తెలుగు పీఠం ఏర్పాటు చేయలేదన్నారు. కొమ్మరాజు కనకదుర్గామహాలక్ష్మి గిడుగు జీవిత విశేషాలు వివరించారు. హిందూ కళాశాల విశ్రాంత అధ్యాపకుడు డా.బి.సారంగపాణి మాట్లాడుతూ, తెలుగుభాషను వ్యవహారిక భాషగా మలిచేందుకు గిడుగు రామూర్తి పంతులు చేసిన సేవలను వివరించారు. రచయిత్రి గుడిపూడి రాధికారాణి ఆలపించిన తెలుగుగజల్స్ ఆకట్టుకున్నాయి. పెనుబోతు వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో మద్దూరి విశ్వం, బండి వెంకట నాగలక్ష్మి, అప్పినేటి పోతురాజు, డా.బిధన్వంతరీ ఆచార్య, పి.రాందేవ్, అనుముకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలు కె.సంతోషి, కె.మౌనికా నాయుడు, ఎండి.రియాజ్‌కు బహుమతులు అందజేశారు.

చైనా వస్తువులను వినియోగించ వద్దు

మచిలీపట్నం-రూరల్: చైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా ఎమ్‌పవర్ ఇండియా ర్యాలీ నిర్వహించారు. చైనా వస్తువులను వినియోగించవద్దంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. క్రీడల్లో పాల్గొందాం, తెలుగు భాషను అభిమానిద్దాం అంటూ నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ ఆర్.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో డీన్ నాగేశ్వరరావు, తదితరులు గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

కాంగ్రెస్ క్రియాశీలక సభ్యత్వం ప్రారంభం

మచిలీపట్నం టౌన్: పట్టణంలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం ప్రారంభించినట్టు బందరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి రామిశెట్టి ప్రసాద్ తెలిపారు. డీసీసీ కార్యాలయకంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆ యన మాట్లాడారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు విలాస్ రాథోడ్ 162 క్రియా శీలక సభ్యత్వ ఫారాలు అందజేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ మతిన్, జిల్లా అధికార ప్రతినిధి బుల్లెట్ ధర్మారావు, దాదా సాహెబ్, కోకా ఫణికుమార్, పెయ్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

15 లోగా కాశ్యప పథకానికి దరఖాస్తు చేయండి

మచిలీపట్నం-రూరల్: కాశ్యప పథకానికి 60 ఏళ్లు నిండిన వృద్ధులు సెప్టెంబర్ 15 లోగా దరఖాస్తులు చేసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ మచిలీపట్నం నియోజకవర్గం కో-ఆర్డినేటర్ పి.వి.ఫణికుమార్ అన్నారు. రామానాయుడు పేటలోని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన కార్యాలయంలో మంగళవారం ఫణికుమార్ మాట్లాడారు. ఈ నెల 31లోగా వేదవ్యాస్ స్కీం, గాయత్రి స్కీం ముగుస్తాయని, స్కాలర్‌షిప్పుల కోసం పేద విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోపర్తి సుబ్రమణ్యం, చోడవరపు ప్రసూన, ఎ.శ్రీనివాసన్, ఎం.కల్యాణి, రాజేశ్వరి, రవిశంకర్, ప్రసాద్, రమ్య తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ బ్రాహ్మణ కార్పొరేషన్ కో-ఆర్డినేటర్ ఫణికుమార్

సెమిస్టర్ విధానం అమలు

మచిలీపట్నం టౌన్: ఆంధ్ర జాతీయ కళాశాల స్టడీ సెంటర్‌లో సెమిస్టర్ విధానాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశపెట్టినట్టు కళాశాల ప్రిన్సిపాల్, యూనివర్సిటీ అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ జి.వి.శారదాదేవి తెలిపారు. మంగళవారం స్టడీ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సెప్టెంబర్ 7లోగా డిగ్రీ, పీజీ కోర్సుల్లో చేరే విద్యార్థులకు అవకాశం కల్పించామన్నారు. సార్వత్రిక విశ్వవిద్యాలయాల్లో సెమిస్టర్ విధానాన్ని అమలు చేయడం వల్ల విద్యార్థులు ఎక్కువమంది ఉత్తీర్ణులు అయ్యేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.

ఆధునిక సాంకేతికతపై మరింత అధ్యయనం చేయాలి

మచిలీపట్నం - టౌన్: ఆధునిక సాంకేతికతపై మెకానికల్ విద్యార్థులు మరింత అధ్యయనం చేయాలని కాకినాడ జేఎన్‌టీయూ ప్రొఫెసర్ డా.మీరా సాహెబ్ అన్నారు. స్థానిక ఎస్వీహెచ్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన వర్క్‌షాపుముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఫైనల్ ఇయర్ విద్యార్థులు కాంపొనెంట్స్‌ను పాడుచేయకుండా సమస్యను అధ్యయనం చేయాలన్నారు. ప్రిన్సిపాల్ డా.డి.శ్రీనివాసరావు, డీన్ డా.కె.సూర్యప్రకాశరావు, మెకానికల్ హెడ్ టి.రవికుమార్, బి.అమర నాగేంద్రం, ఆర్.గిరిధర్, ఎస్.దీపక్ నాయుడు, కె.ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 29 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 29 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 29 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 29 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణానంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.

పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ

టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)

అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11

ఫలితాల విడుదల: 2018 మార్చి 20

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10

వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు వ్యవధి: ఏడాది

అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16

వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

ధ్యాన్‌చంద్‌కు ఘన నివాళి

బంటుమిల్లి: జాతీయ క్రీడాదినోత్సవం పురస్కరించుకుని స్థానిక సెయింట్ జాన్స్ హైస్కూల్లో మంగళవారం ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సబూజాన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లోను రాణించాలన్నారు. ధ్యాన్‌చంద్ హాకీ క్రీడాకారుడని, దేశానికి మంచిపేరును తెచ్చారన్నారు. కార్యక్రమంలో పీఈటీ శ్రీను, ఆనంద్, రవి, శరత్ పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేద్దాం

గూడూరు: ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేద్దామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ పేర్కొన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ఆహారజ్యోతి పథకంపై అవగాహన సదస్సులను జడ్పీ చైర్మన్ గద్దె అనురాధ మంగళవారం గూడూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఆహారజ్యోతి ఆవశ్యకతను గర్భిణులకు, బాలింతలకు వివరించారు. ప్రతిరోజు మనం తీసుకునే ఆహారానికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలను ఆహారంగా స్వీకరించడం ద్వారా ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుచుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు చిలుకోటి గోపాలకృష్ణగోఖలే, తహసీల్దార్ పెద్ది రోజా, ఐసీడీఎస్, జిల్లా పరిషత్ అధికారులు పాల్గొన్నారు.



ఆహారజ్యోతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు

బంటుమిల్లిలో ఆరోగ్యమే మహాభాగ్యమని ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆహారజ్యోతి ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆహార అలవాట్లే ఆరోగ్యానికి కారణమని తెలిపారు. ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మంచి ఆహారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు దాసరి కరుణజ్యోతి, ఎంఈవో ప్రసాద్, ఐసీడీఎస్ అధికారి విజయమ్మ, జిల్లా పరిషత్ ఉద్యోగి శ్రీనివాసరావు, డాక్టర్ లావణ్య, బొల్లా వెంకన్న, పాలడుగు వెంకటేశ్వరరావు, కైలా నిర్మల తదితరులు పాల్గొన్నారు.

పెడన రూరల్‌లో పౌష్టికాహారంతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని ఎంపీపీ రాజులపాటి అచ్యుతరావు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, డ్వాక్రా మహిళలతో ఆహారజ్యోతి అంశంపై రెండు రోజుల వర్క్‌షాపును ప్రారంభించారు. ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ మహిళల్లో రక్తహీనత నివారణకు రాగి జావ, కొర్రెలు, సజ్జలు, ఆకుకూరలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జాహీదబేగం, ఎంఈవో శంకర్‌నాథ్, జిల్లా పరిషత్ సూపరిడెంట్ శ్రీనివాస్, సీడీపీవో దీప్తి, ఇన్‌స్పెక్టర్ రామదేవి, సీసీ తులసిబాల, ఎంపీటీసీ సభ్యుడు భౌరవలింగం తదితరులు పాల్గొన్నారు.



గూడూరులో.. జ్యోతి వెలిగిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

కృత్తివెన్నులో పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం పొందవచ్చని ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆహారజ్యోతి కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహారం, చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు తులసిరావు, తహసీల్దార్ భరత్‌రెడ్డి, ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గ్రేస్‌కెల్లీ, ప్రసన్న, ఏపీఎం సుభాషిణి, హెచ్‌వీ ప్రసాద్, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దాతల సాయంతో విద్యార్థులకు సదుపాయాలు



బోరు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ వాకాలరావు

పెడన రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సౌకర్యార్థం అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ మద్దంశెట్టి వాకాలరావు పేర్కొన్నారు. కాకర్లమూడి యూపీ పాఠశాలలో మంగళవారం నీటి అవసరాల నిమిత్తం బోరు పనులను ప్రారంభించారు. మచిలీపట్నంకు చెందిన శ్రీదేవి సూపర్‌బజార్ యజమాని జూపూడి లక్ష్మీప్రసాద్ సహకారంతో బోరు, మోటారు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు వక్కలంక వెంకట రామకృష్ణ తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల సహకారంతో పైప్‌లైన్ ఏర్పాటుకు నిధులు సమకూరుస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ లింగం హరశివ, రమేష్, రంగనాథ్ పాల్గొన్నారు.

దొంగ అరెస్ట్.. నగదు, నగలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న సొత్తును చూపుతున్న ఇన్‌చార్జి ఎస్సై

కృత్తివెన్ను: ఇంటి తలుపులు పగలగొట్టి, బీరువాలోని సొత్తును దొంగిలించిన వ్యక్తిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. ఇన్‌చార్జి ఎస్సై దుర్గమహేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం పోడు గ్రామానికి చెందిన బస్వాని శ్రీను దురాలవాట్లకులోనై, సులువుగా డబ్బులు సంపాదించే ఉద్దేశ్యంతో ఈ నెల 24వ తేదీ అదే గ్రామానికి చెందిన కోడూరి సురేష్ ఇంటి వెనుక వైపు ఉన్న తలుపులు తెరిచి బీరువాలోనున్న రూ.6 వేల నగదు, బంగారు, వెండి వస్తువులను దొంగిలించాడు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసిన పోలీసులు దొంగతనం చేసిన శ్రీనును అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ.37 వేలు విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు రికవరీ చేసినట్లు దుర్గమహేశ్వరరావు తెలిపారు.

జడ్పీహెచ్ పాఠశాలకు దాతల పేరు

పెడన: పట్టణంలోని తోటమూల జిల్లా పరిషత్ హైస్కూల్ పేరును మార్పు చేశారు. ఈ హైస్కూల్‌కు బట్ట మోహనరావు, హైమావతి దంపతులు 28 సెంట్ల స్థలాన్ని దానంగా అందజేశారు. దీంతో ఈ హైస్కూల్‌కు బట్ట మోహనరావుహైమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా పేరు మార్చారు. ఈ మేరకు జిల్లా పరిషత్ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను స్థల దాత మోహనరావు హెచ్ఎం ఇందిరాకు అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి మట్ట రాధాకృష్ణమూర్తి, మామిడాల శారద తదితరులు పాల్గొన్నారు.



జడ్పీ సీఈవో జారీ చేసిన ఉత్తర్వులను ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాకు అందజేస్తున్న స్థల దాత మోహనరావు

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేసిన ప్రముఖులను సన్మానిస్తున్న విద్యార్థులు

పెడన: తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి విశేష కృషి చేశారని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు మట్టి కమలాకర్ పేర్కొన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా శాఖ గ్రంథాలయంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠినతరమైన గ్రాంథిక భాషలో కాకుండ సులభతరమైన, వ్యవహారిక భాషలో విద్యా బోధన జరగాలన్న ఆశయంతో రామ్మూర్తి గొప్ప ఉద్యమాన్ని నడిపారన్నారు. అనంతరం తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన తెలుగు ఉపాధ్యాయులు హనుమంతరావు, ఆచారి, వెంకట్రావు, గ్రంథాలయ అధికారి వెంకటేశ్వరరావులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విశ్వభారతి హైస్కూల్ ప్రిన్సిపల్ హనుమకొండ గౌరిప్రసాద్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షురాలు పార్వతీదేవి, విద్యావేత్తలు ఎండీ అక్బర్, కాగిత శంకర సాంబశివరావు పాల్గొన్నారు.

బంటుమిల్లి: మండలంలో పలు ప్రైవేటు పాఠశాలల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సెయింట్‌జాన్స్, కొమ్మారెడ్డి, గురుదేవ పాఠశాలల్లో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కొమ్మారెడ్డి కిషోర్, సాబూజాన్, యూన్సీసాబు, తిరుమల, కాగిత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో మానసిక ఉల్లాసం

గూడూరు: ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ చేయించడం ద్వారా వారిలో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఐఈఆర్‌టీ శశికళ పేర్కొన్నారు. గూడూరులోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రత్యేకవసరాలు గల చిన్నారులకు ఫిజియోథెరపి శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయిని మాధవిలత చిన్నారులచే వ్యాయామాలు చేయించారు. మల్లవోలు, టిజీలంక, గూడూరు, తుమ్మలపాలెం తదితర ప్రాంతాల నుంచి చిన్నారులు శిబిరంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం అనూరాధ, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి

కృత్తివెన్ను: ప్రజా ఆరోగ్యంపై ఆరోగ్య సిబ్బంది మరిన్ని జాగ్రత్తలు పాటించాలని కృత్తివెన్ను పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిలుకూరి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పటల్లోని పరికరాల మరమ్మతులు, ఇతర ఖర్చులపై చర్చించి, ఆమోదించారు. కార్యక్రమంలో ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ తులసిరావు, సర్పంచ్ లక్ష్మి, వైద్యులు నారాయణమూర్తి పాల్గొన్నారు.



విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న అధికారులు

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేత

కృత్తివెన్ను: పదోతరగతి పరీక్షల్లో ప్రతిభను కనబరిచి, ప్రతిభ అవార్డులకు ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వం పంపిన ట్యాబ్‌లను మంగళవారం అధికారులు వారికి అందించారు. మండలంలో ఆరుగురు విద్యార్థులు ప్రతిభ అవార్డులకు ఎంపికయ్యారు. వారికి గతంలో ప్రభుత్వం ఇచ్చిన రూ. 20 వేల నగదుతో పాటు, అదనంగా ట్యాబ్‌లను అందజేస్తున్నట్లు ఎంఈవో సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు. ట్యాబ్‌లను చదువుల కోసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ వలవల సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు ఒడుగు తులసిరావు, తహసీల్దార్ భరత్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
గుడివాడ
4
కృష్ణా, ● బుధవారం 30 ఆగస్టు 2017
గుడివాడ | గుడివాడ రూరల్ | నందివాడ | గుడ్లవల్లేరు

వృద్ధుల సంరక్షణలో ఉన్న పిల్లల్లో నైతిక విలువలు

గుడివాడ (రాజేంద్రనగర్): ప్రతి ఒక్కరూ వృద్ధులను ఆదరించి వారి సంక్షేమం కోసం శ్రమించాలని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ జి. చిత్ర అన్నారు. స్థానిక పాఠశాలలో మంగళవారం గ్రాండ్‌పేరెంట్స్ డే నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ ఉన్న పిల్లల్లో నైతిక విలువలు ఉంటాయని, తప్పనిసరిగా చిన్నారుల ప్రవర్తనపై వారి ప్రభావం ఉంటుందని గుర్తించి ప్రతి ఒక్కరూ వారిని గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా గ్రాండ్ పేరెంట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. డీన్ సుమాకిరణ్, ఎజిఎం శ్రీకాంత్, ఐఐటి ఇన్‌చార్జి రాము తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలపై దృష్టి పెట్టండి


డ్రైనేజ్ పూడిక తీయిస్తున్న ఈవోపీఆర్డీ, సర్పంచ్ రత్నప్రసాద్

నందివాడ: వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని ఈవోపీఆర్డీ నాగిరెడ్డి పంచాయతీలను కోరారు. తుమ్మలపల్లి బీసీ కాలనీలో పూడుకుపోయిన సైడ్ డ్రైన్‌లను షిల్టు తీసే పనులను సర్పంచ్ రత్నప్రసాద్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. కాలనీలో రోడ్ల వెంబడి సైడ్ డ్రైన్లు పూడుకుపోవడంతో పూడిక తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వర్షాలు కురుస్తున్నందున సైడ్ డ్రైన్లు పూడికతీయకపోతే పారిశుధ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఫలితంగా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఎప్పటికప్పుడు పూడికను తీయించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షిర్డీ సాయికి విశేష పూజలు

గుడివాడ టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక శేటరపేటలోని వాణీసదన్‌లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద తోట శివాజీ ఆధ్వర్యంలో షిర్డీసాయి భజన కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ(బాబ్జి), మండలి హనుమంతరావు, పాలేటి చంటి, సుంకర గాంధీ, పంచకర్ల వెంకట్, పట్టపు వేణు తదితరులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.

అంగన్‌వాడీ భవనానికి స్థలం పరిశీలన

గుడివాడ రూరల్: మోటూరు గ్రామంలో అంగన్‌వాడీ స్థలాన్ని పరిశీలిస్తున్నామని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. మంగళవారం మోటూరు ప్రాథమిక పాఠశాల -2 భవనాన్ని పరిశీలించారు. ఆ ప్రదేశంలో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించడానికి స్థలం అనువుగా ఉన్నది, లేనిది అనే విషయంపై అక్కడి స్థానిక ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. . అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఎంఈవో గంటా చినవెంకటేశ్వరరావు, సీడీపీవో ఎం. సముద్రవేణి, చీకటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వర్తించాలి


సమావేశంలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన

గుడివాడ రూరల్: రేషన్ డీలర్లు విధులు సక్రమంగా నిర్వర్తించాలని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో గుడివాడ మండలంలోని రేషన్ డీలర్లకు తహసీల్దార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోస్ విధానం, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను డీలర్లు వెంటనే అమలు చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రభుత్వం అనేక రకాల జీవోలు తీసుకు వస్తోందని, వీటిల్లో పేర్కొన్న విషయాలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మదన్‌మోహన్‌రావు, ఎంఆర్ఐ కృష్ణ సౌజన్య, మండలంలోని డీలర్లు పాల్గొన్నారు.

డివైడర్లపై గ్రీనరీ....పశువులకు గ్రాసం

● లక్షలు వెచ్చించి నాటిన మొక్కలకు పశుగ్రహణం
●రోడ్లపై విచ్చలవిడిగా సంచారం ●ట్రాఫిక్‌కు అవరోధం


లక్షలు వెచ్చించి నాటిన మొక్కలను పశువులు తింటున్న దృశ్యం

గుడివాడ టౌన్: పురపాలక సంఘంలోని డివైడర్‌లను పచ్చదనం, హరితవనంగా మార్చి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే సంకల్పంతో పురపాలక పాలకవర్గం ఉత్సాహం చూపింది. ఈ క్రమంలో నాగవరప్పాడు నుంచి పెదకాలువ సెంటర్ వరకు సెంట్రల్ డివైడర్‌లపై రూ. 27 లక్షలతో మొక్కలు నాటేందుకు మూడు విభాగాలుగా టెండర్లు పిలిచారు. ఈ క్రమంలో కడియం నుంచి రెండు రకాల మొక్కలను తీసుకువచ్చి డివైడర్‌లపై నాటారు. ఈ మొక్కల లోపల ముళ్ళు, పైకి ఆకుపచ్చగా ఉండడంతో పశువులు మొక్కలు తినవని భావించారు. అయితే మొక్కలు నాటగానే డివైడర్లపై గ్రిల్స్ ఏర్పాటు చేసి మొక్కలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను అధికారులు పట్టించుకోకపోవడంతో నాటిన మొక్క నాటినట్టే పశువులకు గ్రాసంగా మారి పచ్చదనం పరిహాసంగా తయారైంది. రూ. 27 లక్షలు వెచ్చించి తెచ్చిన మొక్కలు మోడులుగా మిగిలాయి.

పశువుల వల్ల ప్రమాదాలు

పశువులను యథేచ్ఛగా రోడ్లపై వదలడంతో వాహనచోదకులు, పాద చారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రివేళల్లో పశువులు జాతీయ రహదారిపై అడ్డంగా పడుకోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గతంలో పశువులు కొమ్ములతో వాహన చోదకులను, పాదచారులను పొడవడంతో పలువురు గాయాలపాలవ్వడమేకాక ఇద్దరు మరణించారు. ఇటీవల ఓ యువకుడు పశువు అడ్డం రావడంతో పక్కకు తప్పుకునే ప్రయత్నంలో పశువు ఒక్కసారిగా లేవడంతో ఓ వృద్ధుడు బైక్ ఢీకొని గాయాలపాలై మృతిచెందాడు. ప్రతిరోజూ పశువుల వల్ల ప్రమాదాలు జరుగడం అధికమయ్యాయి.

బందెలదొడ్డికి తరలిస్తాం : యలవర్తి

పశువులను రహదారుల వెంట వదిలితే బందెల దొడ్డికి తరలిస్తాం. బైపాస్‌రోడ్డులో రూ. 10 లక్షలతో ప్రశాంతి నిలయం బందెలదొడ్డి నిర్మాణం జరుగు తోంది. త్వరలో పూర్తవుతుంది. యజమానులు పశువులను వారి ఇంటి వద్ద కట్టేసుకోవాలి. ఆవుల వల్ల ఇప్పటికే ప్రజలు ప్రమాదాలబారిన పడ్డారు. బందెలదొడ్డికి తరలించిన ఆవు యజమానిపై కేసు నమోదు చేసి రూ. 2 వేలు జరిమానా విధిస్తాం.

సిద్ధేశ్వరస్వామి ఆలయంలో గణపతి హోమం


గుడ్లవల్లేరు సిద్ధేశ్వరాలయంలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

గుడ్లవల్లేరు: గణేష్ నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా శ్రీమద్‌గంగా పార్వతి సమేత సిద్ధేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వినాయకుని పూజా కార్యక్రమాల్లో మంగళవారం ఈడ్పుగంటి ప్రసాద్ దంపతులు, జనార్దన దంపతులు వెంకటేశ్వర దంపతులతోపాటు మరో రెండు జంటలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమంలో ఈ దంపతులు పాల్గొన్నారు. పూజాది కార్యక్రమాలను వేద పండితులు కార్తీకేశర్మ బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ కొసరాజు వెంకటాద్రి(పెదబాబు), ఆలయ డైరెక్టర్ అన్నే ప్రసాదరావు, స్వామి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు జంగం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నందివాడలో


వినాయకునికి పూజలు చేస్తున్న రామశాస్త్రి కుటుంబ సభ్యులు

నందివాడ: మండలంలోని పోలుకొండ చినవంతెన వద్ద వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వంతెన వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రతిరోజూ పూజా, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయకునికి మండల టీడీపీ అధ్యక్షుడు ఆరేకపూడి రామశాస్త్రి - విజయలక్ష్మి దంపతులు, ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాయిభజన అందరిని ఆకట్టుకుంది. ప్రధాన సెంటర్‌లో ఏర్పాటుచేసిన వినాయకుని పందిరి వద్ద వేడుకలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఎల్.ఎన్.పురం గ్రామంలో కొత్త, పాత సెంటర్‌ల వద్ద ఏర్పాటు చేసిన వినాయకునికి పూజలు నిర్వహిస్తున్నారు.

వల్లభాయి గణపతిగా...


బుర్రకథ చెప్తున్న కళాకారులు

గుడివాడ టౌన్: స్థానిక మెయిన్‌రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవ స్థానంలో స్వామివారు వల్లభాయి గణపతిగా భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. సోమవారం రాత్రి భజన కాలక్షేపం, కూచిపూడి జానపద నృత్య ప్రదర్శనలు, బుర్రకథ, ఆహుతులను అలరించాయి. దేవస్థానం చైర్మన్ పరిసె వెంకటేశ్వరరావు, మేనేజర్ ఎస్.కె. కిషోర్, ధర్మకర్తలు కాగిత వెంకటేశ్వరరావు, పంచుమర్తి శ్రీనివాసరావు, కనుమూరి భుజంగరావు, తీళ్ళ సూర్యనారాయణ, డాక్టర్ కట్టా రామశేషు, దారం వెంకటేశ్వరమ్మ, గోపాలశాస్త్రి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	30	క్యారెట్	45	కంద	24
వంకాయ	24	బంగాళాదుంప	13	బీట్‌రూట్	26
బీర	14	ఉల్లిపాయలు	23	కీరదోస	20
బెండ	14	గోరుచిక్కుడు	20	బీన్స్	52
దొండ	18	దోస	12	కాప్సికం	45
కాకర	12	చిక్కుళ్ళు	28		
మిర్చి	18	చామదుంప	25		
		క్యాబేజీ	20		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

శ్రీలక్ష్మి	అర్జున్‌రెడ్డి
మిని బొమ్మరిల్లు	వివిపి -2
సింధూర	ఆనందోబ్రహ్మ
శ్రీరామ్	ప్రతిక్షణం
భాస్కర్ 35 ఎంఎం	వివేకం
బొమ్మరిల్లు	వివిపి -2
బాలాజి	సోగ్గాడే చిన్నినాయన
భాస్కర్ 70 ఎంఎం	జయజానకి నాయక
శ్రీబ్రహ్మ	వాసుకి

అమ్మలాంటి భాష తెలుగు

మున్సిపల్ చైర్మన్ యలవర్తి


తెలుగు ఉపాధ్యాయులను సన్మానిస్తున్న చైర్మన్ యలవర్తి


రచయిత ప్రకాష్‌ను సన్మానిస్తున్న సమితి సభ్యులు

గుడివాడ(రాజేంద్రనగర్): అమ్మలాంటి కమ్మనైన భాష తెలుగు అని, దీనిని ఎవరూ మరిచిపోరాదని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా పుట్టి వెంకటేశ్వరరావు సామాజిక సంస్థ ఆధ్వర్యంలో జాతీయ తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నతల్లిని, జన్మభూమిని, తెలుగు భాషను ఎవరూ మరిచిపోకూడదన్నారు. విద్యార్థులకు నేడు ఆడుకోవడానికి సరైన క్రీడాస్థలాలు లేవని, కానీ గుడివాడ మున్సిపల్ పాఠశాలలో అన్ని పాఠశాలలకు సరైన క్రీడా ప్రాంగణాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు జ్యోతి, నాగలక్ష్మి, టి.ఎన్.జి. రాణి, కె ఉమాదేవి, సౌభాగ్యవతిలను, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావును, జిల్లా ఉపాధ్యక్షుడు, నేషనల్ ఖోఖో ఫెడరేషన్ కన్వీనర్ మడకా ప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అల్లం సూర్యప్రభ, పాఠశాల హెచ్ఎంలు పుట్టి నాగలక్ష్మి, జానీసాహెబ్, వార్డు ప్రముఖుడు అల్లం రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషా వికాస సమితి ఆధ్వర్యంలో....

తెలుగు భాషావికాస సమితి ఆధ్వర్యంలో షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవంలో ప్రముఖ రచయిత ప్రకాష్‌కు గిడుగు రామ్మూర్తిపంతులు పురస్కారాన్ని మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సమితి సమన్వయకర్త డి.ఆర్.పి. ప్రసాద్, గ్రంథాలయ అధికారిణి కె. రమాదేవి, జవ్వాజి గంగరాజు, జన్ను చిరంజీవిరావు, చక్కా పాండురంగారావు, కొడాలి సోమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

నారాయణ పాఠశాలలో....

నారాయణ పాఠశాలలో జరిగిన తెలుగు భాష దినోత్సవంలో పాఠశాల డీన్ బి. సురేష్, గిడుగు రామ్మూర్తిపంతులు తెలుగు భాషాభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. మాతృ భాషాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు సంస్కృతి సంప్రదాయాలతో పలు గీతాలను ఆలపించారు. ప్రిన్సిపాల్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో....

తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఎస్టీయూ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎ.ఎఫ్.సి. పాఠశాలలో గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. చంద్రశేఖర్, గుడివాడ అధ్యక్ష, కార్యదర్శులు, పరసా శ్రీను, పి.వి.ఎన్.డి. ప్రసాద్, ఎస్టీయూ నాయకులు ఎన్.వై. ప్రసాదరావు, కె.జె. డానియేలు, ఎఎఫ్‌సి స్కూల్ అడ్మినిస్ట్రేటర్ ఝాన్సీలక్ష్మి, పవన్‌కుమార్, శివనాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

నందివాడ: రైతులకు, పశుపోషకులకు సేవలందించడంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని పశుసంవర్ధక సంచాలకులు ఎం.ఎస్.ఎ. దివాకర్ హెచ్చరించారు. మండలంలోని పోలుకొండ పశువైద్యశాలను వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం దివాకర్ పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. పశువులకు ఇచ్చే మందులు, రైతులకు ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలు అందే తీరు విషయాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. రుద్రపాక పశువైద్యశాలకు పూర్తిస్థాయి వైద్యుడిని నియమించాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపామన్నారు. పోలుకొండ పశువైద్యశాల భవనాన్ని పునర్నిర్మించేందుకు రూ. 15 లక్షలు మంజూరవుతాయన్నారు. అనంతరం నట్టల నివారణ టీకాలను పశువులకు వేశారు. మండల టీడీపీ అధ్యక్షుడు ఆరేకపూడి రామశాస్త్రిని పశువైద్యశాల అభివృద్ధికి సహకరించాలని దివాకర్ కోరారు.

సమయపాలన పాటించకుంటే ఇంటికే

ఉద్యోగులకు మునిసిపల్ చైర్మన్ 'యలవర్తి' హెచ్చరిక

గుడివాడ టౌన్: మున్సిపల్ ఉద్యోగులు సమయపాలన పాటించకుంటే ఇంటికి పంపాల్సి ఉంటుందని మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అసెంబ్లీ నిర్వహించి జనగణమన జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతిరోజూ కార్యాలయం ఉద్యోగులు ఉదయం 10.30 గంటలకల్లా ఆఫీసుకు చేరుకోవాలన్నారు. 10.40 గంటల లోపు హాజరు నమోదు చేసుకోవాలన్నారు. ఆలస్యంగా వచ్చేవారికి హాజరు నమోదుకాదన్నారు. హెచ్‌ఓడీలు ఆలస్యంగా వచ్చిన ఉద్యోగులకు హాజరు నమోదు చేస్తే ఉద్యోగితోపాటు అధికారులు కూడా ఇంటికెళ్ళాల్సి వస్తుందని హెచ్చరించారు. 10.45 గంటలకు వారి వారి సీట్ల వద్ద నుంచొని అసెంబ్లీ నిర్వహించాలని, ఆ సమయంలో జాతీయ గీతాలాపన చేయాలన్నారు. ప్రతి ఫిర్యాదు కాగితం ఫైల్ చేయాలన్నారు. ప్రజా ఫిర్యాదులు పట్టించుకోవడం లేదని ఫిర్యాదులు చేస్తున్న క్రమంలో ఈ చర్యలు తీసుకుంటామని యలవర్తి చెప్పారు. అదేవిధంగా ప్రతి గురువారం స్వచ్ఛ భారత్ సాయంత్రం 4.30 గంటల నుంచి 5 గంటల వరకు ప్రతి సెక్షన్‌లో నిర్వహించాలన్నారు. కార్యాలయం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సమావేశంలో తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్‌కుమార్, ఎంఈ చౌదరి, డీఈలు కుబియా, పాత్రుడు, ప్రవీణ్, ఏఈలు, కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

లో ఓల్టేజ్‌పై గ్రామస్థుల ఆందోళన


కొత్తవరం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

గుడ్లవల్లేరు: కొత్తవరం గ్రామంలో లో ఓల్టేజ్ సమస్యపై ప్రజలు ఆందోళనకు దిగారు. మంగళవారం రాత్రి కొత్తవరం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించేందుకు ఆ ప్రాంత ప్రజలు అక్కడకు చేరుకున్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఉన్న లైన్ హెల్పర్ కృష్ణమూర్తికి గత నెలరోజులుగా తాము పడుతున్న అవస్థలను ఏకరువు పెట్టారు. అయితే సమస్య తమ స్థాయిలోది కాదని ఆయన చెప్పారు. ఆ ప్రాంతంలో 15 కెవి ట్రాన్స్‌ఫారం ఉందని, లోడు కెపాసిటీని బట్టి 63 కెవి సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. గత నెల 28న తాము అంచనాలు పైకి పంపామని, ట్రాన్స్‌ఫార్మర్ రావలసి ఉందని, రాగానే ట్రాన్స్‌ఫార్మర్ బిగించి లో ఓల్టేజ్ సమస్యను అధిగమిస్తామని ప్రజలకు నచ్చచెప్పారు. అయితే నెలరోజులుగా తాము ఇబ్బంది పడుతున్నా పరిస్థితి ఉన్నతాధికారులు తెలుసుకోకుండా ట్రాన్స్‌ఫార్మర్ పంపడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఉన్నతాధికారులకు పరిస్థితి చెప్పాల్సిన బాధ్యత లేదా అంటూ గ్రామస్థులు మండిపడ్డారు. అయితే తాము పైకి ఎప్పటికప్పుడు సమస్య తీవ్రతను చెబుతూనే ఉన్నామని హెల్పర్ చెప్పారు. కాగా గ్రామానికి చెందిన టీడీపీ నేత మల్లిపెద్ది సుబ్రహ్మణ్యచౌదరి విద్యుత్ శాఖ ఏడీతో ఫోన్‌లో మాట్లాడి ఇక్కడ పరిస్థితి వివరించారు. ప్రజలు దర్నాకు సిద్ధమయ్యారని చెప్పగా ఈ ఒక్కరోజు అవకాశం ఇవ్వమని, బుధవారం సాయంత్రానికల్లా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామని ఏడీ ఫోన్ ద్వారా హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ఆందోళనను విరమించారు.

రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

గుడివాడ టౌన్: రైల్వే ఉద్యోగుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘం డివిజనల్ సెక్రెటరీ ఆమంచి వెంకటేశ్వరరావు చెప్పారు. ఉద్యోగులు, కార్మికుల సమస్యలు తెలుసుకునేందుకు ఎంప్లాయిస్ సంఘ గుడివాడ బ్రాంచ్ నేతలతో కలిసి మదురానగర్ నుంచి మచిలీపట్నం వరకు మంగళవారం గ్రీవెన్స్ డ్రైవ్ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ట్రాక్‌మెన్ల పనిభారం పెరిగిందన్నారు. ఎల్‌సి గేట్లలో పనిభారం 12 గంటల నుంచి 8 గంటలకు తగ్గించాలని కోరతామన్నారు. 7వ పే కమీషన్ మంజూరులో అన్యాయం జరుగుతోందని వాపోయారు. ఎలక్ట్రికల్, టెలికాం, ఇంజినీరింగ్ విభాగంలో సిబ్బంది కొరత ఉందని, ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల, కార్మికుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరలో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గుడివాడ సంఘ బ్రాంచ్ సెక్రెటరీ సిహెచ్. శివశంకరరావు, చైర్మన్ డి.ఎం. రవీంద్రబాబు, మెకానికల్ బ్రాంచ్ సెక్రెటరీ రమేష్, శ్రీనివాసరావులు, అబ్రహం, రవి, దిలీప్, ఎస్. శ్రీను, బాషా తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించండి

గుడివాడ టౌన్: ప్రభుత్వ రిజర్వు స్థలాన్ని కబ్జా చేస్తున్నారని, కేసు పెడితే వారిని వదిలి తమను పోలీసులు ఇబ్బందులు పెడుతున్నారని బేతవోలుకు చెందిన గుర్రాల సుబ్బారావు సోమవారం మీకోసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చారు. మంగళవారం వినతిపత్రంలోని అంశాలను వివరిస్తూ బేతవోలులో ఏఎన్ఆర్ కళాశాల రోడ్డు పక్క రిజర్వుస్థలం 2009లో కబ్జా చేసి అక్కడ గుడికట్టారని అప్పటి కలెక్టర్ రిజ్వికి అర్జీ పెట్టామని, చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారన్నారు. ఈ క్రమంలో కబ్జా చేసిన వారు తమ కుటుంబాన్ని వేధిస్తున్నారని, పోలీస్‌స్టేషన్‌లో కేసు పెట్టినా పట్టించుకోలేదని వాపోయారు. ఇటీవల తమ ఇంటి ఆవరణలోకి వచ్చి తమ దొడ్లో సెల్‌ఫోన్‌లతో, కెమెరాలతో ఫొటోలు తీశారని, ఎందుకు తీస్తున్నారని అడుగగా ఇష్టమొచ్చినట్టు మాట్లాడారని సుబ్బారావు తెలిపారు. ఈ విషయంపై వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, విచారణ జరిపించి తమ కుటుంబానికి రక్షణ కల్పించి న్యాయం చేయాలని వినతిపత్రంలో సుబ్బారావు కోరారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఎంపీపీ కనకదుర్గ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కనకదుర్గ...హాజరైన ఉపాధ్యాయులు

గుడివాడ రూరల్: ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు పేద, మధ్య తరగతి వారని, వారికి పాఠశాలలో విద్యతోపాటు మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంపీపీ బోయిన కనకదుర్గ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులకు వివిధ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ పాఠశాలల్లో కనీసం తాగునీటి వసతి, మధ్యాహ్న భోజనం సక్రమంగా ఉండే విధంగా చూడాలన్నారు. చక్కటి నడవడిక, క్రమశిక్షణ నేర్పాలన్నారు. ప్రతి విద్యార్థి గురువుపై ఎంతో నమ్మకంతో ఉంటాడని, వారి నమ్మకాన్ని నిలబెడుతూ చక్కటి విద్యను అందించాలని కోరారు. ఎంపీడీవో కె. జ్యోతి మాట్లాడుతూ గురువు బాధ్యతలను విస్మరించవద్దని, పిల్లలు హృదయాలలో ఉండడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రతి వ్యక్తి ఎంతటి ఉన్నత స్థానానికి ఎదిగినా తన చిన్ననాటి గురువుని మర్చిపోరన్నారు. తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన మాట్లాడుతూ పిల్లలకు, గురువుకు చక్కటి అవినాభావ సంబంధం ఏర్పడాలన్నారు. ఎంతటి సాంకేతికంగా అభివృద్ధి చెందినా గురువుకు ఉన్న ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదని చెప్పారు. ఎన్ని తరాలు మారినా ఉపాధ్యాయుడి విలువ ఎప్పటికీ తగ్గదన్నారు.

ఎంఈవో గంటా చినవెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులకు చక్కటి విద్యాబోధన చేస్తూ వారి తల్లిదండ్రులకు కూడా విద్య విలువను తెలియచేయాలని కోరారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ అంకితభావంతో పనిచేసి ఈ సంవత్సరం 10వ తరగతి ఉత్తీర్ణత శాతం నూరుశాతం ఉండే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతి పాఠశాలలో ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక, యూపీ, ఉన్నత పాఠశాలల, రూరల్, అర్బన్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్సభ సెక్రటరీ జనరల్ డి) లోక్సభ స్పీకర్

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ట సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్శర్మ
సి) రామ్నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణానంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.

పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ

టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)

అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11

ఫలితాల విడుదల: 2018 మార్చి 20

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10

వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు వ్యవధి: ఏడాది

అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16

వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

సినిమాలు

కైకలూరు
వెంకటరమణ : అర్జున్‌రెడ్డి
విజయలక్ష్మి : జయ జానకి నాయక
మాగంటి : వివేకం

ముదినేపల్లి
పూర్ణిమ : జయ జానకి నాయక

పెదలంకలో వనం-మనం


మొక్కలు నాటుతున్న టీడీపీ నేతలు

కలిదిండి : మండలంలోని పెద లంక గ్రామంలో మంగళవారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా టీడీపీ నేతలు పెదలంక-మట్టగుంట రోడ్డు వెంబడి మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు దున్న భోగేశ్వరరావు, చంద్రసేనుడు, దున్న రామా రావు, పోకల శ్రీనుబాబు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

భామ్‌సెఫ్ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

మండవల్లి: విజయవాడలో వచ్చే నెల 2, 3వ తేదీల్లో జరిగే ఆల్ ఇండియా బీసీ మైనార్టీ కమ్యూనికేషన్ ఎంప్లాయీస్ (భామ్‌సెఫ్) ఆధ్వర్యంలో జరుగుతున్న 20వ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని భామ్‌సెఫ్ జిల్లా ఇన్‌చార్జ్ డి. రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండవల్లిలో మంగళవారం జనసమీకరణ కొరకు పలువురికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సదస్సుకు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీకు చెందిన మేధావులు, శ్రేయోభిలాషుల, విద్యార్థులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

బెల్టుషాపు నిర్వాహకుడి బైండోవర్

కలిదిండి : మండలంలోని గురవాయి పాలెం గ్రామంలో బెల్టుషాపు నిర్వహిస్తున్న భూపతి రాజశేఖర్‌ను ఎక్సైజ్ అధికారులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. మద్యం సీసాలు అమ్ముతుండగా పట్టుబడి రాజశేఖర్‌ను తహసీల్దార్ ఎదుట హాజరు పరచగా బైండోవర్ కేసు నమోదుచేసి రూ. 10 వేలు జరిమానా విదించారని ఎక్సైజ్ సీఐ రమణ తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ శ్రీధర్, హెడ్‌కానిస్టేబుల్ రంగారావు, నాగార్జులను పాల్గొన్నారు.


బెల్టుషాపు నిర్వాహకుడితో ఎక్సైజ్, రెవెన్యూ అధికారులు

తెలుగు భాష కన్నతల్లి వంటిది

సాహితీ మిత్రుల ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకటనారాయణ

కైకలూరు: దేశ భాషలందు తెలుగు లెస్సా అని మహనీయులు పేర్కొన్నారని, అలాంటి భాష పట్ల విద్యార్థిదశ నుండే అవగాహన కలిగి ఉండాలని సాహితీమిత్రుల ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకటనారాయణ అన్నారు. మంగళవారం కైకలూరు జాగృతి స్కూల్‌లో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సాహితీమిత్రుడు చింతపల్లి వెంకటనారాయణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెంకటనారాయణ మాట్లాడుతూ తెలుగు భాష కన్నతల్లివంటిదని, నేటి సమాజంలో ప్రజలకు ఆంగ్ల భాషపై ఉన్న వక్కువ తెలుగుభాషపై ఉండడం లేదని అన్నారు. తెలుగుభాషను విస్మరిస్తే కన్న తల్లిని విస్మరించినట్లేనని, గిడుగు రామ్మూర్తి తెలుగు వ్యవహారిక భాష కొరకు తన జీవితాన్ని ధారపోశారని, అలాంటి మహనీయుడు ఆశయాలకు అనుగుణంగా నేటి యువత భాష పట్ల మక్కువ చూపాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్. సురేష్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వనితా కార్డు'లపై విస్తృత ప్రచారం

ముదినేపల్లి : రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులకు వనితా కార్డుల ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతున్నాయని గుడివాడ ఆర్టీసీ డిపో మేనేజర్ బాలాజీ దయాళ్ తెలిపారు. మునేపపల్లి మండలంలో మంగళవారం ఆయన ఆర్టీసీ అధికారులు, సిబ్బందితో కలిసి వనితా కార్డులపై ప్రచారం నిర్వహించి వందమందికి వివిధ గ్రామాల్లో వనితాకార్డులను అందజేశారు. ఒక్కో వనితాకార్డుపై కుటుంబంలోని ఐదుగురు సభ్యుల వరకు రాయితీ చార్జీపై ప్రయాణించే అవకాశం ఉంటుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు. ప్రతిరోజు వందమంది ప్రయాణికులకు వనితాకార్డులను ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, రూ. 100 చెల్లించి వనితా కార్డులు పొందితే ఏడాది పొడవునా ప్రయాణికులకు రాయితీ రావడమేకాక ప్రమాద బీమా కూడా వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాటు ఆర్టీసీ అధికారి వీరభద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.


సింగరాయపాలెంలో వనితా కార్డులు అందజేస్తున్న గుడివాడ ఆర్టీసీ డీఎం దయాళ్

భగవద్గీత పోటీల్లో జిల్లాస్థాయికి తపస్వీ ఎంపిక

కైకలూరు: శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కైకలూరు శ్రీమన్నరాయణగోష్టి నిర్వహించిన భగవద్గీత పోటీల్లో నేషనల్ విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించారు. వికాస తరంగణి రజతోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ పోటీల్లో స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి బిహెచ్. తపస్వీ నాగార్జున మండల స్థాయిలో ప్రథమ బహుమతిని సాధించి, జిల్లా స్థాయికి ఎంపిక కావడం పట్ల పలువురు అభినందించారు. ఆలయ మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు, రామలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ కెకెబాబు బహుమతిని అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్, గోష్టి అధ్యక్షురాలు హేమలత తదితరులు పాల్గొన్నారు.


భగవద్గీత పోటీల్లో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థి తపస్వీ నాగార్జునకు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

పేదలకు దుస్తుల పంపిణీ

కైకలూరు: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు వారోత్సవాల సందర్భంగా పేదలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నియోజకవర్గ నాయకుడు నల్లగోపుల చలపతి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం కైకలూరు శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పేదలకు చీరలను పంపిణీ చేసి, అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు, సబ్‌జైలులో ఖైదీలకు పండ్లను పంపిణీ చేశారు. గత మూడు రోజులుగా పవన్ కల్యాణ్ పుట్టినరోజు వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి బలరామ్, కొల్లి వరప్రసాద్, తులసి పూర్ణ, తోట లక్ష్మి, చెన్నంశెట్టి శ్రీనివాసరావు, నందకిషోర్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.


దుస్తులను పంపిణీ చేస్తున్న జనసేన పార్టీ నాయకులు


విద్యార్థులకు పరీక్ష నిర్వహిస్తున్న ఎంఈవో

విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు

ముదినేపల్లి : 'చిట్టిచేతులు' కార్యక్రమం క్రింద ముదినేపల్లి మండలంలో విద్యాశాఖ మంగళవారం సామర్థ్య పరీక్షలను విద్యార్థులకు నిర్వహించింది. ఎంఈవో శ్రీనివాస్ గురజ-1 పాఠశాలలో హెచ్ఎం ప్రశాంతి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.

టీడీపీ విజయానికి బూత్ కమిటీల పటిష్టం


బూత్ కమిటీ సభ్యుల నియామక పత్రాలను అందజేస్తున్న జయమంగళ

కైకలూరు: రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయానికి బూత్ కమిటీలను పటిష్టం చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. కైకలూరు మండలం శృంగవరప్పాడు, పందిరిపల్లిగూడెం గ్రామాల్లో మంగళవారం టీడీపీ బూత్ కమిటీ సభ్యుల ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టంగా ఉంటేనే విజయం సాధించేందుకు దోహదపడుతుందని అన్నారు. కార్యక్రమంలో కొల్లేరు అభివృద్ధి సంఘ ప్రధాన కార్యదర్శి బలే ఏసురాజు, ఎంపీటీసీ సభ్యుడు సైదు రాంబాబు, మాజీ ఎంపీటీసీ పొన్నం బండా శ్యామ్‌బాబు, ఆయా గ్రామాల పెద్దలు జల్లూరి వెంకన్న, ఘంటసాల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం నేడు

కైకలూరు: విశ్రాంత ఉద్యోగులు, పోలీసుల కుటుంబ సభ్యులకు, ఆరోగ్య బీమాదారులకు గౌతమి నేత్రాలయం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం కైకలూరులో నిర్వహిస్తున్నట్లు పెన్షనర్ల అధ్యక్షుడు కె. రాజేశ్వరరావు తెలిపారు. కైకలూరు తాలూకా సెంటర్‌లోని ఎన్జీవోస్ భవనం నందు వైద్య శిబిరం నిర్వహించబడునని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కేసుల పరిష్కారానికి చొరవ చూపాలి


మాట్లాడుతున్న న్యాయమూర్తి సత్యకుమారి

కైకలూరు: జాతీయ మెగా లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించుకునే విధంగా చొరవ చూపాలని న్యాయమూర్తి ఎం. సత్యకుమారి అన్నారు. కైకలూరు కోర్టులో పోలీస్, ఎక్సైజ్, బార్ అసోసియేషన్ సభ్యులకు లోక్‌అదాలత్‌పై మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులన్ని లోక్‌అదాలత్ ద్వారా పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. కక్షిదారులతో చర్చించి రాజీ ప్రయత్నాలను చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ రవికుమార్, ఎస్సైలు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా గణేష్ ఉత్సవాలు


శ్రీహరిపురంలో వినాయకుడికి పూజలు జరుపుతున్న భక్తులు

ముదినేపల్లి : గణేష్ నవరాత్రులు ముదినేపల్లిలో మండలంలో వైభవంగా సాగుతున్నాయి. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుడి విగ్రహాల వద్ద భక్తుల లడ్డుల వేలం నిర్వహించారు. ముదినేపల్లిలో ట్యాక్సీ డ్రైవర్లు, మోటారు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను భక్తులు పూజలు జరిపారు. మండలంలోని శ్రీహరిపురం, పెదగొన్నూరు, పెదపాలప్రు, ముదినేపల్లి, చేవూరుపాలెం తదితర గ్రామాల్లో వినాయకుడి నవరాత్రుల ఉత్సవాలు జరుగుతున్నాయి.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కలిదిండి : మండలంలోని పెదపుట్లపూడిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాత శివరామప్రసాద్ ఆర్థిక సాయంతో రూ. 12 వేలు విలువ గల ప్లేట్లు, గ్లాసులను సర్పంచ్ నడకుదిటి నాగమణి, ఎంఈవో నరేష్ కుమార్‌లు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు సాయమందించడానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రసేనుడు, నడకుదిటి శ్రీనివాసరావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫిజియోథెరపి దినోత్సవం 8న

పామర్రు : ప్రపంచ ఫిజియోథెరపి దినోత్సవాన్ని సెప్టెంబరు 8వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్లు ఫిజియోథెరపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎల్.ప్రభాకర్ తెలిపారు. సంఘ జిల్లా సమావేశం పామర్రులో మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్, పంచాయతీశాఖ మంత్రి నారా లోకేష్ హాజరవుతారన్నారు. ఉత్సవ నిర్వహణకు జిల్లా సంఘం తరపున రూ. 50 వేల చెక్కును రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుభానికి అందజేశారు. జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజీవ్, కన్వీనర్ దారం నరేష్ తదితరులు పాల్గొన్నారు.



దళిత ఐక్యవేదిక ఇచ్చిన రూ.20వేల మందులను డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో సీతమ్మకు అందజేస్తున్న ఎమ్మెల్యే కల్పన



శిబిరంలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దళిత ఐక్య వేదిక నాయకులు

సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

● పాములలంకలో జ్వరాలపై ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన ● దళిత ఐక్యవేదిక అందజేసిన మందుల పంపిణీ

పాములలంక(తోట్లవల్లూరు) : పాములలంకలో ప్రబలుతున్న విషజ్వరాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి మెరుగైన వైద్యం అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. పాములలంక జ్వరం బాధితులకు పామర్రు, పెనమలూరు నియోజకవర్గాల దళిత ఐక్య వేదిక సంఘాల నేతలు రూ.20వేల విలువ గల మందులు, రూ.30వేల విలువ పండ్లను ఎమ్మెల్యేతో పంపిణీ చేశారు. కల్పన మాట్లాడుతూ పాములలంక ప్రజలకు సహాయం చేసేందుకు దళిత ఐక్య వేదిక నాయకులు చేపట్టిన సహాయ కార్యక్రమం అభినందనీయమన్నారు. 20 రోజులుగా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి డాక్టర్లు వైద్యసేవలు అందిస్తున్నారని, అయినా ముగ్గురు మృతి చెందడం ఆందోళన, భయం కలిగిస్తోందన్నారు. జ్వరాల సమస్యను వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలిపారు. డీఎంఅండ్‌హెచ్‌వో శాస్త్రితో ఫోన్‌లో మాట్లాడి పాములలంక ప్రత్యేక వైద్య శిబిరం వద్ద ఒక ప్రవేటు అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని, అలాగే రాత్రి సమయంలో కూడా వైద్యులను కొనసాగించాలన్నారు. తక్షణ చర్యలు తీసుకుంటానని శాస్త్రి తెలిపారని కల్పన చెప్పారు.

దళిత ఐక్య వేదిక నాయకుడు వేమూరి కృష్ణబాబు మాట్లాడుతూ పాములలంకలో టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు ఉన్నప్పటికి ప్రభుత్వ వైద్యులు దాచిపెడుతున్నారని ఆరోపించారు. ఉయ్యూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్సకు వచ్చిన 41 మంది పాములలంక జ్వర బాధితులకు డెంగ్యూ పాజిటీవ్ తేలిందని డాక్టర్ తెలిపారన్నారు. ప్రభుత్వం మెరుగైన వైద్య సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత నాయకులు కొండా ప్రవీణ్‌కుమార్, పెనుమాల నాగకుమార్, వేమూరి కృష్ణబాబు, నడకుదురు రాజేంద్ర, దేవరపల్లి రాజారావు, పెగ్గెం ప్రసాద్, చింతలపూడి సుబ్బారావు, దారం రవిరాజు, నాగిపోకు కోటేశ్వరరావు, బేతపూడి జోగేశ్వరరావు, ఎం.మహేశ్వరరావు, టీడీపీ అధ్యక్షుడు వీరపనేని శివరాంప్రసాద్, సర్పంచ్ పాముల శ్రీనివాసరావు, మూడే శివశంకర్, చింతా శ్రీనివాసరావు,(రాజా), కళ్ళం వంశీకృష్ణారెడ్డి, వల్లభాపురపు జగదీష్, చెన్నుపాటి పూర్ణచంద్రరావు, నెక్కలపూడి మురళీ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు ప్రాధాన్యమివ్వాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమారి

పామర్రు: విద్యతోపాటు క్రీడలకు విద్యార్థులు ప్రాధాన్యమివ్వాలని టీఎస్సార్ అండ్ ఈఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణకుమారి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులతో ప్రదర్శన నిర్వహించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని క్రీడా దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. 1926 నుంచి 1948 వరకు ధ్యాన్‌చంద్ క్రీడా జీవితంలో 400 పైగా గోల్స్ సాధించారన్నారు. క్రీడలు, ఆరోగ్యంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలను వివరించారు. అధ్యాపకులు బి.దేవజయరాజ్, బి.సుధాకరరావు, డాక్టర్ ఎ.కేదారి, రాజేష్, సుజాత, ఇందిర, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, ఎం.ఆర్.ఎస్.కుమార్ పాల్గొన్నారు.



పామర్రు డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవ ప్రదర్శన

వ్యాధుల ప్రబలకుండా ముందస్తు చర్యలు

పీహెచ్‌సీ వైద్యాధికారి అర్పిత

పెదపారుపూడి : వర్షాకాలంలో రోగాలబారిన పడకుండా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వెంట్రప్రగడ పీహెచ్‌సీ వైద్యాధికారి అర్పిత అన్నారు. మోపర్రులో మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అర్పిత మాట్లాడుతూ 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా ఆరుగురికి మాత్రం జ్వరాలు ఉన్నాయన్నారు. వారికి డెంగ్యూ, మలేరియా రాపిడ్ పరీలు చేశామన్నారు. వారివి మామూలు జ్వరాలేనన్నారు. రోగులకు మందులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఎటువంటి అనారోగ్యం ఉన్నా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఎంపీహెచ్‌వో మూర్తి, సీహెచ్‌వో రాజేశ్వరి, సూపర్‌వైజర్ సునీల్, ఏఎన్ఎం ఉమామహేశ్వరి పాల్గొన్నారు.



మోపర్రులో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి అర్పిత

పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాక్సిన్

పెదపారుపూడి : గాలికుంటు వ్యాధి సోకకుండా పశుపోషకులు సరైన వైద్యం అందించాలని పశు వైద్యాధికారి క్రాంతికిరణ్ అన్నారు. వెంట్రప్రగడ పశువైద్య కేంద్రంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాక్సిన్‌వేశారు. క్రాంతికుమార్ మాట్లాడుతూ సెప్టెంబరు 25వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ప్రతి పశువుకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఇప్పటి వరకు 22 సార్లు టీకాలు వేయడం జరిగిందన్నారు. సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానితులు కనిపిస్తే.. సమాచారం ఇవ్వండి

ఎస్సై సందీప్

పెదపారుపూడి: గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పెదపారుపూడి ఎస్సై డి.సందీప్ అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం మాట్లాడుతూ కొత్త వ్యక్తులు ఇళ్లకు వచ్చి మార్కెట్ ఫీల్డ్‌లో పనిచేస్తున్నామని, తమ వద్దఉన్న వస్తువులు కొనుగోలు చేయాలని మాయమాటలు చెప్పి దొంగతనాలకు పాల్పడుతారు. రాత్రి 10 గంటల సమయాల్లో రోడ్లపై సంచరించవద్దని, రచ్చబండల వద్ద కూర్చున్న వారిపై చర్యలు తీసుకంటామన్నారు. రోడ్ల వెంట మద్యంతాగి అసభ్యంగా ప్రవర్తించే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై చర్యలు తప్పని ఎస్సై హెచ్చరించారు.

చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ

పెదపారుపూడి : చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంతో పంచాయతీలకు అదాయాన్ని సమకూర్చుకోవచ్చునని జిల్లా ట్రైనింగ్ మేనేజర్ రామనాథం అన్నారు. పెదపారుపూడిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మంగళవారం గుడివాడ, గుడ్లవల్లేరు, పెదపారుపూడి మండలాల కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. రామనాథం మాట్లాడుతూ గ్రామాల్లో సేకరించిన తడి పొడి చెత్తలను డంపింగ్ కేంద్రంలో వేరు చేసుకోవాలన్నారు. అనంతరం వర్మీకంపోస్టు తయారయ్యే విధానాన్ని వివరించారు. వర్మీని రైతులకు విక్రయించడం ద్వారా పంచాయతీకి ఆదాయం సమకూరుతుందన్నారు. ప్రతి గ్రామంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసుకుని గ్రామాలు స్వచ్ఛత దిశగా పయనించాలని కోరారు. ఎంపీపీ కాజా విజయలక్ష్మి, సర్పంచ్ గారపాటి శ్రీలక్ష్మి, ఎంపీడీవో బొజ్జగాని శ్రీనివాసరావు, కార్యదర్శులు రాధిక, ఎలీషారావు, పిచ్చియ్య, నరసింహారావు, ఈశ్వరి, పూర్ణచంద్రరావు, ఎఫ్‌పీసీ గంటా కృష్ణవేణి, రాష్ట్ర కార్యదర్శుల సంఘ యూనియన్ నాయకులు జి.టి.వి.రమణ, సర్పంచ్‌లు సాయిల ప్రమీలారాణి, జాస్తి రామచంద్రారాజు, ఎంపీటీసీ సభ్యురాలు కోటె లత తదితరులు పాల్గొన్నారు.



కేంద్రంలో శిక్షణ పొందుతున్న గుడివాడ, గుడ్లవల్లేరు, పెదపారుపూడి అధికారులు



తోట్లవల్లూరులో ట్రాక్టర్‌పై ఊరేగుతున్న గణనాథుడు

గణేష్ నిమజ్జనాలు

తోట్లవల్లూరు : తోట్లవల్లూరులో రెండు గణేష్ విగ్రహాలను మంగళవారం నిమజ్జనం చేశారు. పీహెచ్‌సీ బజారులో వినాయకుడిని, విద్యుత్ సబ్‌స్టేషన్ రోడ్డులో గౌడ రామాలయం వద్ద వినాయకుడిని ట్రాక్టర్‌లపై అలంకరించి గ్రామోత్సవం చేశారు. భక్తులు ఆనందోత్సాహాలతో నృత్యాలు చేస్తు గ్రామంలో ఊరేగించారు. అనంతరం కేఈబీ కెనాల్‌లో నిమజ్జనం చేశారు.

ప్రత్యేక పూజలందుకుంటున్న గణనాథులు

మొవ్వ (కూచిపూడి): గణనాథులు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. ఇప్పటికే పలు చోట్ల నిమజ్జనాలు నిర్వహించారు. చినముత్తేవి, మొవ్వ, కూచిపూడి, పెదపూడి తదితర గ్రామాల్లో చలువపందిళ్లు వేసి విద్యుద్దీపాలంకరణలో ఏర్పాటు చేసిన గణనాథులకు విశేష పూజలు నిర్వహిస్తున్నారు. 9 రోజుల పూజా కార్యక్రమాల అనంతరం జరిగే నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

పామర్రులో సినిమాలు

శివరామ: అర్జున్‌రెడ్డి
గగన్‌మహల్: ఆనందో బ్రహ్మం

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 30.00, వంగ 25.00, బెండ 12.00, పచ్చిమిర్చి 19.00, కాకర 13.00, బీర 15.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 20.00, క్యారెట్ 46.00, దొండ 19.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 19.00, దోస 13.00, సొర 12/10.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 28.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 27.00, కీర దోస18.00, బీన్స్ 53.00, కాప్సికం 46.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 12/6, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

'విర్చ్యువల్'తో విద్యార్థులకు ప్రయోజనం

టీఎస్సార్ అండ్ ఈఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక తరగతి గది ఏర్పాటు ● రూసా నిధులు విడుదల



విర్చ్యువల్ తరగతి గది ప్రారంభించిన ప్రిన్సిపాల్ కృష్ణకుమారి


పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న తెలుగు అధ్యాపకుడు డాక్టర్ కేదారి

పామర్రు : నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) బీ గ్రేడ్ గుర్తింపు సాధించిన పామర్రు టీఎస్సార్ అండ్ ఈఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విర్చ్యువల్ క్లాస్ రూమ్‌ను రూ. 4 లక్షలతో ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని కళాశాలలను ప్రోత్సహించేందుకు నాక్ పరిశీలించి దీనికి బీ గ్రేడ్‌ను గతంలోనే ఇచ్చింది. దాంతో కళాశాలకు కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలోని రూసా (రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్ష అభియాన్) విర్చ్యువల్ క్లాస్ రూమ్‌కు నిధులను కేటాయించింది. ఇది డిజిటల్ క్లాస్ రూమ్ తరహాలో ఎల్‌ఈడీ ప్రొజెక్టర్ ఏర్పాటును మంగళవారం ప్రిన్సిపాల్ డాక్టర్ జీడిగుంట కృష్ణకుమారి ప్రయోగాత్మకంగా పరిశీలించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తుంది. నాక్ గుర్తింపు ఉన్న కళాశాలలకు 'రూసా' నిధులను సమకూరుస్తుండగా, మిగిలిన వాటికి ప్రభుత్వం అందజేస్తోంది. అందులో భాగంగా విజయవాడ ఎస్ఆర్ఆర్, మొవ్వ కళాశాలల్లోను వీటిని ఏర్పాటు చేస్తున్నారు. పెద్ద ఎల్‌ఈడీ స్క్రీన్ కోసం కళాశాలలో ప్రత్యేక గదిలో ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఫైబర్ నెట్ అనుసంధానం ద్వారా ఇతర కళాశాలల్లో అధ్యాపకుల బోధనలను, పాఠ్యాంశాలను ఇక్కడ నుంచే విద్యార్థులు వీక్షించవచ్చు. ఇతర ప్రాంతాల్లోని అధ్యాపకులతో మాట్లాడే అవకాశం కూడా ఉంటుంది.

డిగ్రీ కళాశాలకు నిధుల జోరు...

నాక్ బీ గ్రేడ్ గుర్తింపుతో డిగ్రీ కళాశాలకు కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలోని రూసా రూ.2 కోట్లు మంజూరు చేసింది. వీటిని మూడు విడతలుగా అందజేస్తారు. భవనాల మరమ్మతులు, రీ మోడల్‌కు తొలుత రూ.70 లక్షలు, నూతన భవనాలకు రూ.70 లక్షలు, బోధనా పరికరాలకు రూ.60 లక్షలు ఇస్తారు. రూ.70 లక్షలతో నూతన భవనాల నిర్మాణానికి జూన్‌లో భూమిపూజ చేశారు.

ఇతర సౌకర్యాలు

కళాశాలలో 15వేల పుస్తకాలతో గ్రంథాలయం, ఆధునిక పరికరాలతో జిమ్, శిక్షణకు ఫిజికల్ డైరెక్టర్, విశాల ఆటస్థలం, ఎల్‌ఈడీ ప్రొజెక్టర్‌తో ఇంగ్లీషు ల్యాబ్, ఉద్యోగాలు సాధించేలా మెటీరియల్‌తో జవహర్ నాలెడ్జి సెంటర్, 20 కంప్యూటర్లతో ల్యాబ్, క్రీడా పరికరాలు ఏర్పాటు చేశారు. బీఏ, బీకాం కంప్యూటర్ సైన్స్ కోర్సుల్లో 95 శాతం ఉత్తీర్ణత సాధిస్తోంది.

విద్యార్థులకు ఎంతో ప్రయోజనం..

ప్రిన్సిపాల్ కృష్ణకుమారి

విర్చ్యువల్ క్లాస్ ఏర్పాటు చేయడం వలన విద్యార్థులు ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఇతర ప్రాంతాల్లోని నిపుణుల బోధనలను ఇక్కడ ఉండే వినే అవకాశం ఉంది. దీని టెస్ట్ సిగ్నల్ పరిశీలించామన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అనేక విషయాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించవచ్చని ప్రిన్సిపాల్ అన్నారు.

కలుపు నివారణకు చర్యలు తీసుకోవాలి : ఏవో

పామర్రు : వరిలో కలుపు నివారణకు చర్యలు తీసుకోవాలని ఏవో బి.రంగనాథబాబు సూచించారు. కురుమద్దాలి, రిమ్మనపూడిల్లో సమగ్ర కలుపు నివారణపై రైతులకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఊద వంటి కలుపు నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అసిలోఫాస్ 400 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేయాలన్నారు. గడ్డిజాతి కలుపు నివారణకు బిస్‌ఫారిబాక్ సోడియం 80 నుంచి 100 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలన్నారు. రైతులతో కలసి పొలంలో పర్యటించి కలుపు మొక్కలను పరిశీలించారు. ఎరువుల వాడకం, సాగునీటి యాజమాన్యంపై అవగాహన కలిగించారు. ఏవో ఉష, ఏఈవో హారిక, ఎంపీఈవోలు కొమ్మకూరి పావని, లక్ష్మి, ఆమోసు, దాసు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తేమతో వరికి తెగుళ్లు ఆశించే అవకాశం

వ్యవసాయ అధికారి సౌజన్య

ఐనపూరు (పమిడిముక్కల): వాతావరణంలో తేమ అధికంగా ఉండటం వలన వరిపైరుకు తెగుళ్లు, పురుగులు ఆశించే అవకాశం ఉందని మండల వ్యవసాయ అధికారి సి.హెచ్.సౌజన్య అన్నారు. ఐనపూరు, లంకపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది జరిగింది. వ్యవసాయశాఖ అధికారులు క్షేత్ర పరిశీలన చేశారు. ఐనపూరులో వరి దుబ్బులను పరిశీలించి రైతులకు పలు సూచనలిచ్చారు. వర్షాలు కురుస్తుండటం వల్ల వాతావరణంలో తేమశాతం అధికంగా ఉందన్నారు. రైతులు తగిన యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. ముదురు నారు నాటిన వరిపొలంలో ఈ తెగులు ఆశించే అవకాశం అధికంగా ఉంటుందన్నారు. తెగులు లక్షణాలు కనిపిస్తే సూడోమోనాస్ ఫ్లోరెస్సిన్‌ను లీటరు నీటికి 10గ్రాముల చొప్పున పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ విస్తరణాధికారి కనుమూరి లక్ష్మణరావు పాల్గొన్నారు.


వరిలో తెగులు సోకిన మొక్కలను పరిశీలిస్తున్న అధికారులు

తెలుగుభాషాభివృద్ధి 'గిడుగు' కృషి

జయంతి సందర్భంగా రామ్మూర్తికి ఘన నివాళి


కూచిపూడిలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

కూచిపూడి : తెలుగుభాషా దినోత్సవాన్ని కూచిపూడి శ్రీసిద్దేంద్ర ఓరియంటల్ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషాభివృద్ధి, తెలుగుభాషా ఔన్నత్యానికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను కొనియాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు తెలుగుతల్లి వేషధారణలతోపాటు విచిత్ర వేషధారణలు ఆకట్టుకున్నాయి. తెలుగుభాష విశిష్టత, గొప్పతనం గురించి అతిథులు వివరించారు. కూచిపూడి శ్రీ సిద్దేంద్ర కళాపీఠం ప్రిన్సిపాల్ వేదాంతం రామలింగ శాస్త్రి, విశ్రాంత బ్యాంక్ అధికారి యేలేశ్వరపు హనుమ రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు కొల్లి జగదీశ్వరరావు, పాగోలు రమేష్‌బాబు, సీఆర్పీ సమర్పణరావు తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల జడ్పీ ఉన్నత పాఠశాలలో..

పమిడిముక్కల: తెలుగుభాషా ఔనత్యాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ఎన్.ఎ.కె.స్వామి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలుగు భాషా ఔన్నత్యాన్ని వివరించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తాడంకి హైస్కూల్లో గిడుగురామ్మూర్తి పంతులు జయంతిని జరిపారు.

పామర్రులో..

తెలుగు భాషా దినోత్సవాన్ని టీఎస్సార్ అండ్ ఈఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. తెలుగు అధ్యాపకుడు డాక్టర్ ఎ.కేదారి మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. తెలుగు భాషోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన గిడుగు తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారన్నారు.

స్త్రీనిధి రుణ పరిమితి పెంపు : వెలుగు సీసీ

ఫతేలంక (పమిడిముక్కల): తీసికున్న రుణాలను సక్రమంగా చెల్లించటం వలన గ్రూపులు మరింత రుణాలను పొంది ఆర్థిక స్వావలంభన సాధించవచ్చని వెలుగు సీసీ ఏసుదాసు అన్నారు. ఫతేలంకలో డ్వాక్రాగ్రూపు సంఘాలకు మంగళవారం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఏసుదాసు మాట్లాడుతూ స్త్రీనిధి పథకం కింద గతంలో రూ. 1.50 లక్షల వరకు ఇచ్చే రుణపరిమితిని రూ. 2.50 లక్షలకు పెంచారన్నారు. చంద్రన్న బీమాను రెన్యూవల్ చేసేందుకు మండలంలో వెట్‌టీంలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇవి కొత్త వారిని చేర్చటంతో పాటు, గడువు ముగిసిన పాలసీదారులను రెన్యూవల్ చేయిస్తారన్నారు. ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవెల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ట సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణానంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

వృద్ధుల సంరక్షణలో ఉన్న పిల్లల్లో నైతిక విలువలు

గుడివాడ (రాజేంద్రనగర్): ప్రతి ఒక్కరూ వృద్ధులను ఆదరించి వారి సంక్షేమం కోసం శ్రమించాలని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ జి. చిత్ర అన్నారు. స్థానిక పాఠశాలలో మంగళవారం గ్రాండ్‌పేరెంట్స్ డే నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్స్ ఉన్న పిల్లల్లో నైతిక విలువలు ఉంటాయని, తప్పనిసరిగా చిన్నారుల ప్రవర్తనపై వారి ప్రభావం ఉంటుందని గుర్తించి ప్రతి ఒక్కరూ వారిని గౌరవించాలన్నారు. ఈ సందర్భంగా గ్రాండ్ పేరెంట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. డీన్ సుమాకిరణ్, ఏజీఎం శ్రీకాంత్, ఐఐటీ ఇన్‌చార్జి రాము తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య సమస్యలపై దృష్టి పెట్టండి



డ్రైనేజ్ పూడిక తీయిస్తున్న ఈవోపీఆర్డీ, సర్పంచ్ రత్నప్రసాద్

నందివాడ: వర్షాలు విస్తృతంగా కురుస్తున్నందున గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చూడాలని ఈవోపీఆర్డీ నాగిరెడ్డి పంచాయతీలను కోరారు. తుమ్మలపల్లి బీసీ కాలనీలో పూడుకుపోయిన సైడ్ డ్రైన్లను షిల్టు తీసే పనులను సర్పంచ్ రత్నప్రసాద్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. కాలనీలో రోడ్ల వెంబడి సైడ్ డ్రైన్లు పూడుకుపోవడంతో పూడిక తీయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వర్షాలు కురుస్తున్నందున సైడ్ డ్రైన్లు పూడికతీయకపోతే పారిశుధ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. ఫలితంగా అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఎప్పటికప్పుడు పూడికను తీయించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

షిర్డీ సాయికి విశేష పూజలు

గుడివాడ టౌన్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక శ్రేటర్‌పేటలోని వాణీసదన్‌లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం వద్ద తోట శివాజీ ఆధ్వర్యంలో షిర్డీసాయి భజన కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అడపా వెంకటరమణ(బాబ్జి), మండలి హనుమంతరావు, పాలేటి చంటి, సుంకర గాంధీ, పంచకర్ల వెంకట్, పట్టపు వేణు తదితరులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.

అంగన్‌వాడీ భవనానికి స్థలం పరిశీలన

గుడివాడ రూరల్: మోటూరు గ్రామంలో అంగన్‌వాడీ స్థలాన్ని పరిశీలిస్తున్నామని ఎంపీడీవో కె. జ్యోతి అన్నారు. మంగళవారం మోటూరు ప్రాథమిక పాఠశాల -2 భవనాన్ని పరిశీలించారు. ఆ ప్రదేశంలో అంగన్‌వాడీ భవనాన్ని నిర్మించడానికి స్థలం అనువుగా ఉన్నది, లేనిది అనే విషయంపై అక్కడి స్థానిక ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. . అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఎంఈవో గంటా చినవెంకటేశ్వరరావు, సీడీపీవో ఎం. సముద్రవేణి, చీకటి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

విధులు సక్రమంగా నిర్వర్తించాలి



సమావేశంలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన

గుడివాడ రూరల్: రేషన్ డీలర్లు విధులు సక్రమంగా నిర్వర్తించాలని తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన అన్నారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో గుడివాడ మండలంలోని రేషన్ డీలర్లకు తహసీల్దార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోస్ విధానం, ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను డీలర్లు వెంటనే అమలు చేయాలని రేషన్ డీలర్లను ఆదేశించారు. ప్రభుత్వం అనేక రకాల జీవోలు తీసుకు వస్తోందని, వీటిల్లో పేర్కొన్న విషయాలను వెంటనే అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మదన్‌మోహన్‌రావు, ఎంఆర్ఐ కృష్ణ సౌజన్య, మండలంలోని డీలర్లు పాల్గొన్నారు.

డివైడర్లపై గ్రీనరీ....పశువులకు గ్రాసం

● లక్షలు వెచ్చించి నాటిన మొక్కలకు పశుగ్రహణం
● రోడ్లపై విచ్చలవిడిగా సంచారం ● ట్రాఫిక్‌కు అవరోధం



లక్షలు వెచ్చించి నాటిన మొక్కలను పశువులు తింటున్న దృశ్యం

గుడివాడ టౌన్: పురపాలక సంఘంలోని డివైడర్లను పచ్చదనం, హరితవనంగా మార్చి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలనే సంకల్పంతో పురపాలక పాలకవర్గం ఉత్సాహం చూపింది. ఈ క్రమంలో నాగవరప్పాడు నుంచి పెదకాలువ సెంటర్ వరకు సెంట్రల్ డివైడర్లపై రూ. 27 లక్షలతో మొక్కలు నాటేందుకు మూడు విభాగాలుగా టెండర్లు పిలిచారు. ఈ క్రమంలో కడియం నుంచి రెండు రకాల మొక్కలను తీసుకువచ్చి డివైడర్లపై నాటారు. ఈ మొక్కల లోపల ముళ్ళు, పైకి ఆకుపచ్చగా ఉండడంతో పశువులు మొక్కలు తినవని భావించారు. అయితే మొక్కలు నాటగానే డివైడర్లపై గ్రిల్స్ ఏర్పాటు చేసి మొక్కలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను అధికారులు పట్టించుకోకపోవడంతో నాటిన మొక్క నాటినట్టే పశువులకు గ్రాసంగా మారి పచ్చదనం పరిహాసంగా తయారైంది. రూ. 27 లక్షలు వెచ్చించి తెచ్చిన మొక్కలు మోడులుగా మిగిలాయి.

పశువుల వల్ల ప్రమాదాలు

పశువులను యథేచ్ఛగా రోడ్లపై వదలడంతో వాహనచోదకులు, పాద చారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రివేళల్లో పశువులు జాతీయ రహదారిపై అడ్డంగా పడుకోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. గతంలో పశువులు కొమ్ములతో వాహన చోదకులను, పాదచారులను పొడవడంతో పలువురు గాయాలపాలవ్వడమేకాక ఇద్దరు మరణించారు. ఇటీవల ఓ యువకుడు పశువు అడ్డం రావడంతో పక్కకు తప్పుకునే ప్రయత్నంలో పశువు ఒక్కసారిగా లేవడంతో ఓ వృద్ధుడు బైక్ ఢీకొని గాయాలపాలై మృతిచెందాడు. ప్రతిరోజూ పశువుల వల్ల ప్రమాదాలు జరుగడం అధికమయ్యాయి.

బందెలదొడ్డికి తరలిస్తాం : యలవర్తి

పశువులను రహదారుల వెంట వదిలితే బందెల దొడ్డికి తరలిస్తాం. బైపాస్‌రోడ్డులో రూ. 10 లక్షలతో ప్రశాంతి నిలయం బందెలదొడ్డి నిర్మాణం జరుగు తోంది. త్వరలో పూర్తవుతుంది. యజమానులు పశువులను వారి ఇంటి వద్ద కట్టేసుకోవాలి. ఆవుల వల్ల ఇప్పటికే ప్రజలు ప్రమాదాలబారిన పడ్డారు. బందెలదొడ్డికి తరలించిన ఆవు యజమానిపై కేసు నమోదు చేసి రూ. 2 వేలు జరిమానా విధిస్తాం.

సిద్ధేశ్వరస్వామి ఆలయంలో గణపతి హోమం



గుడ్లవల్లేరు సిద్ధేశ్వరాలయంలో లక్ష్మీ గణపతి హోమం నిర్వహిస్తున్న వేద పండితులు

గుడ్లవల్లేరు: గణేష్ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీమద్‌గంగా పార్వతి సమేత సిద్ధేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వినాయకుని పూజా కార్యక్రమాల్లో మంగళవారం ఈడ్పుగంటి ప్రసాద్ దంపతులు, జనార్దన దంపతులు వెంకటేశ్వర దంపతులతోపాటు మరో రెండు జంటలు పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం సాయంత్రం నిర్వహించిన లక్ష్మీ గణపతి హోమంలో ఈ దంపతులు పాల్గొన్నారు. పూజాది కార్యక్రమాలను వేద పండితులు కార్తీకేశర్మ బృందం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ కొసరాజు వెంకటాద్రి(పెదబాబు), ఆలయ డైరెక్టర్ అన్నే ప్రసాదరావు, స్వామి, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు జంగం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నందివాడలో



వినాయకునికి పూజలు చేస్తున్న రామశాస్త్రి కుటుంబ సభ్యులు

నందివాడ: మండలంలోని పోలుకొండ చినవంతెన వద్ద వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వంతెన వద్ద ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రతిరోజు పూజా, భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయకునికి మండల టీడీపీ అధ్యక్షుడు ఆరేకపూడి రామశాస్త్రి - విజయలక్ష్మి దంపతులు, ఆయన కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాయిభజన అందరిని ఆకట్టుకుంది. ప్రధాన సెంటర్లలో ఏర్పాటుచేసిన వినాయకుని పందిరి వద్ద వేడుకలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఎల్.ఎన్.పురం గ్రామంలో కొత్త, పాత సెంటర్ల వద్ద ఏర్పాటు చేసిన వినాయకునికి పూజలు నిర్వహిస్తున్నారు.

వల్లభాయి గణపతిగా...



బుర్రకథ చెప్తున్న కళాకారులు

గుడివాడ టౌన్: స్థానిక మెయిన్‌రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవ స్థానంలో స్వామివారు వల్లభాయి గణపతిగా భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. సోమవారం రాత్రి భజన కాలక్షేపం, కూచిపూడి జానపద నృత్య ప్రదర్శనలు, బుర్రకథ, ఆహుతులను అలరించాయి. దేవస్థానం చైర్మన్ పరిసె వెంకటేశ్వరరావు, మేనేజర్ ఎస్.కె. కిషోర్, ధర్మకర్తలు కాగిత వెంకటేశ్వరరావు, పంచుమర్తి శ్రీనివాసరావు, కనుమూరి భుజంగరావు, తీళ్ళ సూర్యనారాయణ, డాక్టర్ కట్టా రామశేషు, దారం వెంకటేశ్వరమ్మ, గోపాలశాస్త్రి పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	30	కంద	24
వంకాయ	24	బీట్‌రూట్	26
బీర	14	కీరదోస	20
బెండ	14	బీన్స్	52
దొండ	18	కాప్సికం	45
కాకర	12		
మిర్చి	18		
క్యారెట్	45	దోస	12
బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	28
ఉల్లిపాయలు	23	చామదుంప	25
గోరుచిక్కుడు	20	క్యాబేజి	20

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

కమల	: అర్జున్‌రెడ్డి
నటరాజ్ ఏ/సీ	: వివేకం
సాయికృప	: నేనేరాజు నేనేమంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,500 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 28,060 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.41,300 (కేజీ)

రుద్రయాగం

జగ్గయ్యపేటరూరల్: షేర్‌మహమ్మద్‌పేట క్రాస్‌రోడ్డులో ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం నుంచి ఆదివారం వరకు శంకర భారతీ ఆధ్వర్యంలో రుద్రయాగం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 30వ తేదీ విఘ్నేశ్వరపూజ, రుద్రహోమం, 31 నుంచి 2వ తేదీ వరకు మహన్యాస పారాయణ, రుద్రాభిషేకాలు, రుద్రహోమాలు, 3వ తేదీ పూర్ణాహుతితో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. పై కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కటాక్షాన్ని పొందాలని సూచించారు.

నర్సింగ్ శిక్షకులకు సర్టిఫికెట్లు పంపిణీ



సర్టిఫికెట్లు అందజేస్తున్న కర్లపాటి శ్రీనివాసరావు

జగ్గయ్యపేట: కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్‌మెప్మా ఆధ్వర్యంలో బెడ్ సైడ్ నర్సింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు మంగళవారం ట్రస్ట్ చైర్మన్ కర్లపాటి శ్రీనివాసరావు సర్టిపికెట్లు పంపిణీ చేశారు. మదర్ స్ఫూర్తితో నర్సులు సేవలు అందించాలని ఆయన కోరారు. మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

అనుమంచిపల్లిలో వైద్య శిబిరం



వైద్యశిబిరంలో ప్రసంగిస్తున్న ఎస్సై షణ్ముఖసాయి

జగ్గయ్యపేటరూరల్: గ్రామీణ ప్రాంతాలలో సామాజిక సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి సూచించారు. అనుమంచిపల్లిలో మంగళవారం జీఎంఆర్ వరలక్ష్మీ పౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందని, దాన్ని దృష్టిలో ఉంచుకుని పౌండేషన్ వారు గ్రామాల్లో తరచూ వైద్య సేవలు అందించాలని సూచించారు. విజయవాడ ఆంధ్రా హాస్పటల్స్ వైద్యులు అచ్యుతబాబు, శ్రీనివాస్, పల్లవిలు రోగులను పరిశీలించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జీఎంఆర్ టోల్‌ప్లాజా మేనేజర్ ఆర్ రమేష్, కాచవరం నీటి సంఘం అధ్యక్షుడు యానాల గోపిచంద్, మండల కోఅప్షన్ సభ్యుడు జాన్‌మియా, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.



● రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో రావిరాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంపెనీ వైద్యాధికారి కేశవప్రసాద్ 75మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

- జగ్గయ్యపేటరూరల్

భిన్న రూపాల్లో గణనాథుడు



వైవై కాలనీలో సిద్ధి వినాయకుడు

జగ్గయ్యపేట: పట్టణంలో పలు కూడళ్లలో గణనాథులను భక్తమండళ్లు భిన్న రూపాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. వైవై కాలనీలో పర్యావరణ హితమైన మట్టితో తయారుచేసిన గణపతికి రైతు ఆకృతిలో తలపాగా ఏర్పాటు చేసి పూజిస్తున్నారు. చింతలతోపులో భక్తులు సిద్ధి గణపతిని ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. వైవై కాలనీలో పిల్లలను ఆకట్టు కునేలా బెలూన్లతో స్వామి వారిని అలంకరించి పూజలు చేస్తున్నారు.

వాసవీ లైబ్రరీ వీధిలో అన్న సంతర్పణ

జగ్గయ్యపేట: పట్టణంలో వాసవీ లైబ్రరీ వీధిలో వ్యాపారులు, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన భారీ అన్న సంతర్పణను ఆర్యవైశ్య ప్రముఖుడు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సీనియర్ నేత స్వామి బుధజనపాల్



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు స్వామి బుద్ధయ్య, తదితరులు

(బుద్ధయ్య) ప్రారంభించారు. అంతకుముందు మండపం వద్ద మహాలక్ష్మీ వెండి దేవాలయ మహిళా భక్తబృందం సామూహిక విష్ణు సహస్రనామ, లలితా, హనుమాన్ చాలీసా, గోవిందనామ పారాయణం గావించారు. పైకార్యక్రమాల్లో ఎం.సాంబశివరావు, ఆటిపాముల వెంకన్న, నాగేశ్వరరావు, రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానం సమీపంలోని బండి నిరంజన్‌రావు కాంప్లెక్స్ వద్ద గణేష్ నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులలో భాగంగా మంగళవారం రాత్రి హిందు, ముస్లింల యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షుడు నల్లపునేని



పెనుగంచిప్రోలులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ అధ్యక్షుడు వెంకటనారాయణ

వెంకటనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులతోపాటు పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం దుర్వినియోగం చేయవద్దు

ఎస్జీఎస్ ఫ్రెషర్స్‌డేలో మైలాన్ వైస్ ప్రెసిడెంట్ గంగాధర్



పీజీ విద్యార్థుల నృత్యాలు, గంగాధర్‌ను సత్కరిస్తున్న ఎస్జీఎస్ కళాశాల అధ్యాపక బృందం

జగ్గయ్యపేట: సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞాన సమపార్జనకు సరైన రీతిలో వినియోగించుకుంటే మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని ముక్త్యాల మైలాన్ ఫార్మస్యూటికల్స్ వైస్ ప్రెసిడెంట్ జి.గంగాధర్ చెప్పారు. మంగళవారం స్థానిక ఎస్జీఎస్ కళాశాల పీజీ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన నేటి తరం ఆధునిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మైలాన్ హెచ్‌ఆర్ మేనేజర్ సునీల్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలకు కొదవలేదని, ప్రతిభావంతులకు ఉద్యోగాలు వెతుక్కుంటు వస్తున్నాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఈశ్వరయ్యశెట్టి కళాశాలలో ఉన్న సౌకర్యాలు గురించి వివరించారు. కళాశాల ఏవో కే.సత్యనారాయణ, పీజీ ఇన్‌చార్జ్ జీడీవీ ప్రసాద్, వైస్‌ప్రిన్సిపాల్ లతా మంగతాయారు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

దాతల సహకారం సద్వినియోగం చేసుకోవాలి

పెనుగంచిప్రోలు: దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు విద్యలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జడ్‌పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి పేర్కొన్నారు. గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన ఎన్నారై కంచేటి గోపిచంద్ సౌజన్యంతో సుమారు రూ.1.50 లక్షల విలువ చేసే బల్లలను స్థానిక ఎంపీయూపీ పాఠశాలకు ఆయన తండ్రి హనుమంతురావు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గింజుపల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం బల్లలు బహూకరించిన దాత కంచేటి గోపిచంద్, ఆయన తండ్రి హనుమంతురావులను అభినందించారు. సర్పంచ్ పొన్నం రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్‌లు, వేగినేటి గోపాలకృష్ణమూర్తి, యార్ల విశ్వనాథం, ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి, ఎంఈవో నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పొందూరి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



బల్లలను ప్రారంభిస్తున్న జడ్‌పీటీసీ సభ్యురాలు శ్రీదేవి

అనాలోచిత నిర్ణయానికి నిలువెత్తు నిదర్శనం

జగ్గయ్యపేటురూరల్: అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయానికి నిలువెత్తు నిదర్శనం ఈ ఫోటో. ఎన్‌ఆర్‌జీఎస్ పథకం ప్రవేశపెట్టిన తొలినాళ్లలో కూలీల పనులు, హాజరు, తదితర నమోదు కోసం కంప్యూటర్‌లను ఉపయోగించేవారు. తరచూ విద్యుత్ కోతతో కంప్యూటర్‌లు పనిచేయకపోవడం సకాలంలో కూలీలకు చెల్లింపుల్లో వస్తున్న జాప్యాన్ని నివారించేందుకు జిల్లాలో ఎంపిక చేసిన కొన్ని మండలాలకు లక్షలాది రూపాయల విలువైన జనరేటర్‌లను మంజూరు చేశారు. కాంట్రాక్టర్ పొందిన సంస్థ మండలాల్లో జనరేటర్‌లను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన జనరేటర్‌లకు వాడాల్సిన డీజిల్, ఏ నిధుల నుంచి ఖర్చు చేయాలో స్పష్టంగా పేర్కొనకపోవడంతో అటు మండల అధికారులు, ఇటు ఎన్‌ఆర్‌జీఎస్ సిబ్బంది కాని బిగించి సంవత్సరాలు గడుస్తున్నా వాడిన దాఖలాలు లేవు. లక్షలాది రూపాయల విలవైన జనరేటర్ రక్షణకు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో అది ఎండకు ఎండుతూ వానకు తడుస్తోంది. ప్రస్తుతం దాని చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిన పట్టించుకునే నాథుడులేకపోవడం శోచనీయం.



చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో నిరుపయోగంగా జనరేటర్

వినాయక చవితి ప్రాశస్త్యంపై పోటీలు

జగ్గయ్యపేట: స్థానిక గంగాదేవి సేవా సమితి సభ్యులు మంగళవారం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు వినాయక చవితి ప్రాశస్త్యం, అంతర్లీనంగా దాగిఉన్న ప్రకృతి ఆరాధనపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. హిందు పండుగల్లో అంతా ప్రకృతిలో పరిణామాల ఆధారంగా ఉంటాయని సమితి ప్రతినిధులు వివరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అత్తులూరి నాగలక్ష్మి, రమాదేవి, సీతామహాలక్ష్మి, ఉషా, సరోజా, తదితరులు పాల్గొన్నారు.


విజేతలతో గంగాదేవి సేవాసమితి సభ్యులు

ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి


తెలుగు ఉపాధ్యాయురాలు శ్రీలతను సత్కరిస్తున్న స్కూల్ కరస్పాండెంట్ రామ్మోహన్


మచిలీపట్నం గాంధీ విద్యాలయం విశ్రాంత ఉపాధ్యాయుడు టీవీ పార్థసారథిని సత్కరిస్తున్న చేగు విద్యాలయం ఉపాధ్యాయులు


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

జగ్గయ్యపేట: పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చేగు విద్యాలయంలో విద్యార్థులకు పద్య పఠన, చేతిరాత, తెలుగులోనే మాట్లాడటం, వ్యాస రచన, వకృత్వం, పధకేళి, సామెతలకు చిత్రరూప ప్రదర్శన వంటి పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మచిలీపట్నం గాంధీ విద్యాలయం విశ్రాంత ఉపాధ్యాయుడు టి.వి.పార్థసారథి విద్యార్థులకు గిడుగు జీవిత విశేషాలు, తెలుగు భాషా వికాసానికి, వ్యావహారిక భాషా ఉద్యమానికి చేసిన సేవలను వివరించారు. చేగు విద్యాలయం ప్రిన్సిపాల్ ఆర్. నరసింహారావు, తెలుగు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. విజ్ఞాన్ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తన్నీరు సుధారాణి గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. లిటిల్ ఏంజిల్స్‌లో వైస్‌ప్రిన్సిపాల్ కేటీ ఆచార్యులు ఆధ్వర్యంలో గిడుగు జయంతిని నిర్వహించారు. గిడుగు చిత్రపటానికి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్షరభారతి స్కూల్‌లో విద్యార్థులకు శతక పద్య పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. స్కూల్ తెలుగు టీచర్ చింతపల్లి శ్రీలతను సత్కరించారు. స్కూల్ కరస్పాండెంట్ సర్వా రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

● **జగ్గయ్యపేటరూరల్ :** వ్యవహారిక భాషావేత్త గిడుగు రామ్మూర్తి జయంతి కార్యక్రమాన్ని కెఅగ్రహారం ఎంపీయూపీ పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు జూనియర్స్, సీనియర్స్ విభాగాలలో శతక పోటీలు, శతక పద్య పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రసమయి సాహితి సమితి వ్యవస్థాపకుడు అజ్మీరు వీరభద్రయ్య

● **వత్సవాయి:** గ్రాంధిక భాష నుంచి తెలుగును వ్యవహారిక భాషగా మార్చడంలో గిడుగు వెంకట రామ్మూర్తి అత్యున్నత పాత్ర నిర్వహించారని రసమయి సాహితీ సమితి వ్యవస్థాపకుడు అజ్మీరు వీరభద్రయ్య అన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా మంగళవారం మక్కపేట ఎంపీయూపీ పాఠశాలలో రసమయి సాహితీ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వ హించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అజ్మీరు మాట్లాడుతూ ఆంధ్ర దేశంలో తెలుగు భాష ప్రజలభాషగా అందరికి అందుబాటులోకి వచ్చిందన్నారు. రసమయి సాహితి సమితి కార్యదర్శి దోసపాటి నాగేశ్వరరావు, హెచ్ఎం కృష్ణయ్య, ఉపాధ్యా యులు గోవింద రాజులు, వరలక్ష్మి, శ్రీనివాసప్రసాద్ పాల్గొన్నారు.

● పెనుగంచిప్రోలు శ్రీ తక్షశిలా పబ్లిక్ స్కూల్‌లో మాతృభాషా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థులను తెలుగు, అక్షరాల ఆకృతిలో కూర్చోబెట్టారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **-పెనుగంచిప్రోలు**



గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
జయసంతోషి (ఇండేన్)	25.8.17వరకు	222359, 223492	9848824365
అన్నపూర్ణ(హెచ్‌పీ)	26.8.17 వరకు	225500, 225400	9666023456
శ్రీరామసత్య(ఇండేన్)	27.8.17 వరకు	225666	9848824365

ఆటల పోటీలు

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక జీవీజే బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల ఆటల పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు చాలా కాలం తర్వాత క్రీడా ప్రాంగణానికి వెళ్లి ఉల్లాసంగా కబడ్డీ, ఇతర క్రీడల్లో పాల్గొన్నారు. **- జగ్గయ్యపేట**


విద్యార్థులతో కబడ్డీ ఆడుతున్న ఉపాధ్యాయుడు

సక్రమంగా ప్రధాన రహదారి విస్తరణ

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలు ప్రధాన రహదారి విస్తరణ పనులలో తేడా లేకుండా చేస్తామని ఆర్‌అండ్‌బీ డీఈ సత్యనారాయణ పేర్కొన్నారు. పెనుగంచిప్రోలు ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ పనులను డీఈఈ సత్యనారాయణ, మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు డీఈఈని కలిసి రహదారి విస్తరణ పనులకు సంబంధించి మొదట మార్కింగ్ పెట్టిన విధంగా ఇళ్లను తొలగించడంలేదని, అలా చేస్తే ఈ పనులను తాము అడ్డుకుంటామని ఖరాకండిగా చెప్పారు. దీనిపై స్పందించిన డీఈ మాట్లాడుతూ 40 అడుగుల మేర పెట్టిన మార్కింగ్ మేరకు ఉన్న ఇళ్లను తప్పనిసరిగా తొలగిస్తామని, దీనిలో ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు కాకాని శ్రీనివాసరావు, కాకాని హరిబాబు, స్వామి గోపాలరావు, దివ్వెల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

వత్సవాయి: విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో రాణించాలని పోలంపల్లి జడ్పీహెచ్ పాఠశాల హెచ్ఎం హేమమాలిని కోరారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాల విద్యార్థులకు పలు అంశాలలో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలకు జీవితాన్నే మార్చగల శక్తి ఉందన్నారు. విద్యార్థులను చైతన్య పరచడంతోపాటు స్నేహభావం కలుగుతుందన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా మానసికంగా ఉండేందుకు ధృడశక్తిని ఇస్తాయన్నారు. చిన్ననాటి నుంచి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆచార్యులు, అశోక్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

జగ్గయ్యపేటరూరల్ : మండలంలోని షేర్ మహమ్మద్ పేట వద్ద 20వేల రూపాయల విలువైన నిషేధిత గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు చిల్లకల్లు ఎస్సై షణ్ముక సాయి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా రామాపురంకు చెందిన రామనర్సయ్యతోపాటు గుట్కా ప్యాకెట్లు తరలిస్తున్న ఆటోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 31, వంగ 24, వంగ (గుండ్రం)22, బెండ 12, పచ్చిమిర్చి 19, బజ్జిమిర్చి 24, కాకర 12, బీర 14, క్యాబేజి 20, క్యారెట్ 45, దొండ 20, బంగాళాదుంప 15, ఉల్లిపాయలు 21, గోరుచిక్కుళ్లు, 20, దోస 10, సొర 10/8, పొట్ల 12/10, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్లు 36, చామదుంప 27, మునగ 5/4, ఆకుకూరలు2.50, కంద 24, బీట్‌రూట్ 26, కీర దోస 20, ఫ్రెంచ్ బీన్స్ 52, కాప్సికం 45, బఠాణి కాయలు--, ఆకాకర 120, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప --, విడి గోంగూర 40, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 16/14, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 12/6 పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ --, ముల్లంగిదుంప 8, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) 10/8 కోడిగుడ్డు -1 రూ.3.85

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

65 వందల టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ: నందిగామ మార్కెట్ యార్డులో జరుగుతున్న మిర్చి కొనుగోళ్లలో మొత్తం 65 వందల టిక్కీలు కొనుగోలు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 89 మంది రైతులు మంగళవారం విక్రయించారు. అత్యధికంగా 8 వేలు, అత్యల్పంగా 3750 రూపాయల ధర పలికింది. నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట ఏఎంసీ చైర్మన్‌లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, మల్లెల గాంధీ, మాజీ సొసైటీ అధ్యక్షుడు చెన్నుపాటి సాంబశివరావు పరిశీలించారు.


కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్లు

ఫేజ్‌-3లో జీప్లస్‌త్రీ నిర్మాణాలొద్దు

మునిసిపాలిటీ తీర్మానాలను దహనం చేసిన ప్రతిపక్షాలు

నందిగామ: నందిగామ డీవీఆర్ కాలనీ ఫేజ్‌-3లో జీప్లస్‌త్రీ గృహ నిర్మాణాల చేపడితే సహించేది లేదని, ప్రస్తుతం నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని భావించడం తగదని ప్రతిపక్ష పార్టీల నాయకులన్నారు. సీపీఐ, సీపీఎం, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం కాలనీలో పర్యటించారు. వారు మాట్లాడుతూ ఫేజ్‌-3లో అపార్ట్‌మెంట్‌లు నిర్మించాలని మునిసిపాలిటీ తీర్మానించడం హేయమన్నారు. పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదలను ఖాళీ చేయించడం తగదన్నారు. తక్షణమే ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఈమేరకు అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలనీలో పర్యటించిన తహసీల్దార్ రామకృష్ణ ఖాళీగా ఉన్న స్థలంలోనే గృహసముదాయం నిర్మిస్తామని చెప్పారన్నారు. ప్రస్తుతం అక్కడ ఖాళీగా ఉంది కమ్యూనిటీ హాల్, పాఠశాల నిర్మాణాల కోసం కేటాయించిన స్థలమేనన్నారు. ఆ స్థలంలో గృహ సముదాయాలు నిర్మించడమేమిటని ప్రశ్నించారు. అలాకాకుండా నిర్మాణాలు చేపడితే కాలనీ వాసులకు అండగా ఉద్యమాలు చేపడతామన్నారు. అక్కడ ఇళ్లు నిర్మించాలన్న మునిసిపాలిటీ తీర్మానాల ప్రతులను నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జరబన నాగేశ్వరరావు, బండారు వెంకట్రావు, సీపీఎం నాయకులు కటారపు గోపాల్, సయ్యద్ ఖాసిం, వైసీపీ నాయకుడు కత్తురోజు శ్రీనివాసాచారి, కాంగ్రెస్ నాయకుడు తలమాల డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.


మునిసిపాలిటీ తీర్మానం ప్రతులను దహనం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు

శిక్షా కాలంలో మారండి

ఖైదీలకు న్యాయమూర్తి కుమార్ వివేక్ సూచన

నందిగామ: ఖైదీలు శిక్షా కాలంలో మారేందుకు కృషి చేయాలని నందిగామ సీనియర్ సివిల్ జడ్జి కుమార్ వివేక్ అన్నారు. సబ్‌జైల్‌ను మంగళవారం సందర్శించి ఖైదీలతో మాట్లాడారు. కారాగార కేంద్రంలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వంటశాల, బాత్‌రూమ్‌ల వద్ద పరిశుభ్రతను పరిశీలించారు. మెనూ అమలుగురించి అడిగి తెలుసుకున్నారు. అనతరం న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ఖైదీల సంక్షేమం కోసం పలుకార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. న్యాయ సహాయం పొందలేనివారి కోసం సహాయ న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. న్యాయవాదులు పలు చట్టాల గురించి ఖైదీలకు వివరించారు. న్యాయవాదులు బండి మల్లికార్జునరావు, సి.హెచ్.శ్రీనివాసరావు, ఇ.రంగారావు, పి.ప్రకాష్, టి.కోటేశ్వరరావు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాదులు షేక్ దాదాహుస్సేన్, అద్దంకి మణిబాబు, జైల్ సూపరింటెండెంట్ డి.రాజు పాల్గొన్నారు.


సబ్‌జైల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న న్యాయమూర్తి కుమార్ వివేక్


క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు

కేవీఆర్‌లో క్రీడా దినోత్సవం

నందిగామ: నందిగామ కేవీఆర్ కళాశాలలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మంగళవారం ఎం.వెంకటేశ్వరరావు క్రీడా దినోత్సవాన్ని ప్రారంభించారు. వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. మూడు కిలోమీటర్ల పరుగు పందేన్ని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పీడీ వాసిరెడ్డి నాగేశ్వరరావు, క్రీడా కమిటీ సభ్యులు ప్రతిమ, స్వామి తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో బాలాజీ నాయక్

పాఠశాలలో ఎంఈవో ఆకస్మిక తనిఖీ

నందిగామరూరల్: చందాపురంలో ఎంపీయూపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఎంఈవో బాలాజీ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలను మంగళవారం సందర్శించిన ఎంఈవో వంటశాలను పరిశీలించారు. అనంతరం మెనూ అమలును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వారితో కలిసిభోజనం చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటి యాజమాన్యంతో అధిక దిగుబడి

పత్తి రైతులకు డీడీఏ అవగాహన

నందిగామరూరల్: సమగ్ర సస్యరక్షణ, ఎరువుల, నీటి యాజమాన్యాలతో పత్తిలో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతు శిక్షణ కేంద్రం డీడీఏ జ్యోతిరమణి అన్నారు. అడవిరావులపాడులో మంగళవారం పత్తి సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. జ్యోతిరమణి మాట్లాడుతూ పురుగు మందులు, ఎరువులు అవసరానికి మించివాడితే పెట్టుబడి నష్టం తప్ప.. లాభం ఉండదన్నారు. ఎప్పటికప్పుడు కలుపు నివారణకు చర్యలు తీసుకుంటూ మోతాదుమేర ఎరువులు వినియోగించాలని సూచించారు. సమగ్ర సస్యరక్షణపై పలు సూచనలు చేశారు. రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ కె.రత్నశ్రీ, ఆత్మా డిప్యూటీ పీడీ వై.అనురాధ, ఏవో సాయిసింధు, సర్పంచ్ తోట కొండలు, ఏటీఎం ప్రసన్న కుమార్, ఏఈవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


పల్లగిరి పాఠశాలలో తెలుగుభాషపై ప్రదర్శన


నందిగామ కేవీఆర్ కళాశాలలో చిదంబర శాస్త్రికి సన్మానం

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఘన నివాళి

నందిగామరూరల్: పాఠశాలలో తెలుగు భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలుగుభాష ప్రాధాన్యం, ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. తొలుత రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామిరెడ్డిపల్లి, లచ్చపాలెం, కంచల, కొండూరు గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రామిరెడ్డిపల్లి సర్పంచ్ అబ్బూరి నాగమణి, నాగమల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, పుల్లారావు, సి.హెచ్.నరసింహారావు, రమణయ్య, సుజాత, కొంగర దుర్గాప్రసాద్, తులశమ్మ, చౌడేశ్వరరావు పాల్గొన్నారు. పల్లగిరి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు తెలుగుభాషా ఔనత్యాన్ని తెలియజేస్తూ చేసిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, జాన్‌మియా తదితరులు పాల్గొనారు.

కేవీఆర్ కళాశాలలో..

నందిగామ: గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని కేవీఆర్ కళాశాల తెలుగు విభాగం ఘనంగా నిర్వహించింది. జగ్గయ్యపేట ఎస్‌జీఎస్ కళాశాల తెలుగు అధ్యాపకుడు డాక్టర్ సర్వా సీతారామ చిదంబరశాస్త్రిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుభాషోద్యమ సృష్టికర్త గిడుగు రామ్మూర్తి అన్ని, ఆయన తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ విజయ్‌కుమార్, చాట్ల కిషోర్, ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు, డేవిడ్‌పాల్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.


పత్తి సాగుపై రైతులకు అధికారుల అవగాహన

నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలి

వీరులపాడు: రేషన్ డీలర్లు నగదు రహిత లావాదేవీల ద్వారానే కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తహసల్దార్ రాజకుమారి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డీలర్లతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మూడో తేదీ నాటికి సరుకు సరుకు పంపిణీ పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వం నగదు రహిత లావదేవాలు జరిపిన డీలర్‌లకు ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. చిలుకూరి రత్నారడ్డి, డీలర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

65 వందల టిక్కీల మిర్చి కొనుగోలు

నందిగామ: నందిగామ మార్కెట్ యార్డులో జరుగుతున్న మిర్చి కొనుగోళ్లలో మొత్తం 65 వందల టిక్కీలు కొనుగోలు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 89 మంది రైతులు మంగళవారం విక్రయించారు. అత్యధికంగా 8 వేలు, అత్యల్పంగా 3750 రూపాయల ధర పలికింది. నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట ఏఎంసీ ఛైర్మన్‌లు చిరుమామిళ్ల శ్రీనివాసరావు, నన్నపనేని లక్ష్మీనారాయణ, మల్లెల గాంధీ, మాజీ సొసైటీ అధ్యక్షుడు చెన్నుపాటి సాంబశివరావు పరిశీలించారు.



కొనుగోళ్లను పరిశీలిస్తున్న ఏఎంసీ ఛైర్మన్లు

ఫేజ్-3లో జీప్లస్‌త్రీ నిర్మాణాలొద్దు

మునిసిపాలిటీ తీర్మానాలను దహనం చేసిన ప్రతిపక్షాలు

నందిగామ: నందిగామ డీవీఆర్ కాలనీ ఫేజ్-3లో జీప్లస్‌త్రీ గృహ నిర్మాణాల చేపడితే సహించేది లేదని, ప్రస్తుతం నివాసం ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని భావించడం తగదని ప్రతిపక్ష పార్టీల నాయకులన్నారు. సీపీఐ, సీపీఎం, వైసీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు మంగళవారం కాలనీలో పర్యటించారు. వారు మాట్లాడుతూ ఫేజ్-3లో అపార్ట్‌మెంట్‌లు నిర్మించాలని మునిసిపాలిటీ తీర్మానించడం హేయమన్నారు. పదేళ్లుగా నివాసం ఉంటున్న పేదలను ఖాళీ చేయించడం తగదన్నారు. తక్షణమే ప్రభుత్వం నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, ఈమేరకు అధికారిక ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలనీలో పర్యటించిన తహసీల్దార్ రామకృష్ణ ఖాళీగా ఉన్న స్థలంలోనే గృహసముదాయం నిర్మిస్తామని చెప్పారన్నారు. ప్రస్తుతం అక్కడ ఖాళీగా ఉంది కమ్యూనిటీ హాల్, పాఠశాల నిర్మాణాల కోసం కేటాయించిన స్థలమేనన్నారు. ఆ స్థలంలో గృహ సముదాయాలు నిర్మించడమేమిటని ప్రశ్నించారు. అలాకాకుండా నిర్మాణాలు చేపడితే కాలనీ వాసులకు అండగా ఉద్యమాలు చేపడతామన్నారు. అక్కడ ఇళ్లు నిర్మించాలన్న మునిసిపాలిటీ తీర్మానాల ప్రతులను నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జరబన నాగేశ్వరరావు, బండారు వెంకట్రావు, సీపీఎం నాయకులు కటారపు గోపాల్, సయ్యద్ ఖాసిం, వైసీపీ నాయకుడు కత్తురోజు శ్రీనివాసాచారి, కాంగ్రెస్ నాయకుడు తలమాల డేవిడ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



మునిసిపాలిటీ తీర్మానం ప్రతులను దహనం చేస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకులు

శిక్షా కాలంలో మారండి

ఖైదీలకు న్యాయమూర్తి కుమార్ వివేక్ సూచన

నందిగామ: ఖైదీలు శిక్షా కాలంలో మారేందుకు కృషి చేయాలని నందిగామ సీనియర్ సివిల్ జడ్జి కుమార్ వివేక్ అన్నారు. సబ్‌జైల్‌ను మంగళవారం సందర్శించి ఖైదీలతో మాట్లాడారు. కారాగార కేంద్రంలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. వంటశాల, బాత్‌రూమ్‌ల వద్ద పరిశుభ్రతను పరిశీలించారు. మెనూ అమలుగురించి అడిగి తెలుసుకున్నారు. అనతరం న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ ఖైదీల సంక్షేమం కోసం పలుకార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. న్యాయ సహాయం పొందలేనివారి కోసం సహాయ న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. న్యాయవాదులు పలు చట్టాల గురించి ఖైదీలకు వివరించారు. న్యాయవాదులు బండి మల్లికార్జునరావు, సి.హెచ్.శ్రీనివాసరావు, ఇ.రంగారావు, పి.ప్రకాష్, టి.కోటేశ్వరరావు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాదులు షేక్ దాదాహుస్సేన్, అద్దంకి మణిబాబు, జైల్ సూపరింటెండెంట్ డి.రాజు పాల్గొన్నారు.



సబ్‌జైల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న న్యాయమూర్తి కుమార్ వివేక్



క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు

కేవీఆర్‌లో క్రీడా దినోత్సవం

నందిగామ: నందిగామ కేవీఆర్ కళాశాలలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ మంగళవారం ఎం.వెంకటేశ్వరరావు క్రీడా దినోత్సవాన్ని ప్రారంభించారు. వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. మూడు కిలోమీటర్ల పరుగు పందేన్ని నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పీడీ వాసిరెడ్డి నాగేశ్వరరావు, క్రీడా కమిటీ సభ్యులు ప్రతిమ, స్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంఈవో బాలాజీ నాయక్

పాఠశాలలో ఎంఈవో ఆకస్మిక తనిఖీ

నందిగామరూరల్: చందాపురంలో ఎంపీయూపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును ఎంఈవో బాలాజీ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలను మంగళవారం సందర్శించిన ఎంఈవో వంటశాలను పరిశీలించారు. అనంతరం మెనూ అమలును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన వారితో కలిసిభోజనం చేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నీటి యాజమాన్యంతో అధిక దిగుబడి

పత్తి రైతులకు డీడీఏ అవగాహన

నందిగామరూరల్: సమగ్ర సస్యరక్షణ, ఎరువుల, నీటి యాజమాన్యాలతో పత్తిలో అధిక దిగుబడులు సాధించవచ్చని రైతు శిక్షణ కేంద్రం డీడీఏ జ్యోతిరమణి అన్నారు. అడవిరావులపాడులో మంగళవారం పత్తి సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. జ్యోతిరమణి మాట్లాడుతూ పురుగు మందులు, ఎరువులు అవసరానికి మించివాడితే పెట్టుబడి నష్టం తప్ప.. లాభం ఉండదన్నారు. ఎప్పటికప్పుడు కలుపు నివారణకు చర్యలు తీసుకుంటూ మోతాదుమేర ఎరువులు వినియోగించాలని సూచించారు. సమగ్ర సస్యరక్షణపై పలు సూచనలు చేశారు. రైతు శిక్షణ కేంద్రం ఏడీఏ కె.రత్నశ్రీ, ఆత్మా డిప్యూటీ పీడీ వై.అనురాధ, ఏవో సాయిసింధు, సర్పంచ్ తోట కొండలు, ఏటీఎం ప్రసన్న కుమార్, ఏఈవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పల్లగిరి పాఠశాలలో తెలుగుభాషపై ప్రదర్శన



నందిగామ కేవీఆర్ కళాశాలలో చిదంబర శాస్త్రికి సన్మానం

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా ఘన నివాళి

నందిగామరూరల్: పాఠశాలలో తెలుగు భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని మంగళవారం తెలుగుభాష ప్రాధాన్యం, ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. తొలుత రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రామిరెడ్డిపల్లి, లచ్చపాలెం, కంచల, కొండూరు గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. రామిరెడ్డిపల్లి సర్పంచ్ అబ్బూరి నాగమణి, నాగమల్లేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, పుల్లారావు, సి.హెచ్.నరసింహారావు, రమణయ్య, సుజాత, కొంగర దుర్గాప్రసాద్, తులశమ్మ, చౌడేశ్వరరావు పాల్గొన్నారు. పల్లగిరి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు తెలుగుభాషా ఔనత్యాన్ని తెలియజేస్తూ చేసిన నృత్య రూపకం అందరినీ ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, జాన్‌మియా తదితరులు పాల్గొనారు.

కేవీఆర్ కళాశాలలో..

నందిగామ: గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని కేవీఆర్ కళాశాల తెలుగు విభాగం ఘనంగా నిర్వహించింది. జగ్గయ్యపేట ఎస్‌జీఎస్ కళాశాల తెలుగు అధ్యాపకుడు డాక్టర్ సర్వా సీతారామ చిదంబరశాస్త్రిని మంగళవారం ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ తెలుగుభాషోద్యమ సృష్టికర్త గిడుగు రామ్మూర్తి అన్ని, ఆయన తెలుగు భాషాభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. తెలుగు అధ్యాపకులు డాక్టర్ విజయ్‌కుమార్, చాట్ల కిషోర్, ప్రిన్సిపాల్ ఎం.వెంకటేశ్వరరావు, డేవిడ్‌పాల్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



పత్తి సాగుపై రైతులకు అధికారుల అవగాహన

నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించాలి

వీరులపాడు: రేషన్ డీలర్లు నగదు రహిత లావాదేవీల ద్వారానే కార్డుదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని తహసల్దార్ రాజకుమారి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం డీలర్లతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మూడో తేదీ నాటికి సరుకు సరుకు పంపిణీ పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వం నగదు రహిత లావదేవాలు జరిపిన డీలర్‌లకు ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. చిలుకూరి రత్నారడ్డి, డీలర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

నందిగామలో సినిమాలు

లక్ష్మీప్రసన్న : అర్జున్‌రెడ్డి
విజయ : వీఐపీ-2
మయూరి : వివేకం
● కంచికచర్ల..
పీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1 : వివేకం
స్క్రీన్ 2 : జయజానకి
శ్రీనివాస ఏసీ : అర్జున్‌రెడ్డి

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	28 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	28 వరకు	275238	9848824365

గణనాథుడికి ప్రత్యేక పూజలు

పలుచోట్ల భారీగా అన్న సంతర్పణలు

నందిగామ: గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం గాంధీ సెంటర్ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వరస్వామి కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. టీటీడీ వేద పండితులు శ్రీమాన్ నారాయణం విష్ణువర్ధనా చార్యులు, మాండలీక శ్రీకృష్ణ కమార్‌శర్మ మంత్రోశ్ఛరణల నడుమ స్వామివారి కళ్యాణం నిర్వహించారు. తిరువంజనం, పుష్పయాగం, సహస్రదీపోత్సవం నిర్వహించారు. భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వాసవీ మార్కెట్, మక్కోటి మహా మండపం, కూరగాయల మార్కెట్, గీతా మందిరం, రైతుపేట, బీసీ కాలనీలలో స్వామివారి పందిళ్ల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమాల్లో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, పట్టణ టీడీపీ అధ్యక్షుడు కొండూరు వెంకట్రావు, మనబోతు శ్రీరామ తదితరులు పాలొన్నారు.

● **కంచికచర్లరూరల్:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని గ్రామాల్లో ఐదోరోజు మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పరిటాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద వరహా వినాయక కమిటీ ఆధ్వర్యంలో వేలాదిమందికి అన్నదానం ఏర్పాటుచేశారు.


బీసీ కాలనీలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

● **నందిగామరూరల్:** మండలంలోని అంబారుపేట గ్రామంలో పలు కూడళ్లలో గణనాథుడి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం భారీ అన్నదానం జరిగింది. సత్యమ్మ అమ్మవారి మాజీ చైర్మన్ గరికపాటి భాస్కరం ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు, భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.

2, 4 వార్డుల్లో పారిశుధ్య పనులు

నందిగామ: దోమలపై దండయాత్రలో భాగంగా పట్టణంలోని 2, 4 వార్డుల్లో మునిసిపల్ అధికారులు పారిశుధ్య పనులు చేపట్టారు. మంగళవారం హెల్త్ ఇన్స్పెక్టర్ నాగరాజు ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది పిచ్చిమొక్కలు తొలగించి దోమల నివారణకు ఎబెట్ మందును పిచికారి చేశారు. కాల్వల్లో మురుగును తొలగించారు. ఈసందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలతో మాట్లాడుతూ వర్షాలు పడుతున్నందున అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఎక్కడా నీరు నిలబడకుండా చర్యలు చేపట్టాలని కోరారు. దోమల నివారణకు మునిసిపాలిటీ చేస్తున్న చర్యలకు అదనంగా ప్రజలు కూడా కాల్వల్లో చెత్తాచెదారం వేయవద్దని అన్నారు. పట్టణంలో నిరంతరం దోమల నివారణకు చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు.


మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు కాకాని నాగేశ్వరరావు తదితరులు

సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి

కంచికచర్లరూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలుచేయాలని సీపీఎస్ కంచికచర్ల, వీరులపాడు సీపీఎస్ సంఘం అధ్యక్షుడు కాకాని నాగేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కంచికచర్ల ఎపీఎన్‌జీవో కార్యాలయంలో మంగళవారం కంచికచర్ల, వీరులపాడు మండల్లాలోని సీపీఎస్ ఉద్యోగుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షులు కాకాని నాగేశ్వరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటవ తేదీన జరిగిన మిలియన్‌మార్చ్‌కు సీపీఎస్ ఉద్యోగస్తులందరూ తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేముల భిక్షమయ్య, రుస్తి, అబ్దుల్ వాహబ్, మోహన్‌రెడ్డి, వీఆర్వోలు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో రహదారికి మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



నందిగామ: నందిగామ రైతుబజార్ వద్ద రహదారులు అధ్వానంగా మారడంపై ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనంపై ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాసరావు స్పందించారు. మంగళవారం హుటాహుటిన ఎస్టేట్ ఆఫీసర్ అజయ్‌కుమార్‌కు ఆదేశాలు జారీ చేశారు. వెంటనే రోడ్లుపై మట్టి తోలించాలని ఆదేశించారు. దీంతో ఆయన రోడ్లకు మరమ్మతులు చేపట్టారు. నిర్మాణ పనులు జరుగుతున్నందున రోడ్లు దెబ్బతిన్నాయని, రైతుబజార్ నిర్మాణ పనులు పూర్తయిన తరువాత పూర్తిగా సిమెంట్ రోడ్లు నిర్మిస్తామని చైర్మన్ శ్రీనివాసరావు, ఎస్టేట్ ఆఫీసర్ అజయ్‌కుమార్‌లు తెలిపారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల
టమాటో	30	32
వంగ	24	24
బెండ	12	13
పచ్చిమిర్చి	19	20
బజ్జీ మిర్చి	23	22
కాకర	12	11
బీర	14	14
కాలిఫ్లవర్	19	19
క్యాబేజి	20	19
క్యారెట్	46	45
దొండ	18	17
బంగాళ దుంప	14	14
ఉల్లిపాయలు	20	21
గోరు చిక్కుళ్లు	18	20
దోస	12	10
సొరకాయ	10	10
అరటికాయ	10	8
చామ దుంప	26	25
మునగకాయ	5	5
కంద	24	26
బీట్‌రూట్	26	22
కీరదోస	20	18
బీన్స్	52	55
కాప్సికం	46	46
చిలకడ దుంప	26	28

'మీ ఇంటికి మీ భూమి'లో 13 దరఖాస్తులు

నందిగామరూరల్: మండలంలోని కేతవీరునిపాడు గ్రామంలో మంగళవారం తహసీల్దార్ రామకృష్ణ మీఇంటికి, మీభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు 13 దరఖాస్తులు అందజేశారు. ఈకార్యక్రమలో డీసీ చైర్మన్ నెలకుదిటి నాగేశ్వరరావు, సర్పంచ్ నెలకుదిటి శిరీష, మాజీ సర్పంచ్ నెలకుదిటి శివనాగేశ్వరరావు, ఆర్ఐ జె.వెంకటేశ్వరరావు, వీఆర్వో నరేష్‌లు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ప్రమాదాలపై అవగాహన

చందర్లపాడు: వంట చేసేటప్పుడు గ్యాస్ మంటలు వ్యాపిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మంగళవారం వినియోగదారులకు అవగాహన కల్పించారు. మంగళవారం చందర్లపాడులో మని ఇండియన్ గ్యాస్ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు, ఉపాధ్యాయులకు గ్యాస్ ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయలు, గ్యాస్ ఏజన్సీ నిర్వహాకులు శ్యాంప్రసాద్, ఎంఈవో చిట్టిబాబు పాల్గొన్నారు.


లబ్ధిదారుడికి చెక్కును అందజేస్తున్న కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రవిశంకర్

వేగంగా కార్పొరేషన్ రుణాలు

నందిగామ: కేడీసీసీ బ్యాంక్ ద్వారా కార్పొరేషన్ రుణాలు వేగంగా అందజేస్తున్నట్లు కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్ తెలిపారు. మంగళవారం కేడీసీసీ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్‌లో మండలంలోని మాగల్లు గ్రామానికి చెందిన పి.నాగేశ్వరరావుకు బీసీ కార్పొరేషన్ ద్వారా బొలారో వాహనం కొనుగోలుకు ఎనిమిది లక్షల రూపాయల రుణం అందజేశారు. ఈకార్యక్రమంలో మేనేజర్ వరప్రసాద్, సూపర్‌వైజర్ సుబ్బారావు, అసిస్టెంట్ సూపర్‌వైజర్ కళ్యాణం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవగాహన

మిక్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండోరోజు జాతీయ కార్యశాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం మోడలింగ్ ఎనాలసిస్ ఆఫ్ కాంపోసిట్ మెటిరియల్స్ యూసింగ్ యాన్సిస్ అనే అంశంపై అధ్యాపకులకు అవగాహన కల్పించారు. విజయవాడ వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కశాశాల ప్రొఫెసర్ డాక్టర్ బి.బాలకృష్ణమూర్తి, మైక్రో మెకానికల్ ఎనాలసిస్ ఆఫ్ కాంపోసిట్ మెటిరీయల్ గురించి తెలిపారు. యూనీస్ అను సాఫ్ట్‌వేర్ ద్వారా మిశ్రమ పదార్థాల లక్షణాలను సైతం తక్కువ సమయంలో సులువుగా విశ్లేషించ వచ్చునని తెలిపారు. కార్యశాల ముగింపు కార్యక్రమంలో భాగంగా 110 మందికి ప్రోత్సాహక సర్టిపికెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, శ్రీనివాస్, పాల్గొన్నారు. **- కంచికచర్ల**

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

చందర్లపాడు: చందర్లపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాతృభాష దినోత్సవం, క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి పంతుల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యార్థినీలు తెలుగుభాష గొప్పదనాన్ని వివరిస్తూ నృత్య ప్రదర్శన ద్వారా అలరించారు. విద్యార్థులకు పద్య పఠన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సూర్యదేవర భాస్కరరావు, తెలుగు ఉపాధ్యాయులు బసవేశ్వరరావు, సుందరకుమారి, పాల్గొన్నారు.


విద్యార్థులకు బ్యాగ్‌లు నోట్‌పుస్తకాలు అందజేస్తున్న ఎంఈవో, ఎంపీపీ తదితరులు

విద్యార్థులకు బ్యాగుల అందజేత

వీరులపాడు : ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని మండల విద్యాశాఖాధికారి ఎం ప్రేమ్‌చంద్ అన్నారు. మంగళవారం వీరులపాడు మండలం జమ్మవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత తాడపనేని వీరభద్రరావు, బ్యాగులు, బెల్టులు, టైలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయపాల్, మాజీ ఎంసీసీ నాగవరపురాజ, పాఠశాల హెచ్‌ఎం ఉషారాణి, ఉపాధ్యయులు వై. విజయరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?


కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్

2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ్యమూర్తి

3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి

5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ

6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ

7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ

8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ

9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా

10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ

11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్

12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ

13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు

14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి

15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ

16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి

17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు

18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు

19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ

21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు

22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ

23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు

24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ

25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత

26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ

27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం

28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా

29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ

30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4

31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ

32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది

33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు

34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ

35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్

36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ

37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్

38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ

39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి

40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్

41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి

42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్

43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్

44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17

45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా

47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా

48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు

49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర

50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

1) సి	8) బి	15) ఎ	24) ఎ	33) సి	42) బి
2) ఎ	9) సి	16) బి	25) సి	34) ఎ	43) సి
3) ఎ	10) బి	17) సి	26) బి	35) డి	44) బి
4) డి	11) ఎ	18) బి	27) ఎ	36) సి	45) డి
5) ఎ	12) సి	19) సి	28) డి	37) బి	46) ఎ
6) సి	13) సి	20) డి	29) డి	38) ఎ	47) బి
7) బి	14) డి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
		22) సి	31) సి	40) డి	49) ఎ
		23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.

పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ

టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)

అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి

జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11

ఫలితాల విడుదల: 2018 మార్చి 20

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10

వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సు వ్యవధి: ఏడాది

అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16

వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

సినిమాలు

కమల	: అర్జున్‌రెడ్డి
నటరాజ్ ఏ/సీ	: వివేకం
సాయికృప	: నేనేరాజు నేనేమంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 30,500 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 28,060 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.41,300 (కేజీ)

రుద్రయాగం

జగ్గయ్యపేటరూరల్: షేర్‌మహమ్మద్‌పేట క్రాస్‌రోడ్డులో ఉన్న వీరాంజనేయ స్వామి దేవాలయంలో బుధవారం నుంచి ఆదివారం వరకు శంకర భారతీ ఆధ్వర్యంలో రుద్రయాగం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 30వ తేదీ విఘ్నేశ్వరపూజ, రుద్రహోమం, 31 నుంచి 2వ తేదీ వరకు మహన్యాస పారాయణ, రుద్రాభిషేకాలు, రుద్రహోమాలు, 3వ తేదీ పూర్ణాహుతితో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. పై కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కటాక్షాన్ని పొందాలని సూచించారు.

నర్సింగ్ శిక్షకులకు సర్టిఫికెట్లు పంపిణీ



సర్టిఫికెట్లు అందజేస్తున్న కర్లపాటి శ్రీనివాసరావు

జగ్గయ్యపేట: కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్‌మెప్మా ఆధ్వర్యంలో బెడ్ సైడ్ నర్సింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు మంగళవారం ట్రస్ట్ చైర్మన్ కర్లపాటి శ్రీనివాసరావు సర్టిపికెట్లు పంపిణీ చేశారు. మధర్ స్ఫూర్తితో నర్సులు సేవలు అందించాలని ఆయన కోరారు. మెప్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

అనుమంచిపల్లిలో వైద్య శిబిరం



వైద్యశిబిరంలో ప్రసంగిస్తున్న ఎస్సై షణ్ముఖసాయి

జగ్గయ్యపేటరూరల్: గ్రామీణ ప్రాంతాలలో సామాజిక సేవా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని చిల్లకల్లు ఎస్సై షణ్ముఖసాయి సూచించారు. అనుమంచిపల్లిలో మంగళవారం జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందని, దాన్ని దృష్టిలో ఉంచుకుని ఫౌండేషన్ వారు గ్రామాల్లో తరచూ వైద్య సేవలు అందించాలని సూచించారు. విజయవాడ ఆంధ్రా హాస్పటల్స్ వైద్యులు అచ్యుతబాబు, శ్రీనివాస్, పల్లవిలు రోగులను పరిశీలించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో జీఎంఆర్ టోల్‌ప్లాజా మేనేజర్ ఆర్ రమేష్, కాచవరం నీటి సంఘం అధ్యక్షుడు యానాల గోపిచంద్, మండల కోఆప్షన్ సభ్యుడు జాన్‌మియా, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్లు, రెవెన్యూ, పంచాయతీ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.



● రామ్‌కో సిమెంట్స్ ఆధ్వర్యంలో రావిరాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంపెనీ వైద్యాధికారి కేశవప్రసాద్ 75మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు.

- జగ్గయ్యపేటరూరల్

భిన్న రూపాల్లో గణనాథుడు



వైౖవై కాలనీలో సిద్ధి వినాయకుడు

జగ్గయ్యపేట: పట్టణంలో పలు కూడళ్లలో గణనాథులను భక్తమండళ్లు భిన్న రూపాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. వైవై కాలనీలో పర్యావరణ హితమైన మట్టితో తయారుచేసిన గణపతికి రైతు ఆకృతిలో తలపాగా ఏర్పాటు చేసి పూజిస్తున్నారు. చింతలతోపులో భక్తులు సిద్ధి గణపతిని ఏర్పాటు చేసి పూజలు చేస్తున్నారు. వైవై కాలనీలో పిల్లలను ఆకట్టు కునేలా బెలూన్లతో స్వామి వారిని అలంకరించి పూజలు చేస్తున్నారు.

వాసవీ లైబ్రరీ వీధిలో అన్న సంతర్పణ

జగ్గయ్యపేట: పట్టణంలో వాసవీ లైబ్రరీ వీధిలో వ్యాపారులు, ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన భారీ అన్న సంతర్పణను ఆర్యవైశ్య ప్రముఖుడు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సీనియర్ నేత స్వామి బుధజనపాల్



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న ఆర్యవైశ్య ప్రముఖులు స్వామి బుద్ధయ్య, తదితరులు

(బుద్ధయ్య) ప్రారంభించారు. అంతకుముందు మండపం వద్ద మహాలక్ష్మీ వెండి దేవాలయ మహిళా భక్తబృందం సామూహిక విష్ణు సహస్రనామ, లలితా, హనుమాన్ చాలీసా, గోవిందనామ పారాయణం గావించారు. పైకార్యక్రమాల్లో ఎం.సాంబశివరావు, ఆటిపాముల వెంకన్న, నాగేశ్వరరావు, రమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు తిరుపతమ్మ దేవస్థానం సమీపంలోని బండి నిరంజన్‌రావు కాంప్లెక్స్ వద్ద గణేష్ నవరాత్రులను వైభవంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రులలో భాగంగా మంగళవారం రాత్రి హిందు, ముస్లింల యూత్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమాన్ని సొసైటీ అధ్యక్షుడు నల్లపునేని



పెనుగంచిప్రోలులో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ అధ్యక్షుడు వెంకటనారాయణ

వెంకటనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులతోపాటు పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం దుర్వినియోగం చేయవద్దు

ఎస్జీఎస్ ఫ్రెషర్స్‌డేలో మైలాన్ వైస్ ప్రెసిడెంట్ గంగాధర్



పీజీ విద్యార్థుల నృత్యాలు, గంగాధర్‌ను సత్కరిస్తున్న ఎస్జీఎస్ కళాశాల అధ్యాపక బృందం

జగ్గయ్యపేట: సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞాన సమపార్జనకు సరైన రీతిలో వినియోగించుకుంటే మెరుగైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని ముక్త్యాల మైలాన్ ఫార్మస్యూటికల్స్ వైస్ ప్రెసిడెంట్ జి.గంగాధర్ చెప్పారు. మంగళవారం స్థానిక ఎస్జీఎస్ కళాశాల పీజీ విద్యార్థుల ఫ్రెషర్స్‌డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన నేటి తరం ఆధునిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మైలాన్ హెచ్‌ఆర్ మేనేజర్ సునీల్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలకు కొదవలేదని, ప్రతిభావంతులకు ఉద్యోగాలు వెతుక్కుంటు వస్తున్నాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఈశ్వరయ్యశెట్టి కళాశాలలో ఉన్న సౌకర్యాలు గురించి వివరించారు. కళాశాల ఏవో కే.సత్యనారాయణ, పీజీ ఇన్‌చార్జ్ జీడీవీ ప్రసాద్, వైస్‌ప్రిన్సిపాల్ లతా మంగతాయారు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

దాతల సహకారం సద్వినియోగం చేసుకోవాలి

పెనుగంచిప్రోలు: దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులు విద్యలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని జడ్‌పీటీసీ సభ్యురాలు గింజుపల్లి శ్రీదేవి పేర్కొన్నారు. గుమ్మడిదుర్రు గ్రామానికి చెందిన ఎన్నారై కంచేటి గోపిచంద్ సౌజన్యంతో సుమారు రూ.1.50 లక్షల విలువ చేసే బల్లలను స్థానిక ఎంపీయూపీ పాఠశాలకు ఆయన తండ్రి హనుమంతురావు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గింజుపల్లి మాట్టాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం బల్లలు బహుకరించిన దాత కంచేటి గోపిచంద్, ఆయన తండ్రి హనుమంతురావులను అభినందించారు. సర్పంచ్ పొన్నం రంగారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్‌లు, వేగినేటి గోపాలకృష్ణమూర్తి, యార్ల విశ్వనాథం, ఎంపీడీవో వై. శ్రీనివాసరెడ్డి, ఎంఈవో నాగిరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పొందూరి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.



బల్లలను ప్రారంభిస్తున్న జడ్‌పీటీసీ సభ్యురాలు శ్రీదేవి

అనాలోచిత నిర్ణయానికి నిలువెత్తు నిదర్శనం

జగ్గయ్యపేటురూరల్: అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయానికి నిలువెత్తు నిదర్శనం ఈ ఫోటో. ఎన్‌ఆర్‌జీఎస్ పథకం ప్రవేశపెట్టిన తొలినాళ్లలో కూలీల పనులు, హాజరు, తదితర నమోదు కోసం కంప్యూటర్‌లను ఉపయోగించేవారు. తరచూ విద్యుత్ కోతతో కంప్యూటర్‌లు పనిచేయకపోవడం సకాలంలో కూలీలకు చెల్లింపుల్లో వస్తున్న జాప్యాన్ని నివారించేందుకు జిల్లాలో ఎంపిక చేసిన కొన్ని మండలాలకు లక్షలాది రూపాయల విలువైన జనరేటర్‌లను మంజూరు చేశారు. కాంట్రాక్టర్ పొందిన సంస్థ మండలాల్లో జనరేటర్‌లను ఏర్పాటు చేశారు. ఏర్పాటు చేసిన జనరేటర్‌లకు వాడాల్సిన డీజిల్, ఏ నిధుల నుంచి ఖర్చు చేయాలో స్పష్టంగా పేర్కొనకపోవడంతో అటు మండల అధికారులు, ఇటు ఎన్‌ఆర్‌జీఎస్ సిబ్బంది కాని బిగించి సంవత్సరాలు గడుస్తున్నా వాడిన దాఖలాలు లేవు. లక్షలాది రూపాయల విలవైన జనరేటర్ రక్షణకు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో అది ఎండకు ఎండుతూ వానకు తడుస్తోంది. ప్రస్తుతం దాని చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిన పట్టించుకునే నాథుడులేకపోవడం శోచనీయం.



చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో నిరుపయోగంగా జనరేటర్

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 25వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 25వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనే రాజు - నేనే మంత్రి
తిరుమల - వివేకం
సత్యనారాయణ - అర్జున్‌రెడ్డి
మినీసత్యనారాయణ - జై జానకి నాయక

రైతులకు అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

నూజివీడు రూరల్: నూజివీడు మండలంలోని యనమదల, సుంకొల్లు గ్రామాల్లో నూజివీడు మండల వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వ ర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా ఆత్మా ప్రాజెక్టు తర పున వరి పొలంలో వచ్చే తెగుళ్ళు, పురుగులు పంట యాజమాన్యం గూర్చి వ్యవసాయశాఖ అధికారిణి జె.భవానీ రైతులకు వివరించారు. ఈసందర్భంగా రైతులు పలు సూచనలు, సలహాలను వ్యవసాయ శాఖ అధికారుల నుంచి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఆర్.శివపార్వతి, ఎంపీఈవో సుశీల, ఆత్మా బీటీఎం లోకేష్, ఏటీఎం రమణ, ఆయాగ్రామాల రైతులు పాల్గొన్నారు.


అన్నవరం ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారుల దుస్థితి

ఎస్సీ కాలనీలో రహదారులు అధ్వానం

నూజివీడు రూరల్: నూజివీడు మండలం అన్నవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో వున్న వెలగలగూడెం అంతర్గత రహదారుల పరిస్థితి దుర్భరంగా మారింది. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఈ కాలనీలో రోడ్లన్నీ జలమయమయ్యాయి. కాలనీవాసులు కనీసం ఇంట్లో నుంచి బయటకు వచ్చేందుకు కూడా అనుకూల పరిస్థితులు లేవు. సుమారు రెండు అడుగుల మేర ఈ రహదారుల్లో నీరు నిలిచిపోవడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. ఇదేపరిస్థితి కొన్నిరోజుల పాటు కొనసాగి రోడ్లపై నీరు నిల్వఉంటే దోమలు వ్యాప్తి చెంది, ప్రజలు రోగాలబారిన పడే ప్రమాదముంది.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ కాలనీలో వసతుల మెరుగుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వర్షపునీరు బయటకు పోయేందుకు చర్యలు

ఎ.వి.ఎస్.జి.వి.ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి

అన్నవరం గ్రామం ఎస్సీ కాలనీలోని వెలగలగూడెంలో ఇటీవల అంతర్గత రహదారుల అభివృద్ధికి గ్రావెల్ వేశారు. రహదారులకు ఇరువైపుల కచ్చా డ్రైన్లు తీయకపోవడంతో నీరు పారుదల లేక రోడ్లపైనే ఉండి, ముంపునకు గురైంది. వర్షపు నీరు కాలనీ నుంచి వెళ్ళేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను గ్రామ సర్పంచ్ సత్యనారాయణతో మాట్లాడి చేపట్టారు.



గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

నూజివీడు రూరల్: నూజివీడు మండలంలోని పలు పాఠ శాలల్లో తెలుగు బాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని గిడుగు రామ్మూర్తి జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా మండలంలోని గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కొత్తూరు కుమార్ పాఠశాలలో, పొలసానపల్లి ఎంపీయూపీ పాఠశాలలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ ులర్పించారు. తెలుగు వ్యవహారిక బాషోద్యమానికి విశిష్ట కృషి చేసిన గిడుగు వెంకటరామ్మూర్తి అందరికీ ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కుమార్ పాఠశాల ప్రిన్సిపల్ పి.వికుమార్, కరస్పాండెంట్ సంధ్యాలక్ష్మి, పొలసానపల్లి ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.స్వర్ణలత, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం

ముసునూరు: విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో సర్వస్యం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులకు అట్లూరి రమేష్ ఛారిటబుల్ ట్రస్ట్ మంగళవారం ఆపన్నహస్తం అందించింది. మండలంలోని గుళ్ళపూడి గ్రామానికి చెందిన మొటపోతుల సీతారామయ్యకు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు పూర్తిగా దగ్ధమైంది. బాధితులకు మంగళవారం అట్లూరి రమేష్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అట్లూరి రమేష్ అందించిన రూ.5 వేలు విలువైన వంట సామాగ్రి, దుస్తులు, 25 కేజీల బియ్యంతో పాటు రూ.2వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు వలసపల్లి రామచంద్రప్రసాద్, ట్రస్ట్ సెక్రటరీ మోరంపూడి జయరామ్, ఊరకర్ణం జగన్ మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

గణనాథులకు ప్రత్యేక పూజలు

నూజివీడు టౌన్: ఉంటానయా ఉండ్రాళ్ళయ్య గణ నాథులను 6వ రోజు అయిన మంగళవారం నిమగ్న కార్య క్రమాలు జోరందుకున్నాయి. ఈ సందర్భంగా నూజివీడు నాగ విఙ్ఞేశ్వరాలయం, సరస్వతి ఆలయాల్లోని గణపతి నవరాత్రులను పురస్కరించుకుని నడిపల్లి శేషగిరిరావు, లక్ష్మికాంతం దంపతులచే స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అన గాష్ఠమి వ్రతాలను నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటుచేశారు.



ధర్నా చేస్తున్న నిరుపేదలు

ఇళ్ల స్థలాలకు పట్టాలివ్వాలి

నూజివీడు టౌన్: ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో ఆర్.ఎస్ నెం. 328లో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఇళ్ళస్థలాలకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ నూజివీడు ఆర్డీవో కార్యాలయం వద్ద సీపీఐ (ఎంఎల్) ఆధ్వర్యంలో నిరుపేదలు ధర్నా చేశారు. ఈసందర్భంగా సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి డి.హరినాథ్ మాట్లాడుతూ చెక్కపల్లి గ్రామంలో భూ దాన బోర్డుకు సంబంధించిన భూముల్లో పేదలు గత కొంతకాలంగా గృహాలను వేసుకుని నివసిస్తున్నారని, దీనికి సంబంధించి కోర్టును కూడా ఆశ్రయించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ సంఘం జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు, లిబరేషన్ జిల్లా నాయకులు చాట్ల బాబురావు, తాలూరి ప్రభాకర్, బి.మారేష్, ఐప్వా జిల్లా కమిటీ సభ్యులు పి.కళావతి, జి.మేరమ్మ తదితరులు పాల్గొన్నారు.


రహదారుల్లో బ్లీచింగ్ చల్లిస్తున్న పంచాయతీ సెక్రటరీ యోహాను

పారిశుధ్య మెరుగుకు చర్యలు

ముసునూరు: మండలంలోని రమణక్కపేట గ్రామంలో పలు కాలనీల్లో పారిశుధ్య మెరుగుకు పంచాయతీ పాలకులు, అధికారులు గత మూడు రోజులుగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం ఎస్సీ కాలనీలో అంతర్గత రహదారులకు ఇరువైపుల ఎస్కవేటర్‌తో డ్రైనేజీ పూడికతీత పనులను చేపట్టడంతో పాటు పలు రహదారులపై నిల్వవున్న మురుగు వున్న ప్రదేశాల్లో బ్లీచింగ్ చల్లించే కార్యక్రమాన్ని చేపట్టారు. పారిశుధ్య మెరుగుకు పంచాయతీ పాలకులు, కార్యదర్శి ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకునేవిధంగా ఆదేశాలు జారీ చేశామని ఈవోపీఆర్డీ పేర్కొన్నారు.

ఘనంగా గిడుగు రామ్మూర్తి జయంతి

నూజివీడు టౌన్: గ్రాంథిక భాషను వ్యవహారిక భాషలోకి తీసుకువచ్చిన ఘనత గిడుగు రామ్మూర్తికే చెందుతుందని పలువురు వక్తలు అన్నారు. నూజివీడు శాఖా గ్రంథాలయంలో మంగళవారం మాతృ భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈసందర్భంగా తెలుగు అధ్యాపకులు గంగాధర్ మాట్లాడుతూ తెలుగు భాషకు మూలం సంస్కృతమని, అయితే అనేక అచ్చతెలుగుమాటలు మనం కాలగర్భంలో వదిలివేస్తున్నామన్నారు. అలాకాక తెలుగు భాషపదాల అర్థాలను తెలుసుకుని


చక్కెర కలిపిన అంటూ ... దేదీప్య గానం

వాటిని బావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. అదేవిధంగా ఆశా మూలాలను అందరం గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ అధికారి ప్రసాద్, కె.విశేషయ్య, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

త్రివిధ పాఠశాలలో ...

వ్యవహారిక భాషోద్యమకారుడు గిడుగు రామ్మూర్తి పంతులు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నూజివీడు త్రివిధ పాఠశాలలో తెలుగు భాషాదినోత్సవాన్ని నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి
నూజివీడు
5
కృష్ణా, ● బుధవారం 30 ఆగస్టు 2017
నూజివీడు । ముసునూరు । ఆగిరిపల్లి । చాట్రాయి ।

హామీలు నెరవేర్చాలి : యూటీఎఫ్ డిమాండ్

ముసునూరు: ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల యూటీఎఫ్ అధ్యక్షులు రామలలితకుమార్, గౌరవ అధ్యక్షులు కె.రాజు డిమాండ్ చేశారు. మంగళవారం ముసునూరు ఎంపీయూపీ పాఠశాలలో మండల యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపా ధ్యాయులతో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే భారీర్యాలీ కార్య క్రమానికి ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా హాజరు కావా లన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపా ధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృ భాషా దినోత్సవం

విస్సన్నపేట: మాతృభాష దినోత్సవాన్ని మంగళ వారం విస్సన్నపేట మండలంలో ఘనంగా నిర్వ హించారు. తెల్లదేవరపల్లి యూపీ స్కూల్లో ప్రధానో పాధ్యాయులు రంగా ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు కె.కమలాకర్, ధనలక్ష్మి, ప్రసాద్, సునీత, మురళీకృష్ణ, విద్యార్థులు పాల్గొ న్నారు. కొండపర్వ యూపీస్కూల్లో ప్రధానో పాధ్యాయులు జయరామ్ ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా విద్యార్థులకు మాతృభాష ప్రాధాన్యత తెలియజేస్తూ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విస్సన్నపేట శ్రీచైతన్య విద్యాసంస్థల్లో ప్రధానో పాధ్యాయులు సైదులు ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

● **చాట్రాయి:** మండలంలోని బూరగ్గూడెం యూపీ స్కూల్లో మంగళవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుభాష గొప్పతనం గురించి విద్యార్థులకు, ఉపాధ్యాయులు వివరించారు. తెలుగుభాష విశిష్టపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చంద్రు, ఉపాధ్యాయులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి



తెల్లదేవరపల్లి యూపీ స్కూల్లో మాతృభాష దినోత్సవంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు



చాట్రాయిలో విజేతలైన విద్యార్థులకు బహుమతుల అందజేత

న్యాయం చేయండి

● అక్రమ కేసులతో వలస భూస్వాముల వేధింపులు
● జగన్నాథపురం పేద సాగుదారుల ఆవేదన



చాట్రాయి పోలీస్‌స్టేషన్ ఎదుట సాగుదారుల ఆందోళన

చాట్రాయి: అక్రమ కేసులు పెడుతూ వలస భూస్వాములు తమను వేధిస్తు న్నారని, ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని మండలంలోని సోమవరం శివారు జగన్నాథపురం పేద సాగుదారులు వేడుకొంటున్నారు. తమ గోడు చెప్పుకోవడానికి మంగళవారం చాట్రాయి పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన పేద సాగుదారులు విలేకర్లతో మాట్లాడుతూ సుమారు 50 ఏళ్ళ క్రితం తమ తాతలు, తండ్రులు సోమవరం ఫారెస్టులో ఎకరం, రెండు ఎకరాలు చొప్పున భూములు సాగుచేసుకుని అక్కడే ఇళ్ళు నిర్మించుకుని జీవిస్తున్నామన్నారు. ఎన్నోసార్లు ఫారెస్టు అధికారులు తమపై కేసులుపెట్టి తమను ఖాళీ చేయించాలని చూసినా తాము భూములను వదల్లేదన్నారు. ఇటీవల కొందరు వలస భూస్వాములు మేము సాగుచేసుకుంటున్న భూములకు పట్టాలు ఉన్నాయని, దౌర్జన్యంగా భూముల నుంచి వెళ్ళగొట్టడానికి ప్రయత్నాలు చేస్తూ అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టంలో లొసుగులు ఆధారంగా ఫారెస్టు భూములను దర్జాగా కబ్జా చేసిన వలస భూస్వాములపై చర్యలు తీసుకుని సదరు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు.

ముందువచ్చిన వారికే అనుమతులు

నూజివీడు రూరల్: నూజివీడు మండలంలోని పలు గ్రామాల్లో పీఎమ్ఏవై ద్వారా గృహ నిర్మాణాలు చేసు కునేందుకు రుణాలు 650 యూనిట్లు మంజూరయినట్లు నూజివీడు మండల గృహ నిర్మాణశాఖ ఏఈ వి.సత్య నారా యణరాజు తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందువచ్చిన లబ్ధిదారులకు ముందు ప్రాతి పదికన గృహ నిర్మాణ రుణాలు మంజూరు చేయటం జరుగు తుందన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను మంజూరైన 650 ఇళ్ళకు తోడు, 2016-17 ఆర్థిక సంవత్సరంలో 604 ఇళ్ళకు రుణాలు మంజూరయ్యాయన్నారు. లబ్ధిదారులకు ఒక్కొక్క ఇంటి నిర్మాణానికి రూ.2 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. లబ్ధిదారులు ఆధార్, బ్యాంకు అకౌంట్, ఉపాధిహామీ జాబ్‌కార్డు తీసుకుని నూజివీడు మండల గృహ నిర్మాణశాఖ కార్యా లయంలో సంప్రదించాలన్నారు. లబ్ధిదారులు ఈ నెలాఖరు లోగా సంబంధిత కార్యాలయంలో సంప్రదించాలన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు

మొక్కలు నాటడం వేగవంతం చేయండి

● జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాసరావు

నూజివీడు రూరల్: గ్రామాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా (వెలుగు) రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటడం, పండ్లతోటల పెంపకం, పశుగ్రాసక్షేత్రాల ఏర్పాటును వేగవంతం చేయాలని జిల్లా ప్రాజెక్టు మేనేజరు (జీవనోపాధులు) ఎ.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం సాయంత్రం నూజివీడు మండల శ్రీశక్తి భవనంలో నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, బాపులపాడు, చాట్రాయి మండలాల వెలుగు ఏపీఎంలు, సీసీలకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించడంతో పాటు శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 972 కిలోమీటర్ల పొడవున రూ.3,50,000 మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టి రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపామన్నారు. ఊరూరా పశుగ్రాసక్షేత్రాల ఏర్పా టుకు 4,800 ఎకరాల్లో గడ్డి నాటేందుకు టార్గెట్‌గా 2,500 ఎకరాలు ఇప్పటికే గుర్తించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ పావనజ్యోతి, స్త్రీనిధి మేనేజరు దశరథ, ఏపీఎంలు బి.శ్రీనివాస్, గురవయ్య, పాల్గొన్నారు.

విద్యార్థులకు సామర్థ్య పరీక్ష

చాట్రాయి: మండలంలోని చనుబండ మెయిన్ ఎలిమెంటరీ పాఠశాలలో మంగళవారం చిన్నారి చిట్టిచేతులు, చక్కని రాతలు కార్యక్రమాన్ని ఎంఈవో వెంకటేశ్వరరావు ప్రారంభించారు. పిల్లల్లో భాషా సామర్థ్యం పెంచటం, గణిత నైపుణ్యాలు, ఆంగ్లభాషా ప్రావీణ్యం, చక్కని చేతిరాత నేర్పించటం ఈ కార్యక్రమం ముఖ్యఉద్దేశమని ఎంఈవో చెప్పారు. పిల్లల సామర్థ్యంపై పరీక్ష నిర్వహించి, ఎంఈవో మూల్యాంకన చేశారు. చనుబండ మెయిన్ బూరగ్గూడెం యూపీస్కూళ్ళను తాను దత్తత తీసుకుంటున్నట్లు ఎంఈవో చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రత్తయ్య, ఉపాధ్యాయురాలు ఉషాకుమారి పాల్గొన్నారు.

కోటిపల్లిలో గణనాథునికి ప్రత్యేక పూజలు

విస్సన్నపేట: పుట్రేల శివారు కోటిపల్లి గ్రామంలో సెంటర్లో ఏర్పాటుచేసిన గణనాథుని విగ్రహానికి తిరువూరు ఎఎంసీ డైరెక్టర్ తేర్ల శ్రీనివాసరావు దంపతులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రైతుబజార్ ధరలు

వంగ	- రూ. 21	బంగాళదుంప	- రూ.16	దొండ	- రూ.22
బెండ	- రూ.13	చామదుంప	- రూ.29	ఆకుకూర కట్టలు	- రూ.2
బీర	- రూ.15	ఉల్లిపాయలు	- రూ.23	చిక్కుడు	- రూ.28
కాకర	- రూ.14	దోస	- రూ.15	బీట్‌రూట్	- రూ.25
టమాట	- రూ.31	కంద	- రూ.27	బీన్స్	- రూ.60
పచ్చిమిర్చి	- రూ.21	క్యారెట్	- రూ.28		

మైనార్టీలకు టీడీపీ పెద్దపీట

విస్సన్నపేట: మైనార్టీలకు టీడీపీ అండగా ఉందని, టీడీపీ జిల్లా ముస్లింమైనార్టీ కార్యదర్శి ఎస్.కె అమానుల్లా తెలిపారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో ముస్లిం మైనార్టీలకు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తోందన్నారు. దుల్హన్ పథకం, ముస్లిం విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, మసీదుల్లో గురువులకు జీతాలు, మసీదు అభివృద్ధికి నిధులు ఇలా ఎన్నో విధాలుగా ముస్లిం మైనార్టీల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. టీడీపీ ప్రభుత్వానికి 80 శాతం మందికి పైగా ముస్లింలు అండగా నిలబడి సహకరిస్తున్నారని, రాబోయే అన్ని ఎన్నికల్లో కూడా ముస్లింలు టీడీపీకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎస్.కె అమానుల్లా తెలిపారు.

రైతుసేవలో 16 దరఖాస్తులు స్వీకరణ

ఆగిరిపల్లి: రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వట్టిగుడిపాడు, అనంతసాగారం గ్రామాల్లో మీఇంటికి మీభూమి గ్రామసభల్లో 16 దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ సిహెచ్ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ముగ్గురు రైతులకు పట్టాదార్ పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చిమట లక్ష్మీతిరుపతమ్మ, ఎంపీటీసీ సభ్యుడు సింహాద్రిరంగారావు, తదితరులు పాల్గొన్నారు.

గిడుగు రామ్మూర్తికి ఘన నివాళి

ఆగిరిపల్లి: గిడుగురామ్మూర్తి 154వ జయంతి ఉత్సవాలను మంగళవారం జడ్పీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం కొవ్వలి ఆనంద్‌కుమార్ గిడుగురామ్మూర్తి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వ్యవహారిక తెలుగుభాష అభివృద్ధికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు వెంకటరమణ, స్వరూపరాణి, స్టాఫ్ కార్యదర్శి బత్తులఅనురాధ పాల్గొన్నారు.

మిలియన్‌మార్చ్ వాల్‌పోస్టర్ విడుదల

చాట్రాయి: ఏపీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానం (సిపిఎస్) రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో జరగనున్న మిలియన్ మార్చ్ జయప్రదం చేయాలని కోరుతూ ప్రచురించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం స్థానిక ఎమ్మార్పీ ఆవరణలో ఎంఈవో వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ అధ్యక్షుడు సురేష్, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సత్యనారాయణ రెడ్డి, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

చనుబండలో రోడ్డుపై గోతులు పూడ్చివేత

చాట్రాయి: విజయవాడ-సత్తుపల్లి రహదారిలోవున్న చను బండలో అధిక వర్షాలకు రహదారిపై నీరు నిలిచి గోతులుపడటంతో వాహనాలు గోతుల్లోపడి బోల్తా పడుతుండగా, మంగళవారం ఆర్ అండ్‌బీ ఏఈ అశోక్‌బాబు జేసీబీతో రహదారిపై నీరు తొలగించి గోతులు పూడ్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మోరం పూడి శ్రీనివాసరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ ఏసుపాదం పాల్గొన్నారు.



కాట్రేనిపాడులోని మినుము పంటను పరిశీలిస్తున్న ఏవో

తెగుళ్ల నివారణపై అవగాహనుండాలి

ముసునూరు: మినుము పంటలో వచ్చే తెగుళ్ల నివారణకు తీసు కోవాల్సిన చర్యలపై రైతులు అవగాహన కలిగిఉండాలని, మండల వ్యవసాయశాఖ అధికారి బి.శివశంకర్ అన్నారు. మంగళవారం ముసునూరు, కాట్రేనిపాడు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ముసునూరులో వంగ, వరి పంటలను పరిశీలించడంతో పాటు కాట్రేనిపాడులో మినుము పంటను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించారు. వరిపంటలో వ్యాప్తిచెందే తెగుళ్ళ నివా రణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు మురళీకృష్ణ, మీనాకుమారి, ఎంపీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?

భారత రాష్ట్రపతి

1. భారతదేశ రాజ్యాంగ అధినేత అయిన రాష్ట్రపతి గురించి రాజ్యాంగంలోని ఏ భాగంలో పొందుపరిచారు?
ఎ) మూడో భాగం 12 - 35 ఆర్టికల్
బి) నాలుగో భాగం 36 - 51 ఆర్టికల్
సి) ఐదో భాగం 52 - 62 ఆర్టికల్
డి) ఆరో భాగం 152 - 161 ఆర్టికల్
2. భారతదేశ ప్రథమ పౌరుడు అని ఎవర్ని అంటారు?
ఎ) రాష్ట్రపతి బి) అటార్నీ జనరల్ సి) గవర్నర్
డి) సుప్రీంకోర్టు ప్రధాన నాయ్యమూర్తి
3. భారతదేశానికి ఒక రాష్ట్రపతి ఉంటాడు అని తెలిపే ఆర్టికల్?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
4. భారత రాజ్యాంగాన్ని, చట్టాలను సంరక్షించే బాధ్యత ఎవరికి కల్పించారు?
ఎ) పార్లమెంట్ బి) సుప్రీం కోర్టు
సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి
5. భారతదేశ సర్వసైన్యాధ్యక్షుడు ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) సైనిక దళాధిపతి డి) పైవారందరూ
6. కేంద్ర ప్రభుత్వంలో అన్ని కార్యనిర్వాహక సంబంధ, ఒప్పందాలు ఎవరి పేరు మీద జరుగుతాయి?
ఎ) ప్రధానమంత్రి బి) కేంద్ర కేబినెట్
సి) రాష్ట్రపతి డి) కేంద్ర శాసనసభ
7. భారత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ అధినేత ఎవరు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) కేంద్ర మంత్రిమండలి డి) పైవారందరూ
8. రాష్ట్రపతిని ఎవరు ఎన్నుకొంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన ఉభయసభ సభ్యులు
బి) ఎలక్ట్రోరల్ కాలేజ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనసభ సభ్యులు మాత్రమే
డి) పైవారందరూ
9. రాష్ట్రపతి ఎన్నిక, ఎన్నిక విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) ఐర్లాండ్ డి) రష్యా
10. రాష్ట్రపతి ఎన్నిక విధానాలను రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించిన వారు?
ఎ) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
బి) గోపాలస్వామి అయ్యంగార్
సి) బి.ఎన్.రావు డి) కె.ఎం.మున్షీ
11. భారత రాష్ట్రపతిని ఏ దేశ రాజు లేదా రాణితో పోలుస్తారు?
ఎ) బ్రిటన్ బి) నేపాల్ సి) భూటాన్ డి) ఫ్రాన్స్
12. రాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి రాజ్యాంగంలోని ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 52వ బి) 53వ సి) 54వ డి) 55వ
13. రాష్ట్రపతి ఎవరి ఆధ్వర్యంలో ప్రమాణస్వీకారం చేస్తారు?
ఎ) ఉపరాష్ట్రపతి బి) లోక్‌సభ స్పీకర్
సి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
డి) ఎవరూ కాదు
14. రాష్ట్రపతి పదవికి పోటీ చేసే వ్యక్తి కనీస వయసు?
ఎ) 30 ఏళ్లు నిండి ఉండాలి
బి) 31 ఏళ్లు నిండి ఉండాలి
సి) 33 ఏళ్లు నిండి ఉండాలి
డి) 35 ఏళ్లు నిండి ఉండాలి
15. రాజ్యాంగంలో ఏ రాజ్యాంగ సవరణ ద్వారా ఢిల్లీ, పాండిచ్చేరి (కేంద్ర పాలిత ప్రాంతాలు) రాష్ట్రపతి ఎన్నికల్లో పాలుపంచుకొంటున్నాయి?
ఎ) 1992, 70వ రాజ్యాంగ సవరణ
బి) 1992, 73వ రాజ్యాంగ సవరణ
సి) 1992, 74వ రాజ్యాంగ సవరణ
డి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
16. షెడ్యూల్డ్ కులాలను నిర్ణయించే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) జాతీయ ఎస్సీ కమిషన్
డి) కేంద్రమంత్రి మండలి
17. పార్లమెంట్ సభ్యుల సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది?
ఎ) కేంద్ర ఎన్నికల సంఘం
బి) సభాధ్యక్షుడు
సి) రాష్ట్రపతి డి) సుప్రీం కోర్టు
18. రాష్ట్రపతి పదవీకాలం?
ఎ) నాలుగు సంవత్సరాలు
బి) ఐదు సంవత్సరాలు
సి) ఆరు సంవత్సరాలు డి) ఏదీకాదు
19. రాష్ట్రపతి ఎన్నికకు రిటర్నింగ్ అధికారిగా ఎవరు వ్యవహరిస్తారు?
ఎ) ఎన్నికల అధికారి బి) కలెక్టర్
సి) లోక్‌సభ సెక్రటరీ జనరల్ డి) లోక్‌సభ స్పీకర్



కొమ్ము సుందర్‌రాజు
పాలిటీ ఫ్యాకల్టీ

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. రాష్ట్రపతి ఎన్నికల్లో పాల్గొనని సభ్యులు?
ఎ) లోక్‌సభకు నామినేట్ అయ్యే ఇద్దరు ఆంగ్లో ఇండియన్లు
బి) రాజ్యసభలోని 12 మంది నామినేటెడ్ సభ్యులు
సి) రాష్ట్ర శాసనమండలి (విధానపరిషత్తు) సభ్యులందరూ డి) పైవారందరూ
21. లోక్‌సభలో ఏ పార్టీకి, ఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ లేనప్పుడు ప్రధాని నియామకంలో రాష్ట్రపతి ఏ అధికారాలు కలిగి ఉంటాడు?
ఎ) విచక్షణాధికారాలు బి) కార్యనిర్వహణాధికారాలు
సి) న్యాయాధికారాలు డి) అత్యవసరాధికారాలు
22. రాష్ట్రపతికి తన అధికార-విధుల నిర్వహణలో సహాయ, సలహాలు అందించడానికి ప్రధాని నేతృత్వంలో ఒక మంత్రి మండలి ఉంటుంది అని తెలిపే అధికరణం?
ఎ) 72వ బి) 73వ సి) 74వ డి) 75వ
23. 1979లో ప్రధాని మొరార్జీదేశాయ్ (జనతా పార్టీ) రాజీనామా చేశారు. అప్పటి లోక్‌సభలో ఏ పార్టీకి మెజారిటీ లేదు. అయితే నాటి రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి తన విచక్షణాధికారంతో ఎవర్ని ప్రధానిగా నియమించారు?
ఎ) చరణ్‌సింగ్ బి) వి.పి.సింగ్
సి) చంద్రశేఖర్ డి) పి.వి.నరసింహారావు
24. రాష్ట్రపతి నివాసమైన రాష్ట్రపతి భవన్ రూపశిల్పులు?
ఎ) హెర్బర్ట్ బెకర్, ఎడ్విన్ లుటియన్స్
బి) కర్జన్, వెవేల్ సి) క్రిప్స్, లుటియన్స్
డి) పైవారందరూ
25. రాష్ట్రపతి పదవి ఖాళీ ఏర్పడితే ఎన్ని నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి?
ఎ) నెలలోపు బి) 15 రోజుల్లోపు
సి) ఆరు నెలల్లోపు డి) ఆరు నెలల తరవాత
26. రాష్ట్రపతి ఎన్నికల ఫిర్యాదులు విచారించే అధికారాన్ని పార్లమెంట్ నుంచి సుప్రీం కోర్టుకు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా కల్పించారు?
ఎ) 1975, 39వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 1976, 42వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను ఏమంటారు?
ఎ) మహాభియోగ తీర్మానం బి) అభిశంసన తీర్మానం
సి) విశ్వాస తీర్మానం డి) అవిశ్వాస తీర్మానం
28. మహాభియోగ తీర్మానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) ఐర్లాండ్ బి) బ్రిటన్
సి) ఆస్ట్రేలియా డి) అమెరికా
29. రాష్ట్రపతి తొలగింపు ప్రక్రియను తెలిపే అధికరణం?
ఎ) 58వ బి) 59వ సి) 60వ డి) 61వ
30. ఉపరాష్ట్రపతులుగా పనిచేసి రాష్ట్రపతులుగా ఎన్నికైన వారిని వరుస క్రమంలో గుర్తించండి?
1. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 2. జాకీర్ హుస్సేన్ 3. వి.వి.గిరి 4. ఆర్.వెంకట్రామన్ 5. శంకర్ దయాళ్‌శర్మ 6. కె.ఆర్.నారాయణన్
ఎ) 1, 2, 3, 4, 5, 6 బి) 1, 2, 3, 5, 4, 6
సి) 1, 2, 3, 4, 6, 5 డి) 1, 2, 5, 6, 3, 4
31. ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి లోక్‌సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్స్‌ను నామినేట్ చేస్తాడు?
ఎ) 155వ బి) 124వ సి) 331వ డి) 333వ
32. 80(3) అధికరణం ప్రకారం రాజ్యసభకు ఎంత మంది విశిష్ఠ సభ్యులను రాష్ట్రపతి నామినేట్ చేస్తాడు?
ఎ) ఇద్దరు బి) 12 మంది సి) ఒకరు డి) 15 మంది
33. ఉపరాష్ట్రపతిగా పని చేసి రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడిపోయిన తొలి వ్యక్తి?
ఎ) నీలం సంజీవరెడ్డి బి) వి.వి.గిరి
సి) భైరాన్‌సింగ్ షెకావత్ డి) ఎవరూకాదు
34. భారతదేశంలో యుద్ధం, దురాక్రమణలు సంభవించినప్పుడు రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ఏ అధికరణం ద్వారా అమలు చేస్తాడు?
ఎ) 352వ బి) 356వ సి) 366వ డి) 360వ
35. తొలిసారిగా ఏ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించారు?
ఎ) కర్ణాటక బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) పంజాబ్
36. భారత పార్లమెంట్‌లో రాష్ట్రపతి అంతర్భాగం అని తెలిపే అధికరణం?
ఎ) 59వ బి) 69వ సి) 79వ డి) 89వ
37. భారతదేశంలో అతి ఎక్కువకాలం పనిచేసిన రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) బీహార్
సి) పశ్చిమ బెంగాల్ డి) ఆంధ్రప్రదేశ్
38. భారతదేశంలో మొదటి ముస్లిం రాష్ట్రపతి?
ఎ) జాకీర్ హుస్సేన్ బి) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
సి) ఎ.పి.జె.అబ్దుల్ కలాం డి) హమీద్ అన్సారీ
39. ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఎ.పి.జె.అబ్దుల్ కలాం బి) జాకీర్ హుస్సేన్
సి) నీలం సంజీవరెడ్డి డి) వి.వి.గిరి
40. భారతదేశ తొలి దళిత ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతి ఎవరు?
ఎ) ఆర్.వెంకట్రామన్ బి) శంకర్ దయాళ్‌శర్మ
సి) రామ్‌నాథ్ కోవింద్ డి) కె.ఆర్.నారాయణన్
41. సుప్రీం కోర్టుకు స్వయంగా హాజరై తన వాదనలు వినిపించిన రాష్ట్రపతి ఎవరు?
ఎ) బాబూ రాజేంద్రప్రసాద్ బి) సర్వేపల్లి రాధాకృష్ణన్
సి) వి.వి.గిరి డి) నీలం సంజీవరెడ్డి
42. ప్రస్తుతం 14వ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన వారు?
ఎ) బీహార్ బి) ఉత్తరప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) మధ్యప్రదేశ్
43. రాష్ట్రపతిగా ఎన్నిక కాకముందు రామ్‌నాథ్ కోవింద్ ఏ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు నిర్వహించారు?
ఎ) కర్ణాటక బి) ఉత్తరప్రదేశ్
సి) బీహార్ డి) మధ్యప్రదేశ్
44. ప్రస్తుత రాష్ట్రపతి బీహార్ 36వ గవర్నర్‌గా పని చేసిన కాలం?
ఎ) 2012-17 బి) 2015-17 సి) 2016-17 డి) 2014-17
45. రామ్‌నాథ్ కోవింద్ మొదటిసారిగా 1994లో ఏ రాష్ట్రం నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు?
ఎ) బీహార్ బి) గుజరాత్
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్
46. ప్రస్తుత రాష్ట్రపతితో ప్రమాణ స్వీకారం చేయించిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి?
ఎ) జస్టిస్ జగదీష్‌సింగ్ ఖేహర్
బి) జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ సి) జస్టిస్ దీపక్ మిశ్రా
డి) జస్టిస్ దీపక్ గుప్తా
47. జాకీర్ హుస్సేన్ మరణాంతరం తాత్కాలిక రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తొలి ఉపరాష్ట్రపతి?
ఎ) సర్వేపల్లి రాధాకృష్ణన్ బి) వి.వి.గిరి
సి) బి.డి.జెట్టి డి) మహ్మద్ హిదయతుల్లా
48. రాష్ట్రపతి జీతాన్ని ఎక్కడ నుంచి చెల్లిస్తారు?
ఎ) ఆర్‌బిఐ నుంచి
బి) భారత ఆగంతుక నిధి నుంచి
సి) భారత సంఘటిత నిధి నుంచి డి) ఏదీకాదు
49. ఏ రాష్ట్రం నుంచి ఎక్కువ మంది రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు?
ఎ) తమిళనాడు బి) ఆంధ్రప్రదేశ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
50. భారత మొదటి మహిళా రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ ఏ రాష్ట్రానికి చెందినవారు?
ఎ) తమిళనాడు బి) ఉత్తరప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

సమాధానాలు

		15) ఎ	24) ఎ	33) సి	42) బి
		16) బి	25) సి	34) ఎ	43) సి
1) సి	8) బి	17) సి	26) బి	35) డి	44) బి
2) ఎ	9) సి	18) బి	27) ఎ	36) సి	45) డి
3) ఎ	10) బి	19) సి	28) డి	37) బి	46) ఎ
4) డి	11) ఎ	20) డి	29) డి	38) ఎ	47) బి
5) ఎ	12) సి	21) ఎ	30) ఎ	39) సి	48) సి
6) సి	13) సి	22) సి	31) సి	40) డి	49) ఎ
7) బి	14) డి	23) ఎ	32) బి	41) సి	50) సి

అడ్మిషన్స్

జామ్ 2018

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పీజీ కోర్సుల ప్రవేశానికి ఉద్దేశించిన **జాయింట్ అడ్మిషన్ టెస్ట్ ఫర్ ఎమ్మెస్సీ(జామ్) 2018**కి ప్రకటన వెలువడింది.
పీజీ కోర్సులు: ఎమ్మెస్సీ/ జాయింట్ ఎమ్మెస్సీ పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ - పిహెచ్‌డి డ్యూయెల్ డిగ్రీ
టెస్ట్ పేపర్స్ - కోడ్స్: బయో టెక్నాలజీ(బిటి)/ కెమిస్ట్రీ(సివై)/ జియాలజీ(జిజి)/ మేథమెటికల్ స్టాటిస్టిక్స్(ఎంఎస్)/ బయోలాజికల్ సైన్స్(బిఎల్)/ మేథమెటిక్స్(ఎంఏ)/ ఫిజిక్స్(పిహెచ్)
అర్హత: గుర్తింపు పొందిన సంస్థ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి
జామ్ 2018 జరిగే తేదీ: 2018 ఫిబ్రవరి 11
ఫలితాల విడుదల: 2018 మార్చి 20
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: సెప్టెంబరు 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: అక్టోబరు 10
వెబ్‌సైట్: www.jam.iitb.ac.in

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలోని ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్‌ఆర్‌సిడిఇ)- **పీజీ డిప్లొమా (బయో ఇన్ఫర్మాటిక్స్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: 50 శాతం మార్కులతో బిఎస్సీ/ బిఫార్మసీ/ బిఎస్సీ - అగ్రి/ ఎంబిబిఎస్/ బివిఎస్సీ/బిడిఎస్/ బిహెచ్‌ఎంఎస్/ బిఎఎంఎస్/ బియుఎంఎస్/ బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంటెక్/ ఎంసిఏ/ పిహెచ్‌డి పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16
వెబ్‌సైట్: www.oucde.ac.in
www.osmania.ac.in, www.oucde.net

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-అర్జున్‌రెడ్డి
న్యూప్యాలెస్ - నేనేరాజు నేనే మంత్రి
శ్రీకృష్ణ - వివేకం
వెంకట్రామా - జయ జానకి నాయక

సాగుభూమిపై హక్కు కల్పించాలి



సీఐ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న పేదలు

తిరువూరు: తరతరాలుగా సాగుచేసుకుంటున్న భూములపై తమకు హక్కు కల్పించాలని జగన్నాధపురం గ్రామస్థులు మంగళవారం సీఐ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. చాట్రాయి మండలం సోమవరం శివారు జగన్నాధపురానికి చెందిన వివిద వర్గాలకు చెందిన పేదలు ఆ ప్రాంతంలోని అటవీ భూములను సాగుచేస్తు జీవనం సాగిస్తున్నామని ఇటీవల పోలీసుల అండతో కొందరు భూస్వాములు,పెద్దలు ఆ భూముల్ని ఆక్రమించుకొని తమను బయటకు గెంటి వేశారని బాధితులు తెలిపారు. తమ తాత తండ్రుల నుంచి సాగుచేసుకుంటున్న భూముల్లోకి తాము వెళుతుంటే తమను పోలీసుల ద్వారా అడ్డుకుంటున్నారని, చాట్రాయి పోలీసులు తిరువూరులో సీఐ కార్యాలయానికి వెళ్లమని చెబితే ఇక్కడకు వచ్చామని అంత దూరం నుంచి వచ్చామనే సానుభూతి చూపకుండా సీఐ తమను చులకనగా చూస్తు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని తమకు న్యాయం జరిగేవరకు ఆందోళన సాగిస్తామని వారు పేర్కొన్నారు. అటవి భూములపై పేదలకు హక్కులేదుకాని, భూస్వాములకు హక్కు ఉంటుందా అని ప్రశ్నించారు.

మీ ఇంటికి మీ భూమితో
సమస్యలు పరిష్కారం

గంపలగూడెం: మండలంలోని ఆర్లపాడు, గుళ్లపూడి గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద రెవున్యూ అధికారులు మీ ఇంటికి మీభూమి గ్రామసభలు మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు ఆర్లపాడులో 39, గుళ్ళపూడిలో 17 దరఖాస్తులు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ షేక్ హుస్సేన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, నాగమల్లేశ్వరరావు, సర్పంచ్‌లు భాగ్యలక్ష్మి, సత్యనారాయణ, కృష్ణకుమారి పాల్గొన్నారు.



అర్జీలు పరిశీలిస్తున్న అధికారులు



క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులు

ఘనంగా క్రీడా దినోత్సవం

తిరువూరు: స్థానిక విజన్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్‌లో తెలుగుభాషా, క్రీడాదినోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. క్రీడాదినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా క్రీడాదినోత్సవం ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు.స్కూల్ యాజమాన్యం సిహెచ్ అశోక్, సోమశేఖర్, శ్రీనివాసరావు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ఆంగ్ల భాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో

హాకీ క్రీడాకారుడు ద్యాన్‌చంద్ జయంతి ఆంగ్లభాష ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక బీసీ హాస్టల్‌లో జరిగిన కార్యక్రమంలో ద్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం కన్వీనర్ యం.రాంప్రదీప్ మాట్లాడుతూ ద్యాన్‌చంద్‌కు భారతరత్న పురస్కారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, శేషు, హస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో గ్రాండ్ పేరెంట్స్‌డే

తిరువూరు: స్థానిక నెల్లూరు రవీంద్ర భారతీ స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్‌డే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దలనుంచి మనం ఎంతో నేర్చుకోవల్సింది ఉందని నేటి సమాజానికి పెద్దలు అందిస్తున్న సూచనలు సలహాలు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. స్కూల్‌లో గ్రాండ్ పేరెంట్స్‌కు వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్కరణలతో
వ్యవసాయరంగం దివాలా

ఎ.కొండూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్కరణల పేరుతో వ్యవసాయ రంగాన్ని దివాలా తీస్తున్నాయని పశ్చిమకృష్ణా రైతు సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరెడ్డి అన్నారు.

మండల కేంద్రమైన ఎ.కొండూరు సీపీఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సంస్కరణల పేరుతో కార్పొరేట్ రంగానికి మేలు చేసే విధంగా ఉంటున్నాయని దీంతో వ్యవసాయ రంగం నిర్వీర్యం అవుతుందన్నారు. దేశం మొత్తంలో రైతాంగం పరిస్థితి అధ్వానంగా ఉన్నాయని స్వామినాథన్ కమిషన్ సిఫార్సు మేరకు అమలు చేయాల్సిన ప్రభుత్వాలు వాటికి మొండి చేయి చూపిస్తున్నాయని ముఖ్యంగా రైతులు కష్టకాలంలో ఉన్న సమయంలో రుణమాఫీ చేయకుండా కార్పొరేటివ్ సంస్థలకు పెద్దఎత్తున రుణ మాఫీ చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ప్రకృతి విపత్తు సంభవించే సమయంలో రుణమాఫీ చేయాలనే చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.అనంతరం మండల సీపీఎం పార్టీ సమావేశంలో పాల్గొని సెప్టెంబర్ 17న విజయవాడలో జరిగే కిసాన్ సభను, నవంబర్ 27న ఢిల్లీలో జరిగే ఆందోళన కార్యక్రమాలను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు జట్టి వెంకటేశ్వరరావు, పాలెం ఆనందరావు, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కంభంపాడు జడ్పీ హైస్కూల్లో వక్తృత్వ పోటీలు



సంప్రదాయ దుస్తుల్లో శ్రీనిధి విద్యార్థులు

ఘనంగా మాతృభాషా దినోత్సవం

ఎ.కొండూరు: స్వర్గీయ గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా మాతృభాష దినోత్సవాన్ని మండలంలోని కంభంపాడు జడ్పీ హైస్కూల్, ఎ.కొండూరు కేజీబీవీ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. కంభంపాడు జిల్లాపరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతు లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం విజయలక్ష్మి, గోపి, లలిత, రాము, కేజీబీవీ ఎస్ఓ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

తిరువూరులో

తిరువూరు: మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో తెలుగుభాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ముష్టికుంట్ల, కోకిలంపాడు, పట్టణంలోని సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం, శ్రీనిధి, విజన్ హైస్కూల్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రాంమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. స్థానిక శ్రీనిధి స్కూల్ విద్యార్థులు భరతమాత ఆలంకరణలో ప్రదర్శనలు నిర్వహించారు.

గంపలగూడెంలో..

గంపలగూడెం: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు భాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్లపాడు, సత్యాలపాడు హైస్కూళ్లలో, తోటమూల గాయత్రీ పబ్లిక్ స్కూల్లో గిడుగు రామ్మూర్తి జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా నివాళులర్పించారు. ఆర్లపాడు హైస్కూల్లో తెలుగు పండిట్‌లు వెంకట్, జయలను ఉపాధ్యాయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. అనంతరం ఆర్లపాడు, సత్యాలపాడు, తోటమూల పాఠశాలల్లో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, డిబెటింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రం, రామకృష్ణ, వై. సుధారాణి, నర్సిరెడ్డి, భిక్షాలు, సుదర్శన్, పాల్గొన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు

రేపూడిలో టీడీపీ బైక్ ర్యాలీ

ఎ.కొండూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధించడంతో మండలంలోని రేపూడిలో మండల పార్టీ అధ్యక్షుడు అలవాల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలో టీడీపీని పూర్తిస్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యాచరణలు రూపొందిస్తున్నామని, త్వరలో పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సన్నద్ధంగా ఉండాలని కోరారు. నాయకులు బాబుల్‌రెడ్డి, నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు గోపరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి

తిరువూరు: రైతుల సాగుభూములకు సంబంధించిన సమస్యలు సత్వర పరిష్కారం కోసం మీఇంటికి మీభూమి గ్రామ సభలు దోహదపడతాయని టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డా లక్ష్మణరావు అన్నారు. మంగళవారం మండలంలోని కొమ్మిరెడ్డిపల్లిలో మీఇంటికి మీభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొందరు రైతులకు మంజూరు అయిన ఈ పాస్‌పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సీమయ్య, సివిల్‌సప్లయిస్ డీటీ రామచంద్రరాజు, ఆర్ఐ. ప్రసాదరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

ఉల్లికోడు నివారణకు చర్యలు తీసుకోండి

తిరువూరు: వరిపైరులో అక్కడక్కడ ఉల్లికోడు తెగులు కనిపిస్తుందని ఈతెగులు నివారణకై రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఈవో మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని రోలుపడి, చింతలపాడు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వరిలో ఉల్లికోడు నిర్మూలనకు క్లోరిపైరిపాస్ 20ఈసీ అరలీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలని, పత్తిలో ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ మూడు గ్రాములు లీటరు నీటిలో కలిపి మొక్క మొదళ్లలో చల్లాలని సూచించారు. ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.



వరిపైరును పరిశీలిస్తున్న ఏఈవో

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

తిరువూరు: మండలంలోని కాకర్ల శివారు రామన్నపాలెంలో విద్యుదాఘాతంకు గురై ఈలప్రోలు నాగులు(55) మంగళవారం మృతి చెందాడు. ఇంటివద్ద బట్టలు ఆరబెట్టేందుకు తీగ కడుతుండగా సమీపంలో ఇంట్లోకి విద్యుత్ ప్రవహించే సర్వీస్ వైర్ నాగులు చేతిలో ఉన్న తీగకు తగిలి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు సంతానం.



మృతుడు నాగులు